సూర్య 19 వ వసంతంలోకి ...

www.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 20 నవంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 30

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - శరదృతువు, కార్తీక మాసం బహుల పక్షం అమావాస్య ఉ.10.35, విశాఖ ఉ.10.24, వర్జ్యం మ.2.50 నుంచి 4.36 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.50 నుంచి 10.35 వరకు తిరిగి మ.2.22 నుంచి 3.07 వరకు

## వసుధైక కుటుంబం
# సత్యసాయి సంకల్పం

- మానవసేవే మాధవసేవగా సేవలు
- శతజయంతి వేడుకలు జరుపుకోవడం మనకు వరం
- శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్ల ఆవిష్కరించిన ప్రధాని, చంద్రబాబు
- అనంత దాహార్తిని తీర్చిన మహనీయుడు సత్యసాయి : సిఎం చంద్రబాబు
- సాయి స్థాపించిన సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అమోఘ సేవలు : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ


8 లో

శ్రీ సత్యసాయి బాబా సంకల్పమే వసుదైవ కుటుంబం అని, ఆయన పాటించిన ప్రేమ, సేవా భావన ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో భాగంగా బుధవారం శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు జరుపుకోవడం మనకు ఓ వరం అన్నారు.శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.100 విలువైన స్మారక నాణేన్ని విడుదల చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్లల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి విడుదల చేశారు.మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం అని, వీటన్నిటినీ శ్రీ సత్యసాయి బోధించారని, సేవా పరమో ధర్మః అనేని మన మూల జీవన విధానంలోనే ఉందన్నారు.

## డ్వాక్రా ఉత్పత్తులకు
# అమెజాన్ మార్కెటింగ్

- ఒప్పందానికి సంప్రదింపులు చేస్తున్నాం
- మహిళా సంఘాలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు
- తెలంగాణ సంప్రదాయానికి అనుగుణంగా ఇందిరా మహిళా శక్తి చీరెలు
- మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట చీరల పంపిణీ


2 లో

తెలంగాణవ్యాప్తంగా మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌సీ) సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. తెలంగాణలోని ఆడ బిడ్డలకు పుట్టింటి వాళ్లు.. అన్నదమ్ములు సారె చీరె పెట్టడం సాంప్రదాయమని... అలాగే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తుందని సీఎం అన్నారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 513 పాయింట్ల లాభంతో ముగిసిన సెన్సెక్స్
- 26,000 మార్కును తిరిగి అధిగమించిన నిఫ్టీ
- భారీగా పుంజుకున్న ఐటీ, బ్యాంకింగ్ షేర్లు

## ఈసీపై రాహుల్ ఓట్ చోరీ విమర్శలు


6 లో

- ఇది రాజకీయ అసంతృప్తి
- రాహుల్‌కు 272 మంది ప్రముఖుల లేఖ

'ఓటు చోరీ' ప్రచారంలో భాగంగా.. కేంద్ర ఎన్నికల సంఘం)పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు తీవ్ర ఆరోపణలు చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సాథి రోల్
# మోడల్ కావాలి

- సీనియర్ సిటిజన్స్‌కి అండగా ప్రభుత్వం
- వారికి ఏ ఇబ్బందులు లేకుండా సీరియస్‌గా చట్టాన్ని అమలు చేస్తాం
- తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇది ప్రారంభం కావాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

సీనియర్ సిటీజన్‌లకు ప్రభుత్వం అండగా ఉంటుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నాం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ లో సీనియర్ "సాథి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అరుణ్ ,సీనియర్ సిటిజన్స్ సంక్షేమ బోర్డు ప్రతినిధులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. సీనియర్ సాథి ప్రారంభించుకున్నందుకు అభినందనలు. కొంత మంది సమయం లేక సీనియర్ సిటిజన్స్ తో చూడలేక కొంత మంది కుటుంబ కారణాలతో సీనియర్ సిటిజన్స్ దూరం పెడుతున్నారు.

# కవిత అరెస్ట్

- సింగరేణి భవన్ వద్ద టెన్షన్ టెన్షన్
- కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్


7 లో

హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద బుధవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణం పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్‌తో భారత జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆందోళనకు దిగారు. హెచ్‌ఎంఎస్ సింగరేణి యూనియన్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి ఆమె సింగరేణి భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసుల చర్యను నిరసిస్తూ కవిత సింగరేణి భవన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

## మళ్లీ నితీశే
# బీహార్ సీఎం

- బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా సామ్రాట్ చౌదరి
- బీజేపీ ఉప శాసనసభాపక్ష నేతగా విజయ్‌కుమార్ సిన్హా ఎన్నిక



జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ను బిహార్ శాసనసభాపక్షనేతగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు మంత్రి శ్రవణ్ తెలిపారు. మరోవైపు బీజేపీ శాసనసభాపక్షనేతగా మాజీ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ ఎన్నికయ్యారు. మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఉపశాసనసభాపక్షనేతగా ఎంపికయ్యారు. వీరిని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ఉత్తర్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య తెలిపారు."బిహార్లో ఎన్డీఏ చారిత్రక విజయం సాధించింది. బిహార్ ప్రజలు ఎన్డీఏపై నమ్మకాన్ని పెట్టుకున్నారు. నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి మోదీ సహా ప్రముఖులు హాజరవుతారు.

## అంతా ఇంతే!




వెయ్యేళ్లు ఎందుకు, ఇంకో మూడేళ్లు శక్తినిస్తే చాలు !

## బీసీలను మోసం చేసిన
# ప్రభుత్వం

- బీసీ రిజర్వేషన్లు పెంచాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు
- హైకోర్టులో బలమైన వాదన వినిపించాలి
- బీసీలకు న్యాయం చేయాలని బీసీల భారీ ప్రదర్శన
- పాల్గొన్న వేలాదిమంది విద్యార్థులు
- బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య


3 లో

ప్రభుత్వ నిర్ణయం బీసీలకు శాపంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను రాజకీయంగా అణచివేయడానికే ఈ ప్రభుత్వ కేబినెట్ నిర్ణయమని మండిపడ్డారు.

## కమలం పార్టీలో పెరుగుతున్న
# కుమ్ములాటలు

- ఈటల - బండిల నడుమ మాటల యుద్ధం
- బీజేపీలో నేతల మధ్య స్పష్టంగా కనిపిస్తున్న సమన్వయ లోపం
- అందువల్లే జూబ్లీహిల్స్‌లో కనీస డిపాజిట్ దక్కక పోవటానికి కారణం
- తెలంగాణ అంతటా కార్యకర్తలలో కనిపిస్తున్న నైరాశ్యం


7 లో

జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీజేపీ దారుణ పరాజయం పాలైంది.. ఇద్దరు కేంద్రమంత్రులు ప్రచారం చేసినా కాషాయ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదు.. దానికి బీజేపీలో నేతల మధ్య సమన్వయ లోపమే కారణంగా కనిపిస్తోందంటున్నారు .. కమలం పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఒకరిపై ఒకరు పరోక్షంగా విమర్శలు ప్రస్తుతం ఆ పార్టీ శ్రేణుల్లో గుబులు రేపుతున్నాయంట. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాషాయ పార్టీకి గట్టి షాక్ తగిలింది.

## 2015 గ్రూప్-2 పరీక్ష రద్దు

- హైకోర్టు సంచలన తీర్పు
- టీజీపీఎస్సీ తన పరిధి దాటి వ్యవహరించిందని ఆగ్రహం



2 లో

## ఇందిరమ్మ యూనిఫామ్ చీరలతో
# ఎస్‌హెచ్‌జి ఆర్మీ

- గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థిక సామాజిక సమస్యలపై సమరశంఖం
- ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి
- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క



2 లో

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, ఇతర మంత్రులతో కలిసి నెక్లెస్ రోడ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆమె సేవలను స్మరించుకున్నారు.



"దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్."

-గురజాడ అప్పారావు



"నేను చదివిన చదువు నా దేశ ప్రజలకే అంకితం."

-డా. సర్వేపల్లి రాధాకృష్ణన్



"ఎవరికి వారు కృషి చేస్తే, దేశం అభివృద్ధి చెందుతుంది."

-ఆచార్య నాగార్జున



# డ్వాక్రా ఉత్పత్తులకు అమెజాన్ మార్కెటింగ్

● ఒప్పందానికి సంప్రదింపులు చేస్తున్నాం ● మహిళా సంఘాలతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

● మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్లాంట్లు, బస్సులు ● తెలంగాణ సంప్రదాయానికి అనుగుణంగా ఇందిరా మహిళా శక్తి చీరెలు ● మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి పేరిట చీరల పంపిణీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణవ్యాప్తంగా మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌సీ) సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. తెలంగాణలోని ఆడ బిడ్డలకు పుట్టింటి వాళ్లు.. అన్నదమ్ములు సారె చీరె పెట్టడం సాంప్రదాయమని... అలాగే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తుందని సీఎం అన్నారు. తెలంగాణలోని అర్హులైన కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట చీరల పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని... ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సీఎం సూచించారు. నవంబరు 19 నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని 18 ఏళ్లు నిండిన మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేయాలని.. ఇందుకు 65 లక్షలు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు 35 లక్షలు చీరలు పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారు. అర్హులైన ప్రతి మహిళకు చీర అందుతుందని... ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సీపెక్) డాటాను దగ్గర పెట్టుకొని ప్రతి మహిళకు చీర అందేలా చూడాలని.. చీర అందించే సమయంలో ఆధార్‌ను తీసుకోవాలని.. ముఖ గుర్తింపు చేపట్టాలని సీఎం కలెక్టర్లకు సూచించారు.

**అవకాశం ఉన్నచోటల్లా మహిళలకు ప్రోత్సాహం..**

మహిళల ఉన్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం వడ్డీలేని రుణాల విషయంలో నిర్లక్ష్యం వహించిందని... తాము వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేశామని సీఎం తెలిపారు. యూనిఫాంలు కుట్టే బాధ్యతను అప్పజెప్పడంతో మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం సమకూరిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ.534 కోట్ల పనులు చేపట్టామని, ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాలకే అప్పజెప్పామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శిల్పారామం పక్కన రూ.వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలనే లక్ష్యంతో అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళల గౌరవం పెంచాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతోందన్నారు. రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ చీరలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక క్రమశిక్షణతో బ్యాంక్‌లు రుణాలు ఇచ్చేందుకు సంఘాల దగ్గరకు వస్తున్నాయని తెలిపారు. 98 శాతం రుణ చెల్లింపుతో సంఘాలు తమ క్రమశిక్షణను చాటుతున్నాయని కొనియాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపైనా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. వాటిని తిప్పికొట్టాలని సూచించారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలనే ఉద్దేశంతో ఆకాశం రంగును చీరలకు ఎంచుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.



**మీ పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోంది..:** మీ సంఘం ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోందని నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షురాలు అరుంధతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగారు. బాగా నడుస్తోందని.. నెలకు రూ.4 లక్షల రాబడి వస్తోందని ఆమె సీఎంకు తెలియజేశారు. ఇతర జిల్లాల నుంచి సంఘాలను అక్కడకు తీసుకెళ్లి వారి పని తీరు.. రాబడిని ప్రత్యక్షంగా చూపాలని కలెక్టర్లకు సీఎం సూచించారు..

**డిజైన్లు ఎంతో బాగున్నాయి...**

తమకు ఇస్తున్న చీరల డిజైన్లు ఎంతో బాగున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 9 మీటర్లు, 6 మీటర్ల చీరలు తమకు నచ్చినట్లు ఉన్నాయని.... తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె సీఎంకు తెలియజేశారు.

**మాకు యూనిఫాం ఇచ్చినట్లు ఉంది....**

ఇందిరామహిళా శక్తి చీరలు ఇవ్వడం ద్వారా తమకు యూనిఫాం వచ్చిందనే సంతోషం ఉందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. ఈ చీరలు ధరించడం ద్వారా తమ సంఘాల మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆమె అన్నారు.

## సచివాలయంలో హెల్త్ క్యాంప్

ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని డా. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరియట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం రేనోవా హాస్పిటల్స్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన ఏ బేస్ డ్ గా కార్డియాక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపు లో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్వం లో వచ్చిన ఉద్యోగులకు రేనోవా హాస్పిటల్ అద్వర్యం లో వచ్చిన వైద్య సిబ్బంది అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయంతో బీపీ, జి ఆర్ బి ఎస్, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు. కార్డియాలజీ, జనరల్ ఫీజిషన్ సేవలను ఉచిత కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను, పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బంది ని మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినందించారు.

## 2015 గ్రూప్-2 పరీక్ష రద్దు

● హైకోర్టు సంచలన తీర్పు

● టీజీపీఎస్సీ తన పరిధి దాటి వ్యవహరించిందని ఆగ్రహం




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2015-16 సంవత్సరాల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలను పూర్తిగా రద్దు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ పరీక్షలపై అప్పటికే వచ్చిన పలు పిటిషన్లను విచారించిన న్యాయస్థానం.. టీజీపీఎస్సీ హైకోర్టు గత ఆదేశాలను స్పష్టంగా ఉల్లంఘించిందని వ్యాఖ్యానించింది. తీర్పులో టీజీపీఎస్సీ తన పరిధి దాటి వ్యవహరించిందని, ఫలితాల ప్రక్రియలో విధివిధానాలు సరిగా పాటించలేదని న్యాయమూర్తి తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేశారు. ఇప్పటికే కోర్టు సూచించిన ప్రమాణాలను పాటించకుండా కమిషన్ నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలకు సంబంధించిన మొత్తం ఫలితాలను పునర్‌మూల్యాంకనం చేయాలని, అర్హుల కొత్త జాబితాను రూపొందించి విడుదల చేయాలని హైకోర్టు టీజీపీఎస్సీకి ఆదేశించింది. ఈ ప్రక్రియను ఎనిమిది వారాలలోపు పూర్తి చేయాలని కోర్టు స్పష్టమైన గడువు విధించింది. ఈ తీర్పుతో గ్రూప్-2 పరీక్ష రాసిన అభ్యర్థుల్లో మళ్లీ కొత్త ఆశలు చిగురించాయి.

# సాథి రోల్ మోడల్ కావాలి

● సీనియర్ సిటిజన్స్‌కి అండగా ప్రభుత్వం ● వారికి ఏ ఇబ్బందులు లేకుండా సీరియస్‌గా చట్టాన్ని అమలు చేస్తాం

● తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇది ప్రారంభం కావాలి ● మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః సీనియర్ సిటీజన్‌లకు ప్రభుత్వం అండగా ఉంటుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నాం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ లో సీనియర్ "సాథి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అరుణ్ ,సీనియర్ సిటిజన్స్ సంక్షేమ బోర్డు ప్రతినిధులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. సీనియర్ సాథి ప్రారంభించుకున్నందుకు అభినందనలు. కొంత మంది సమయం లేక సీనియర్ సిటిజన్స్ తో చూడలేక కొంత మంది కుటుంబ కారణాలతో సీనియర్ సిటిజన్స్ దూరం పెడుతున్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి.. వృద్ధుల తో ఆ ఇంట్లో వారంతా వారి అనుభవాన్ని పంచుకునేవారు.. ఇప్పుడున్న పరిస్థితుల్లో వృద్ధులు ఒంటరిగా ఫీల్ అవుతున్నారు.. మీ అందరికీ అభినందనలు. నేను ఫీల్డ్ మీదకి వెళ్ళినప్పుడు మా కొడుకు చూస్తలేదు , పట్టించుకోవడం లేదు అని పిర్యాదులు వస్తుంటాయి. సీనియర్ సిటిజన్స్ చట్టం పై అవగాహన కల్పించుకొని సమాజంలో వృద్ధులు వారి పిల్లలు ఆరాధించేల ఉంటుంది. సైబర్ క్రైమ్ ఎవరు ఎప్పుడు ట్రాప్ చేస్తారో తెలియదు.. దీనిపై అవగాహన కల్పించాలి. హైదరాబాద్ లో స్థాపించిన సీనియర్ సాథి రోల్ మోడల్ కావాలి.. తెలంగాణ లోని అన్ని జిల్లాల్లో ఇది ప్రారంభం కావాలి. ఉపాధి ,విద్య అవకాశాలు ద్వారా దూరంగా ఉన్నపుడు విడియో కాల్స్ ,మొబైల్ ద్వారా వారితో కమ్యూనికేషన్ లో ఉంటున్నారు. కొంత మంది కావాలని తప్పించుకొని దూరంగా ఉంటున్నారు.. చట్టం ద్వారా వారికి శిక్షించి యంగిస్తాన్ లాంటి సంస్థలు వారికి అండగా ఉండాలి. గ్రూప్ 1,2 నియామక పత్రాలు అందజేసే సమయంలో ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. మీరు మీ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి లేకపోతే మీ జీతాల నుండి కట్ చేస్తామని హెచ్చరించారు. పిల్లలు మంచిగా చదువుకోవాలని త్వరగా హాస్టల్ లో వేస్తున్నారు ఆది తరువాత వారిపై ప్రభావం పడుతుంది. సీనియర్ సిటిజన్స్ కి ప్రభుత్వం అండగా ఉంటుంది.. వారికి ఏ ఇబ్బందులు లేకుండా సీరియస్ గా చట్టాన్ని అమలు చేస్తుంది. మా రవాణా శాఖ నుండి యూనిసెఫ్ తో కలిసి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవగాహన కల్పిస్తున్నాం. ప్రభుత్వం రోడ్డు భద్రత పై సీరియస్ గా ఉంది.. రోడ్డు ప్రమాదాల ద్వారా మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. హైదరాబాద్ లో భారీ వర్షాలు పడుతున్నాయి.. పెద్ద పెద్ద భవనాల నిర్మాణాల్లో కూడా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపడుతున్నారు. సీనియర్ సాథి కార్యక్రమాన్ని గ్రౌండ్ లోకి తీసుకోవాలి. పిల్లలకు చిన్నప్పటి నుండి ఇరిటేషన్ లేకుండా పేషన్స్ ఉండేలా వారికి ప్రత్యేక అవగాహన తీసుకోవాలి. సీనియర్ సాథి కార్యక్రమాన్ని తీసుకొచ్చిన యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అరుణ్ కి అభినందనలు అంటూ మంత్రి పొన్నం ప్రబాకర్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ యూనిఫామ్ చీరలతో ఎస్‌హెచ్‌జి ఆర్మీ

● గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థిక సామాజిక సమస్యలపై సమరశంఖం

● ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి ● ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, ఇతర మంత్రులతో కలిసి నెక్లెస్ రోడ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆమె సేవలను స్మరించుకున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశ తొలి మహిళా ప్రధానిగా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ప్రభుత్వ తరపున వినమ్ర నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం ఇందిరమ్మ చేసిన కృషిని గుర్తు చేస్తూ, ఆమె దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగశీలి అని కొనియాడారు.ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామీణ పేదరికాన్ని తగ్గించే లక్ష్యంతో మహిళా సంఘాలను స్థాపించాయని, అదే దిశలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చి వారిని కోటీశ్వరులను చేయాలనే మహత్తర లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ లక్ష్యానికి ఆరంభంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. నేటి నుండి డిసెంబర్ 9 వరకు మొదటి దశ పంపిణీ జరుగుతుందని, మార్చి 1 నుండి 8 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెండో విడత జరగనున్నట్లు వివరించారు. మహిళల ఐక్యతను ప్రతిబింబించేలా యూనిఫామ్ చీరలను అందజేయడం సొంత గౌరవాన్ని, సంఘబలాన్ని సూచిస్తున్నదని మంత్రి తెలిపారు. ఈ యూనిఫామ్ చీరలతో ఎస్‌హెచ్‌జి ఆర్మీ గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థిక సామాజిక సమస్యలపై సమరశంఖం పూరించడానికి సిద్ధమవుతోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ చేపట్టిన పేదరిక నిర్మూలన పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తోందని, ఇప్పటి వరకు మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్లకు పైగా వడ్డీలేని రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. బ్యాంకులకు మహిళలు 99.99 శాతం రుణాలను సమయానికి చెల్లించడం వారి క్రమశిక్షణకు నిదర్శనమని ఆమె అన్నారు. గతంలో 60 ఏళ్ల లోపు మహిళలకు మాత్రమే సంఘ సభ్యత్వం లభించేదని, ఇప్పుడు ఆ పరిమితి లేకుండా ప్రతి మహిళకు సభ్యత్వాన్ని కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం కోటి మహిళలకు కోటి చీరలను పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమేనని సీతక్క అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి తోడ్పడుతూ, మహిళలందరూ ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.



## చెవిరెడ్డి ఆస్తులు అటాచ్

● మద్యం కుంభకోణంలో నిందితులు

రూ.54 కోట్లను బ్లాక్ మనీగా మార్చినట్లు ఆధారాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం ఆస్తుల జప్తునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన తనయుడు మోహిత్ రెడ్డి మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు చేపడుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం.. తాజాగా చెవిరెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి కోరింది. ఈ నేపథ్యంలోనే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే కేవీఎస్ ఇన్ ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరు మీద ఉన్న ఆస్తుల జప్తునకు కూడా ఆదేశాలు జారీ చేసింది.వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తుల జప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటుగా ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిందితుల ఆస్తులను జప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబసభ్యుల ఆస్తుల జప్తునకు సిట్ అనుమతి కోరగా.. ఏపీ ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తులను జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం కమీషన్ల ద్వారా చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించింది. సుమారుగా రూ.54 కోట్లను బ్లాక్ మనీగా మార్చినట్లు తేల్చింది. ఈ నేపథ్యంలోనే చెవిరెడ్డి కుటుంబం ఆస్తుల జప్తునకు ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. తర్వాతి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశిస్తూ ఏపీ హోంశాఖ ముఖ్య కార్యదర్శి విశ్వజిత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని చెవిరెడ్డి కుటుంబానికి ఉన్న పలు ఆస్తులు జప్తు చేసే అవకాశాలు ఉన్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ38గా, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఏ39గా ఉన్నారు.మరోవైపు మద్యం కుంభకోణం కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేసేందుకు విజయవాడ ఏసీబీ కోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 11 మంది నిందితుల ఆస్తులు జప్తు చేసేందుకు నవంబర్ నెల ప్రారంభంలో ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో సిట్ అధికారులు నిందితుల ఆస్తులు జప్తు చేసే పనిలో పడ్డారు. ఇందులో భాగంగానే చెవిరెడ్డి కుటుంబం ఆస్తుల జప్తు కోసం ప్రభుత్వాన్ని అనుమతి కోరగా.. ప్రభుత్వం అందుకు అనుమతి ఇచ్చింది.

# మారేడుమిల్లిలో మరో ఎన్ కౌంటర్

● ఎదురు కాల్పులలో ఏడుగురు హతం ● మృతుల్లో మావోయిస్ట్ కీలక నేతలు అజాద్, దేవ్ జీ

● మరి కొందరు మావోయిస్టుల పరారీ ● మీడియాకు వివరాలు వెల్లడించిన ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ ఉన్నట్లు సమాచారం. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా ధ్రువీకరించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు అందాల్సి ఉందని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. అల్లూరి జిల్లా జి.ఎం. వలస సమీపంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమైనట్లు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు అజాద్, దేవీ ఉన్నట్లు ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ లడ్డా తెలిపారు. కొన్నాళ్లుగా కేంద్ర బలగాలతో పాటు వివిధ రాష్ట్రాల పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన హిడ్మా.. మంగళవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ లోని మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్ కౌంటరు లో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో హిడ్మా భార్య రాజక్క తోపాటు మరో నలుగురు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఘటన మరువక ముందే మరో ఎన్ కౌంటరు చోటు చేసుకుంది. ఏడుగురు మావోయిస్టుల మృతితోపాటు మరి కొందరు మావోయిస్టులు ఉన్నారని, వారంతా పారిపోయారని తెలిపారు. ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం : "ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి కదలికలను గమనిస్తున్నాం. నవంబరు 17న ఒక ఆపరేషన్ లాంచ్ చేశాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మా మద్వీతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. మరోవైపు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మందిని అరెస్టు చేశాం. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజినల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్లు 19 మంది ఉన్నారు. ప్రజలకు ఎక్కడా హాని జరగకుండా ఈ అరెస్టులు చేశాం. దొరికిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా స్వాధీనం చేసుకున్నాం. మంగళవారం జరిగిన మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ తర్వాత కొందరు మావోయిస్టులు పారిపోయారు. వారిని కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయి" అని ఏడీజీ తెలిపారు.

ఎదురుకాల్పుల్లోనే హిడ్మా మృతి : " జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు



పట్టుబడుతున్నారు" అని ఏడీజీ తెలిపారు. కాగా మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా ఎన్ కౌంటరు తర్వాత సంచలన అంశాలు బయటికి వస్తున్నాయి. లొంగిపోయే ప్రయత్నాల్లో ఉండగానే హిడ్మా, అతని భార్య ఎన్ కౌంటర్ అయ్యారు. కొద్దిరోజుల క్రితమే ఆయుధాలను అడవిని వదిలేసి హిడ్మా జనజీవ స్రవంతిలో కలవాలనుకున్నారు. ఈలోపే ఏపీ పోలీసుల కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ మడవి హిడ్మా హతమయ్యారు. కొద్దిరోజుల క్రితం చత్తీస్ఢ్ బస్తర్ ఉన్న ఒక విలేఖరికి హిడ్మా లేఖ రాశారు.. ఆయుధాలు విడిచే ముందు తాను కొన్ని అంశాలపై చర్చించాలనుకున్నట్లు జర్నలిస్టుకు రాసిన ఆ లేఖలో పేర్కొన్నారు. తమ భద్రతకు భరోసా కల్పిస్తే సరెండర్ అయ్యేందుకు సిద్ధం అన్నట్లు ఆ లేఖ సారాంశం ఉంది. లొంగుబాటుకు సంబంధించి ఎక్కడ.? ఏ ప్రదేశం అన్నది నిర్ణయించాల్సి ఉందని ఆ లేఖలో హిడ్మా పేర్కొన్నారు. తనను కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిందిగా ఆ జర్నలిస్టును హిడ్మా కోరారు. హిడ్మా నవంబర్ 10 న ఈ లేఖ రాసినట్లు ఆలస్యంగా బయటపడింది.. అయితే అందరూ లొంగిపోయేందుకు సిద్ధంగా లేరని సైతం ఆ లేఖలో పేర్కొన్నారు. తన ఆలోచనలతోపాటు నిర్ణయాలపై వీడియో రిలీజ్ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు విలేఖరికి రాశారు. నాలుగైదు రోజుల్లో హిందీతో పాటు తెలుగులోనూ ఒక ఆడియో స్టేట్మెంట్ ఇవ్వనున్నట్లు కూడా ఆ లేఖలో ఉంది. ఆయుధాలు విడిచే ముందు కొన్ని అంశాలు చర్చించాలని కోరారు. అయితే ఇవి జరగక ముందుఈ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది.



"మన జాతిపిత ఆశయాలను, ఆదేశాలను పాటించడం మన కర్తవ్యం."
-మహాత్మా గాంధీ



"స్వరాజ్యం నా జన్మహక్కు, నేను దానిని సాధిస్తాను."
-బాలగంగాధర్ తిలక్



"గొప్ప వ్యక్తి సమాజానికి సేవకుడిగా ఉండటానికి సిద్ధంగా ఉన్న ఒక ప్రముఖ వ్యక్తి కంటే భిన్నంగా ఉంటాడు."
-డా. బి.ఆర్. అంబేద్కర్

# మహిళా సాధికారతకు నూతన దిశ




● ప్రజాభవన్‌లో చారిత్రక ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ● మంత్రి సీతక్క సారథ్యంలో మేధావుల సమాలోచన

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ప్రజాభవన్‌లో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, సీనియర్ ఐఏఎస్ అధికారులు సీతాలక్ష్మి, అనిత రామచంద్రన్, జి సృజన, శృతి ఓజా, ఐ%ఎ%పీఆర్ కమిషనర్ ప్రియాంకా అల, అదనపు డి.జి అభిలాష్ బిస్త్‌తో పాటు పలువురు మహిళా ఐపీఎస్‌లు, బాలల హక్కుల కమిషన్ సభ్యులు, నిపుణులు, మేధావులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో మహిళలకు ఉపాధి అవకాశాలు, విద్య నిర్మూలన, లింగ సమానత్వం, మహిళల భద్రత, ఆరోగ్యం, పోషకాహారం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. నిపుణుల అభిప్రాయాలు, సూచనలు, అనుభవాలను ప్రభుత్వం తెలుసుకుని భవిష్యత్ విధానాల్లో ప్రతిబింబింపజేయాలనే ఉద్దేశంతో రౌండ్ టేబుల్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను పూర్తిగా తొలగించేందుకు నిపుణులు, మేధావులు, అధికారులు ఇచ్చే సూచనలు అత్యంత ఉపయోగకరమవుతాయని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, భద్రత కోసం చట్టాలు ఉన్నప్పటికీ, సమాజపు పోకడల కారణంగా అవి ప్రాక్టికల్‌గా అమలుకావడంలో సమస్యలు వస్తున్నాయనీ, పని ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలను చెప్పుకునే అవకాశాలు కోల్పోతున్నారని వివరించారు. ఈ చర్చ రాజకీయ కార్యక్రమం కాదని, మహిళల భవిష్యత్తును నిర్ణయించే దార్శనిక ప్రణాళిక తయారీ అని మంత్రి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, ఉద్యోగాలు, భద్రత వంటి రంగాల్లో మహిళలకు ఏలాంటి సౌకర్యాలు అవసరమో తెలుసుకుని, సమగ్ర నివేదిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా త్వరలో విస్తృత స్థాయి సదస్సును ఏర్పాటు చేసి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి ఒక కొత్త మహిళా విధానాన్ని రూపకల్పన చేస్తామని వెల్లడించారు. ఆడపిల్లల ఆరోగ్యం, వంద శాతం విద్య సాధన, మహిళల ఆర్థిక స్వావలంబన, మాతృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలో అమలయ్యేలా చూడటం, తండ్రులు పిల్లల పెంపకంలో భాగస్వామ్యం కావడం వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. పాఠశాలల్లో అమ్మాయిలను గౌరవించే సంస్కారాన్ని పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. మహిళలు "నా ఆరోగ్యం %-% నా బాధ్యత" అనే భావనతో ముందుకు రావాలని, వారికి తగిన ఆరోగ్య అవగాహన కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని అన్నారు. నిపుణులతో సబ్ గ్రూపులు ఏర్పాటు చేసి, ప్రత్యేక సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వాటి పరిష్కార మార్గాలను గుర్తించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ రోజు జరిగిన సమావేశం తెలంగాణలో మహిళా సాధికారతకు పునాది వేసే తొలి మెట్టుగా నిలిచిపోతుందని మంత్రి సీతక్క విశ్వాసం వ్యక్తం చేశారు. రేపటి తరం కోసం నేటి మేధోమథనం ఎంతో అవసరమని పేర్కొంటూ, తెలంగాణను మహిళా సాధికారతలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ సమావేశం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బీసీలను మోసం చేసిన ప్రభుత్వం

● బీసీ రిజర్వేషన్లు పెంచాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు
● హైకోర్టులో బలమైన వాదన వినిపించాలి ● బీసీలకు న్యాయం చేయాలని బిసిల భారీ ప్రదర్శన
● పాల్గొన్న వేలాదిమంది విద్యార్థులు- బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ప్రభుత్వ నిర్ణయం బీసీలకు శాపంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను రాజకీయంగా అణచివేయడానికి ఈ ప్రభుత్వ కేబినెట్ నిర్ణయమని మండిపడ్డారు. బీసీలు కనీసం సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు కూడా పనికిరారా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని 2 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఊరించి %-% ఊరించి చివరకు పాత జీవో ప్రకారం 22 శాతం అమలు చేస్తామని మొన్న క్యాబినెట్ లో నిర్ణయించడం అన్యాయం. ఈ నిర్ణయం ఉపసంహరించుకొని 42 శాతం అమలు చేయాలనే డిమాండ్ చేస్తూ వేలాదిమంది విద్యార్థులు నేడు గ్రేటర్ హైదరాబాద్ హస్తినాపురం చౌరస్తా నుంచి ఎల్బీనగర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వగ్గు నరేష్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. బి.సి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర బి.సి సంఘం అధ్యక్షులు రాజేందర్ సమన్వయము చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. 42శాతం అమలుకు, బీసీలకు చట్టబద్ధంగా ఇవ్వేందుకు మొదటి నుంచి ప్రభుత్వం చిత్తశుద్ధి కృషి చేయలేదు. రిజర్వేషన్ కేసు హైకోర్టులో నడుస్తుండగా తీర్పు రాకముందే ఎన్నికలు జరగవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సర్పంచ్ కాలపరిమితి ముగిసిన 2 సంవత్సరాలు గడిచిన ఈ రిజర్వేషన్ల సమస్య కోర్టులో తేలలేదు. ఇంకో నెల - రెండు నెలల్లో తీర్పు వస్తుంది. అప్పటివరకు ఎన్నికలు ఆపడానికి అభ్యంతరం ఏముందని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఈ రిజర్వేషన్లు చట్టబద్ధం చేయడానికి సమస్య పరిష్కరించడానికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ ఏ ప్రయత్నం చేయడం లేదు. అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి కలవడానికి ప్రయత్నం చేయడం లేదు. ఎందుకు ఈ చర్యలు తీసుకోలేదు. అలాగే పార్లమెంటులో బీసీ సభలో కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి 240 మంది ఎంపీలు ఉన్నారు. ఒకనాడు కూడా ఈ కూటమి సభ్యులు బీసీ రిజర్వేషన్ల సమస్యపై పార్లమెంట్ లో ప్రశ్నించలేదు. వాకౌట్ చేయలేదు. ఇతర అంశాలపై నెలల తరబడి పార్లమెంటును బహిష్కరించారు. కాంగ్రెస్ ఎంపీలు బీసీల రిజర్వేషన్ల గురించి ఎందుకు నోరెత్తడం లేదు. ఇదే నా వీరి చిత్తశుద్ధి అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ లో మొదటగా గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుపుతాం అని ప్రకటించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీరహితంగా ఉండవు. పార్టీ పరంగా 42 శాతం ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం కాదు. ఇది పచ్చి మోసం %-% దగా యన్నారు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే 3వేల కోట్ల వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. 3 వేల కోట్ల బడ్జెటు కంటే బి.సి రిజర్వేషన్ ముఖ్యం. ఎందుకంటే 3వేల కోట్లను సర్దుబాటు చేయడం సులువే కాని 2 కోట్ల మంది బి.సి సమాజం ఎదురుచూస్తున్నా రిజర్వేషన్లను పెంచక పోవడం అన్యాయం కాదా? అన్నారు. మర్రి లోగా బడ్జెటు ఆగిపోతాయి అన్నారు. మార్చికి ఇంకా 4 నెలలు సమయం యున్నది. హై కోర్టు లో ఉన్న కేసు నెలలోపు పూర్తి అవుతుంది. ఇంతలో అఖిల రాజకీయ పక్షాలతో ప్రధానమంత్రితో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయవచ్చు. అలాగే హై కోర్టులో కేసు గెలిచే అవకాశం యుంది. రాజ్యాంగబద్ధంగా, చట్ట బద్ధంగా కేసు బలంగా యుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది దాని ప్రకారం అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే జనాభా లెక్కలు ఉన్నవి. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. దీనిలో న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. భారీ ఎత్తున్న జరిగిన ఈ ప్రదర్శనకు పోలీస్ బందోబస్తు భారీగా చేశారు.

# హిందుత్వమే నా శ్వాస

● బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే వాతావరణం తీసుకొస్తాం
● జీహెచ్‌ఎంసీలో హిందుత్వం వల్లే 4 నుండి 48 సీట్లు గెలిచాం ● మరి ఆ ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు?
● బీజేపీకి ఓటేసి గెలిపిస్తేనే పంచాయతీలు బాగుపడతాయి ● కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎవరేమనుకున్నా హిందుత్వం మాట్లాడుతూనే ఉంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుండ బద్దలు కొట్టారు. నా నోట నుండి హిందుత్వం ఆగిపోయిందంటే అదేరోజు నా శ్వాస ఆగిపోయినట్లేనని స్పష్టం చేశారు. హిందుత్వ నినాదాన్ని గడప గడపకూ తీసుకెళ్లి తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని స్పష్టం చేశారు. "మహల్లాలో అవమానాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ లో ముఖ్యాంత్ర్యాలో ఎపెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అల్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడకుండా ఎందుకు ఉండాలి? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దూడాపు వచ్చేసినంత వాతావరణం ఏర్పడిందంటే దానికి కారణం హిందుత్వమే. జీహెచ్‌ఎంసీలో 4 కార్పొరేటర్లుండే... 48 స్థానాలను గెలిచామంటే దానికి కారణమూ హిందుత్వమే. కరీంనగర్ లో నేను ఎంపీగా గెలిచానంటే హిందుత్వమే కారణమని గల్లా ఎగరేసుకుని చెబుతా"నని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల్లో ముస్లింలు ఇమామ్, మౌలానాలంతా ముస్లింలందరితో ప్రతిజ్ఞ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేయిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనా, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలపై ఈనెల 26న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి చిత్తశుద్ధి లేదేదేదు. కేవలం కేంద్ర నిధుల కోసమే ఎన్నికలు నిర్వహించాలనుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏ ఒక్క గ్రామ పంచాయతీకైనా నయాపైసా ఇచ్చిందా? ఇవ్వలేదు. అట్లాగే రేపు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లేస్తే పైసలు ఎక్కడి నుండి తీసుకొస్తారు? ఎమ్మెల్యేలకు కూడా సొంతంగా నిధులు లేనేలేవు. పోరాటబుల ఉద కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాదు. మరి పంచాయతీలకు నిధులు తెచ్చేది కేంద్రమే. 15వ సంఘం నిధులు, ఎంపీ లాడ్స్, జాతీయ ఉపాధి హామీ, సడక్ యోజన సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రమే నిధులిస్తోంది. అట్లాంటప్పుడు కాంగ్రెస్ కు ఓటేసి ఏం లాభం? బీజేపీని గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనేది వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనా వైఫల్యాలు, బీఆర్ఎస్ 10 ఏళ్ల వైఫల్యాలను వివరిస్తూ కరపత్రం రూపొందించాం. ఇంటింటికీ పంపాలి. అట్లాగే కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 26 నుండి 'సంతకాల సేకరణ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈనెల 26న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మీ మీ పోలింగ్ బూత్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందించి 'సంతకాల సేకరణ' చేయాలని కోరుతున్నా. ప్రజలందరి సంతకాలతో కూడిన పత్రాలను ప్రత్యేక రథం తయారు చేయించి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు అందజేస్తాం. ఆ తరువాత కూడా కాంగ్రెస్ మెడలు వంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ఆందోళనలు ఉద్యమం చేస్తాం అని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్' నిర్వహించాలని నిర్ణయించడం సిగ్గు చేటు. ఏం సాధించారని తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు జరుపుకోవాల్సింది "తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్" కానే కాదు.... "తెలంగాణ డౌన్ ఫాల్ ఫెస్టివల్ (తెలంగాణ పతన వేడుకలు) నిర్వహించుకుంటే బాగుండేది. లేకపోతే కాంగ్రెస్ సింకింగ్ ఫెస్టివల్ (కాంగ్రెస్ దిగజారుడు ఉత్సవాలు) నిర్వహిస్తుంటే బాగుండేది. మార్పు తెస్తామంటూ కాంగ్రెస్ పార్టీ "అభయ హస్తం" పేరుతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలతో 42 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు కదా? ఎన్ని అమలు చేశారో చెప్పండి. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఊదరగొట్టారు కదా? మహిళలకు ప్రతినెలా 2,500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? ఏటా రైతులకు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇచ్చారా? నిరుద్యోగులకు ప్రతి నెల 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు కదా ఏమైంది? ఏడాదిలో లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు ఎందుకు చేయలేదు? పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్నారు కదా? వృద్ధులకు ప్రతినెలా 4 వేల పెన్షన్, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు....చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఊదరగొట్టిన ఆ ఢంకా బజాయించి చెప్పారు ఏమైంది? బీఆర్ఎస్ పాలనలో ప్రజలు నరకయాతన చూశారు. పంచాయతీలకు తీవ్రమైన నష్టం జరిగింది. సర్పంచులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకునే స్థాయికి చేరారు. సర్పంచులు అప్పులపాలు కావడానికి కారకులు బీఆర్ఎస్సే. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలే. రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి కూడా ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వకుండా రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలని కోరుతున్నా. ముస్లింలకు మోదీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా? ఉచితంగా బియ్యం హిందువులకే కాదు ముస్లింలకు ఇస్తున్నారు. జాతీయ రహదారులు, కిసాన్ సమ్మాన్ నిధులుసహా సంక్షేమ పథకాలన్నీ హిందూ, ముస్లిం, క్రైస్తవులు అనే తేడాలేకుండా అందరికీ ఇస్తున్నారు కదా? మరి ఆ ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు?. ఎన్నికలు జరిగితే ఇమామ్ లు, మౌలానాలు మసీదుల్లో మీటింగ్ పెట్టి ముస్లింలంతా ఒక్కటై బీజేపీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రతిజ్ఞ తీసుకుని ఎందుకు ఓట్లేస్తున్నారు. ఒక్కసారి గుండెమీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకోవాలి. 12 శాతం ముస్లింలు ఒక్కటై బీజేపీకి వ్యతిరేకంగా కలిస్తే? 80 శాతం ఉండే హిందువులను ఏకం చేసి ఓటు బ్యాంకు మారుస్తానంటే తప్పా? కాషాయ జెండా కప్పిస్తే అరెస్ట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు... 15 నిమిషాల టైమిస్తే హిందువులను కాల్చి చంపుతామని బెదిరించిన ఒవైసీని అరెస్ట్ చేయకుండా ఆయనతో కలిసి అంటకాగుతుంది ఏమిటి? ఎక్కడైనా మసీదులు కూల్చామా? లేదే... కానీ దేవాలయాలను ఎందుకు కూలుస్తున్నారు? గో హత్యలు ఎందుకు జరుగుతున్నాయి? ముస్లిం మహిళలు మా అడబిడ్డలుగా భావించి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వ్యతిరేకించినా ట్రిపుల్ తలాక్ తీసుకొచ్చిన ఘనత మోదీదే. ముస్లిం మహిళలు సంతోషంగా ఉండటం ఆ పార్టీలకు ఇష్టం లేదు. అయినా ఆ పార్టీలు సెక్యులర్ పార్టీలట. మేం మాట్లాడితే మతతత్వ పార్టీ అంటారా? అట్లయితే మేం ఐరాబర్ మతతత్వవాదినే. ఇదే హిందుత్వ వాదంతో గడపగడపకూ తిరుగుతా. తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం అని అన్నారు.

# దేశంలోనే నెంబర్ వన్ టూరిజం హబ్‌గా ఏపీ

● 2027 నాటికి రాష్ట్ర దశ దిశను మార్చేలా పెట్టుబడులు
● సీఐఐపై విషం చిమ్ముతూ వైసీపీ తప్పుడు ప్రచారాలు ● ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ లో రాష్ట్ర దశదిశను మార్చే విధంగా పెట్టుబడులు రావడం జరిగిందని ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో పెట్టుబడులు తీసుకొస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎవరికీ పుట్టిన బిడ్డగా వెక్కి వెక్కి ఏడుస్తున్నా అన్న చందంగా తయారైంది. 2014 -19 లో సీఎం చంద్రబాబుని నమ్మి 33 వేల ఎకరాలు రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా ఇస్తే... రూ.10 వేల కోట్లు రాజధాని నిర్మాణానికి ఖర్చు చేశారు. 2019–24 లో రాష్ట్రం తిరోగమనం దిశగా పయనించింది. పరిశ్రమలు పారిపోయే రీతిలో వైసీపీ నేతలు వ్యవహరించారు. మళ్లీ రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకుడుగా ప్రజలు చంద్రబాబుకు నాయకత్వం ఇవ్వడంతో నేడు విశాఖ సదస్సులో లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఎన్నికల ముందు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ అమలుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యం దాదాపు 80 శాతం ఉద్యోగాల కల్పన విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా జరిగింది. రాష్ట్ర యువత కోసం మంత్రి నారా లోకేష్ దేశవిదేశాలు తిరిగి పెట్టుబడిదారులను రాష్ట్రానికి తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. పెట్టుబడిదారులకు సేవకులుగా ఉంటామని చెప్పి రాష్ట్రాభివృద్ధి కోసం లోకేష్ కృషి చేస్తున్నారు. తొలిరోజే రూ.8.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 12.05 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. విశాఖ సదస్సుకు ముందురోజే రూ.3.6 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల ఉద్యోగాలు కల్పించబడ్డాయి. మొత్తం మూడు రోజుల్లో 613 ఒప్పందాలు కుదుర్చుకోగా రూ.13.61 లక్షల కోట్ల పెట్టుబడులు 16.32 లక్షల ఉద్యోగాలు లభించాయి. విశాఖ సదస్సును అద్భుతంగా రూపకల్పన చేసి 2500 మంది విదేశీ ప్రతినిధులకు ఆతిథ్యం కల్పించడంలో మంత్రి నారా లోకేష్ విజయం సాధించారు. కేవలం చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే పెట్టుబడులు పెట్టడంకు వచ్చామని అనేక మంది పారిశ్రామిక వేత్తలు తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను ప్రభుత్వంలో నిర్వహిస్తున్నారు. కేవలం విశాఖ మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడులు సాధించారు.

**అన్ని రంగాల్లో పెట్టుబడులు**

ఏపీ సీఆర్డీఏ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ, టూరిజం, పరిశ్రమలు వాణిజ్యం, ఐటీ ఎలక్ట్రానిక్స్ మొత్తంగా 12 రంగాల్లో పెట్టుబడులు వచ్చాయి. కర్నూల్ లో డ్రోన్ సిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, మ్యానుఫ్యాక్చర్, టెక్స్ టైల్స్ హబ్ గా రాయలసీమను, క్వాంటం, ఆక్వా, ఇండస్ట్రియల్ హబ్, మ్యానుఫ్యాక్చరింగ్, పెట్రో కెమికల్, ఎడ్యుకేషన్, హెల్త్, మెడికల్ హబ్ గా కోస్తాంధ్రను, డేటా లేక్, ఐటీ, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్నారు. అన్ని ప్రాంతాలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో ఉద్యోగాలు కల్పించాలని ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్యలు తీసుకున్నారు. పెట్టుబడుల వికేంద్రీకరణ అంటే ఇది. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు పని చేస్తున్నారు.

**గత ప్రభుత్వంలో టూరిజం రంగం నిర్వీర్యం**

వైసీపీ హయాంలో టూరిజం రంగం నిర్వీర్యం అయింది. టూరిజం అభివృద్ధికి ఇట్టటు మట్టి కూడా ఎత్తలేదు, అభివృద్ధి చేయలేదు. నదుల్లో ఇసుక ఎలా కొల్లగొట్టాలి. నదీ తీర ప్రాంతాల్లో, సముద్ర తీర ప్రాంతాల్లో పేకాట కేంద్రాలను పెట్టాలనే ద్యాసలో వైసీపీ నేతల తీరు ఉండేది. రుషికొండపై 60 రూములను ధ్వంసం చేశారు. రోజుకు రూ.2 లక్షలు, నెలకు రూ.60 లక్షల ఆదాయం వచ్చే రుషికొండ టూరిజం కేంద్రాన్ని జగన్ తన స్వార్థం కోసం ధ్వంసం చేశారు.

భూమిపై మనం చూసిన దైవ స్వరూపం

# శ్రీ సత్యసాయి బాబా



పుట్టపర్తి, మేజర్ న్యూస్: ఈ భూమిపై మనకు తెలిసిన,మనం చూసిన దైవ స్వరూపం శ్రీ సత్య సాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా శతవర్ష వేడుకలలో భాగంగా బుధవారం పుట్టపర్తి ప్రశాంతి నిల యంలోని హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి మనకు చూపిన దారి అని అన్నారు.విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో ఆయన జీవించారని, భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఇవాళ ఆయన శతజయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి దాన్నే బోధించి ఆచరించి ఫలితం చూపించారనారు. ప్రేమ ఒక్కటే మతం, హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నింటిలో దైవం ఉందని బోధించారని, నాస్తికుల్ని సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారన్నారు.వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనంతో ప్రభావితం చేశారనీ, మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీ సత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అందిస్తున్నారన్నారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ' అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుందని, బాబాతో నాకు ఎన్నో అనుభవాలు ఉన్నాయన్నారు. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు నాతో చర్చించారని, విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారన్నారు. 102 సత్యసాయి విద్యాలయాల,60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయని, సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయనీ, రాయల సీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారన్నారు.రూ.550 కోట్ల ఖర్చు పెట్టి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు నీరిచ్చారని, చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడ్రనైజేషన్ స్కీంకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. సత్యసాయి స్ఫూర్తి, ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని, రాష్ట్రప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. అనంతరం శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్లని విడుదల చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేశారు.

ఇక్కడకు వస్తే బంగారూ అని

# బాబా పిలిచినట్లుగా అన్పిస్తుంది



పుట్టపర్తి,మేజర్ న్యూస్:- ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయం ఇక్కడికి వచ్చినప్పుడల్లా "బంగారు" అని బాబా గారు నన్ను పిలిచినట్లుగా అనిపిస్తుంది అని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారన్నారు.శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ బాలీవుడ్ సినీనటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఈరోజు కేవలం వేడుక కాదు, ఇది లోకేశ, దైవిక కృతజ్ఞతా క్షణం. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణం అని అన్నారు

# దేవ్ జీపై రూ.1.50 కోట్ల రివార్డు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నక్సల్ సంస్థలో అగ్ర స్థానంలో ఉన్న రూ. కోటిన్నర (1.5 కోట్ల) రివార్డు కలిగిన దేవ్‌జీ గురించి తెలుసుకుందాం. తిప్పిరి తిరుపతి అలియాస్ కుమ దాదా అలియాస్ దేవజీ అలియాస్ చేతన్ అలియాస్ సంజీవ్ అలియాస్ సుదర్శన్ అలియాస్ రమేష్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నక్సల్ నాయకుడు బసవరాజు మరణం తర్వాత నక్సల్ సంస్థ తిప్పిరి తిరుపతి అలియాస్ దేవజీని కొత్త జనరల్ సెక్రటరీగా నియమించింది. ఆయన వయస్సు సుమారు 64 సంవత్సరాలు. ఎస్సీ (మాదిగ) కులానికి చెందిన దేవజీ, ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకున్నారు. తెలంగాణలోని జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, అంబేద్కర్ నగర్ ఆయన స్వస్థలం. ఆయన ఇతర పేర్లు దేవ్‌జీ, దేవన్న. నక్సల్ సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసిన దేవ్‌జీపై అనేక భారీ దాడులు, కార్యకలాపాలకు నాయకత్వం వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన కేంద్ర మిలిటరీ కమిషన్‌కు ప్రధాన నాయకుడిగా పనిచేశారు. దక్షిణ భారతదేశంలో నక్సల్ కార్యకలాపాలను విస్తరించడంలో, గోవా నుండి కేరళ వరకు ఒక గెరిల్లా జోన్‌ను సృష్టించడంలో కీలక పాత్ర పోషించారు.

మద్యం కేసులోని ముగ్గురు

# నిందితులకు బెయిల్ రద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కుంభకోణం కేసు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలు లకు డీఫాల్ట్ బెయిల్ మంజూరుచేస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఆ ముగ్గురి బెయిల్ రద్దు చేసింది. ఈ నెల 26వ తేదీ లోగా ఆ ముగ్గురు కోర్టు ముందు సరెండర్ కావాలని ఆదేశించింది. రెగ్యులర్ బెయిల్ పిటీషన్లను ఏసీబీ కోర్టులో దాఖలు చేసుకోవాలని సూచించిన హైకోర్టు.. వాటిని విచారించాలని ఏసీబీ కోర్టును ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసు నిందితులు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవింద్ నప్పలకు డీఫాల్ట్ బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. వీరికి ఈ తరహా బెయిల్ ఇవ్వటం పైన సిఐడీ చేసిన పిటీషన్ ను అనుమతించింది. సిట్ దాఖలు చేసిన ఛార్జిషీట్, సప్లిమెంటరీ ఛార్జిషీట్ అసంపూర్తిగా ఉన్నాయనే కారణంతో మద్యం కుంభకోణం కేసు నిందితులు ధనుంజయ్‌రెడ్డి(ఏ31), కృష్ణమోహన్‌రెడ్డి(ఏ32), బాలాజీ గోవిందప్ప(ఏ33)లకు ఏసీబీ కోర్టు ఈ నెల 6న పాలపాటు డీఫాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ సిఐడీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాలు విచారణకు వచ్చాయి. సిఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిర్దిష్ట సమయంలోగా ఛార్జ్ షీట్ దాఖలు చేస్తేనే నిందితులు డీఫాల్ట్ బెయిల్ మంజూరుకు సంబంధించిన రీతు డాటియా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఆధారం చేసుకుని ఏసీబీకోర్టు నిందితులకు డీఫాల్ట్ బెయిల్ మం జూరు చేసిందని వెల్లడించారు. ప్రస్తుత కేసుకు ఆ ఉత్తర్వులు వర్తించవని కోర్టుకు నివేదించారు. ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం సిఆర్పీసీ సెక్షన్ 309 కింద నిందితుల రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడిగిస్తూ వస్తోందన్నారు. నిందితులు ఇలాంటి సమయంలో డీఫాల్ట్ బెయిల్ పొందే వీలులేకుండా చేసేందుకు ఛార్జిషీట్ దాఖలు చేశామా? లేదా బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 187 ప్రకారం నిర్దిష్ట గడువులోగా ఛార్జిషీట్ వేశామా? అనే విషయంపై లోతైన విచారణ అవసరమని పేర్కొన్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
20 నవంబర్ 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## నక్సలిజం పై ఉక్కుపాదం!

రాజ్యాంగబద్ధ పాలనపై విశ్వాసం లేకుండా, హింసాత్మక మార్గాన్ని అనుసరిస్తున్న మావోయిస్టు ఉద్యమం దేశ అంతర్గత భద్రతకు, అభివృద్ధికి దశాబ్దాలుగా తీవ్ర సవాలు విసురుతోంది. ముఖ్యంగా గిరిజనప్రాంతాల్లో అమాయక ప్రజలను, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ఈ గ్రూపులు పాల్పడుతున్న దాడులు దేశ సమగ్రతకు, స్థిరత్వానికి ఆటంకం కలిగిస్తున్నాయి. మావోయిస్టుల హింస, ఆయా ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా, సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను దారుణంగా దిగజారుస్తోంది. విద్య, వైద్యం, రోడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనను కూడా అడ్డుకుంటూ వారు ఆ ప్రాంతాలను చీకటిలో ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలో, హింసను ఏమాత్రం సహించబోమని కేంద్ర ప్రభుత్వం పదేపదే స్పష్టం చేసింది.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా దార్శనిక నాయకత్వంలో, దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పటిష్టమైన ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ వ్యూహంలో భాగంగా, ఒకవైపు భద్రతా దళాల ఆధునికీకరణ మరియు కఠిన ఆపరేషన్లు ముమ్మరం చేయబడ్డాయి. భద్రతా బలగాల పటిష్ఠ ఆపరేషన్ల ఫలితంగానే, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా వంటి కీలక నేతలు ఎన్కౌంటర్లలో హతమవడం జరిగింది. ఈ విజయాలు, దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టు నాయకత్వానికి, వారి కార్యకలాపాలకు కోలుకోలేని దెబ్బ తీశాయి. హింసా మార్గాన్ని విడిచిపెట్టని వారికి భద్రతా దళాల బుల్లెట్లే సమాధానం చెబుతాయని అమిత్ షా గట్టిగా హెచ్చరించడం ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది. నక్స ల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య గణనీయంగా తగ్గడం, హింసాత్మక ఘటనలు 70% పైగా తగ్గడం అనేది ఈ వ్యూహం యొక్క స్పష్టమైన విజయంగా పరిగణించబడుతోంది.గతంలో, ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ మరియు నారాయణపూర్ జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్లలోమావోయిస్టు సుప్రీం కమాండర్లలో ఒక రైన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరియు తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరీ బడే చొక్కారావు అలియాస్ దామోదర్ వంటి కీలక నేతలు హతమయ్యారు. వీరితో పాటు, కోటి రూపాయల పైగా రివార్డులు ఉన్న కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజ్రాల రవి, చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి మరియు జారఒడ్కు చెందిన అగ్ర నేత సహదేవ్ సోరెన్ అలియాస్ ప్రవేశ్ కూడా వివిధ ఆపరేషన్లలో మృతి చెందారు. ఇలాంటి వరుస విజయాలు, ఆపరేషన్ కగార్ వంటి కార్యక్రమాల ద్వారా కేంద్ర హోం మంత్రి అమిత్ షా దార్శనికతతో కూడిన వ్యూహం ఫలించిందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ కీలక నేతల మరణాలు మరియు లొంగుబాట్లు, మావోయిస్టుల నాయకత్వ శ్రేణిని పూర్తిగా బలహీనపరిచాయి మరియు హింసాత్మక ఉద్యమాన్ని అంతం చేసే దిశగా దేశం చారిత్రక విజయాన్ని నమోదు చేస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మరోవైపు, కేంద్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో లొంగిపోయిన మావోయిస్టుల కోసం సమగ్ర పునరావాస పథకాలను అమలు చేస్తోంది. హింసా మార్గాన్ని విడిచిపెట్టి, రాజ్యాంగంపై విశ్వాసం ఉంచి, జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్న మాజీ నక్సలైట్లను ప్రభుత్వం సాదరంగా స్వాగతిస్తోంది. ఈ పథకాల ద్వారా లొంగిపోయినవారికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 50,000 వరకు అందిస్తారు. అంతేకాక, వారు తమ జీవితాన్ని గౌరవప్రదంగా తిరిగి ప్రారంభించడానికి వీలుగా నెలవారీ స్టైపెండ్, వారి తలపై ఉన్న రివార్డు మొత్తాన్ని అందించడం, వృత్తి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు వ్యవసాయ భూమి కొనుగోలుకు సహాయం వంటి అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. లొంగిపోయినవారు ఎటువంటి భయం లేకుండా, దేశ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. హింసను వీడి వచ్చిన వారికి లభిస్తున్న ఈ మద్దతు, ప్రభుత్వ దృఢ సంకల్పానికి, అదే సమయంలో వారి భవిష్యత్తుపై ఉన్న బాధ్యతకు అద్దం పడుతోంది. నక్సలిజాన్ని తుదముట్టించడానికి భద్రత, అభివృద్ధి, పునరావాసం అనే ఈ త్రిముఖ వ్యూహాన్ని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోంది.

మావోయిస్టుల హింస వల్ల దేశంలోని పలు వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి కుంటుపడింది. విద్య, ఆరోగ్యం, రవాణా వంటి మౌలిక వసతులు లేకపోవడం, ఆయా ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను దారుణంగా దిగజార్చింది. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారి మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం భద్రత, అభివృద్ధి , మరియు పునరావాసం అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతోంది. నక్సలిజాన్ని కేవలం చట్టం, శాంతి భద్రతల సమస్యగా మాత్రమే కాకుండా, అభివృద్ధి లేమి సమస్యగా కూడా గుర్తించి, ఆ ప్రాంతాలకు ప్రగతి వెలుగులు అందించేందుకు కేంద్రం కృషి చేస్తోంది.నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం మరియు హింసకు తావు లేకుండా అభివృద్ధిని వేగవంతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇందుకోసం, సెక్యూరిటీ రిలేటెడ్ ఎక్స్పెండీచర్ పథకం కింద రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నారు. వీటితోపాటు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రత్యేక సహాయం కింద వేల కోట్ల రూపాయలను కేటాయించి, గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులను చేపట్టారు. ముఖ్యంగా, నక్సల్స్ ప్రచారం చేసే ప్రతికూల భావజాలాన్ని ఎదుర్కోవడానికి మరియు స్థానిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడానికి, విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించారు.

నక్సలైట్ల ప్రాబల్యాన్ని తగ్గించడానికి, వారి కార్యకలాపాలను అడ్డుకోవడానికి రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు అత్యంత కీలకంగా మారాయి. గత దశాబ్ద కాలంలో, ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి పథకాల ద్వారా, ఈ ప్రాంతాల్లో వేలాది కిలోమీటర్ల కొత్త రోడ్లను నిర్మించారు. ఈ రహదారులు కేవలం రవాణా సౌకర్యాన్ని పెంచడమే కాకుండా, భద్రతా బలగాలు సులభంగా లోతట్టు ప్రాంతాలకు చేరుకోవడానికి మరియు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడానికి మార్గం సుగమం చేశాయి.మావోయిస్టుల భావజాల ప్రచారాన్ని అడ్డుకోవడానికి మరియు పరిపాలనను మెరుగుపరచడానికి మొబైల్ టవర్ల ఏర్పాటును ప్రభుత్వం వేగవంతం చేసింది. అనేక మారుమూల గ్రామాల్లో కొత్తగా సెల్ఫోన్ టవర్లు ఏర్పాటు కావడంతో, ప్రజలు ప్రభుత్వ సేవలను, సమాచారాన్ని సులభంగా పొందగలుగుతున్నారు.నక్సలిజం ప్రభావిత ప్రాంతాలలో విద్యను ప్రోత్సహించడానికి, ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లను నిర్మించారు. ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడానికి జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద శిబిరాలు, కొత్త ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. కిష్టంపేట వంటి గతంలో నక్సల్స్ ప్రభావిత గ్రామాలు కూడా పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలతో ఆదర్శ గ్రామాలుగా రూపాంతరం చెందడం, ప్రభుత్వ కృషికి నిదర్శనం.ఈ అభివృద్ధి పనుల ద్వారా, ఒకప్పుడు భయం, అభద్రతతో ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ప్రగతి బాట పడుతున్నాయి. భద్రతా దళాల విజయాలు మరియు కేంద్రం యొక్క అభివృద్ధి కార్యక్రమాలు, నక్సలిజాన్ని భారత దేశం నుంచి పూర్తిగా నిర్మూలించాలనే మోదీ ప్రభుత్వ లక్ష్యాన్ని బలోపేతం చేస్తున్నాయి.

మావోయిస్టు హింసపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కఠినమైన, బహుముఖ వ్యూహం విజయవంతమవుతోందని గత కొన్నేళ్ల పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మోస్ట్ వాంటెడ్ అగ్రనేత హిడ్మా వంటి కీలక మావోయిస్టుల ఎన్కౌంటర్లు, ఆ సంస్థ నాయకత్వానికి, కార్యకలాపాలకు కోలుకోలేని దెబ్బ కొట్టాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారి పటిష్టమైన మార్గదర్శకత్వంలో, భద్రతా దళాలు నిర్వహిస్తున్న వ్యూహాత్మక ఆపరేషన్ల ఫలితంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఒకవైపు హింసను అణిచివేస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పన (రోడ్లు, టెలికాం) ద్వారా ఈ ప్రాంతాలకు ప్రగతి వెలుగులు ప్రసరింపజేయడం, ప్రజల విశ్వాసాన్ని తిరిగి గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాక, లొంగిపోయిన మావోయిస్టులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి అమలు చేస్తున్న పునరావాస విధానాలు హింసా మార్గాన్ని విడిచిపెట్టేవారి సంఖ్యను పెంచుతున్నాయి. భద్రత, అభివృద్ధి, పునరావాసం అనే ఈ త్రిముఖ వ్యూహం ద్వారా, దేశ అంతర్గత భద్రతను పటిష్టం చేయడంలో మరియు భారత దేశాన్ని నక్సల్ రహిత దేశంగా మార్చడంలో అమిత్ షా నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం యొక్క నిబద్ధత తిరుగులేనిదని నిరూపితమవుతోంది.




# ప్రమాదంలో భారత వాణిజ్యరంగం

- అమెరికా తదితర దేశాలు కొత్త సుంకాల విధింపు
- భారత ఎగుమతులు గణనీయంగా తగ్గుముఖం
- దేశంలోకి దిగుమతులు పెరగడంతో వాణిజ్య లోటు
- అధిక ద్రవ్యోల్బణం తో పెరిగిన వడ్డీ రేట్లు
- వాణిజ్య లోటును తగ్గించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు

తేజస్వి
హైదరాబాద్

గత రెండు త్రైమాసికాలుగా భారత దేశ వస్తువుల ఎగుమతుల రంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న మందగమనం, అమెరికా వంటి కీలక దేశాలు విధిస్తున్న కొత్త సుంకాల కారణంగా భారత ఎగుమతులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. అదే సమయంలో, దేశంలోకి దిగుమతులు పెరగడంతో, భారత్ యొక్క వాణిజ్య లోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా కరెంట్ ఖాతా లోటు (కరెంట్ అకౌంట్ డెఫిసిట్)పై తీవ్ర ఒత్తిడిని పెంచుతోంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ ప్రమాదకరమైన ధోరణిని స్పష్టం చేస్తున్నాయి. గత మూడు ఆర్థిక సంవత్సరాలలో భారత్ యొక్క విదేశీ వాణిజ్య పరిస్థితిని పరిశీలిస్తే, ఎగుమతుల్లో స్వల్ప క్షీణత, దిగుమతుల్లో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ వస్తువుల ఎగుమతులు 451.07 బిలియన్ల డాలర్లుగా నమోదయ్యాయి. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చేసరికి ఈ ఎగుమతుల విలువ స్వల్పంగా తగ్గి 437.10 బిలియన్ల డాలర్లుగా ఉంది, ఇది సుమారు మూడు శాతం క్షీణతను సూచిస్తుంది. ఇక దిగుమతుల విషయానికి వస్తే, 2022-23లో 715.97 బిలియన్ల డాలర్లుగా ఉన్న దిగుమతులు, 2023-24లో 675.45 బిలియన్ల డాలర్లకు తగ్గినప్పటికీ, ఎగుమతుల కంటే దిగుమతుల విలువే అధికంగా ఉంది. దీని ఫలితంగా 2022-23లో 264.90 బిలియన్ల డాలర్లగా ఉన్న వాణిజ్య లోటు, 2023-24లో 238.35 బిలియన్ల డాలర్లకు తగ్గింది.

అయితే, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు) వస్తువుల ఎగుమతులు 220.12 బిలియన్ల డాలర్లుగా, దిగుమతులు 375.11 బిలియన్ల డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో ఈ కాలంలో వాణిజ్య లోటు 154.98 బిలియన్ల డాలర్లుగా ఉంది. ఇక ఇటీవల విడుదలైన మాసపు గణాంకాలను గమనిస్తే, పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. 2025 అక్టోబరు నెలలో వస్తువుల ఎగుమతులు ఏకంగా 11.8 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో, దిగుమతులు 16.6 శాతం పెరిగాయి. ఈ ఒక్క నెలలోనే వాణిజ్య లోటు రికార్డు స్థాయిలో 41.68 బిలియన్ల డాలర్లకు పెరిగింది.

**ప్రమాదానికి దారితీస్తున్న కారణాలు :** ఎగుమతుల క్షీణత మరియు వాణిజ్య లోటు పెరుగుదలకు అనేక అంశాలు దోహదపడుతున్నాయి. ఈ అంశాలన్నీ భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

**ప్రపంచ ఆర్థిక మందగమనం :** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మందగమనం భారత ఎగుమతులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపు తోంది. అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన వడ్డీ రేట్లు మరియు భౌగోళిక రాజకీయ అనిశ్చితి (ముఖ్యంగా యుద్ధాలు, వాణిజ్య వివాదాలు) కారణంగా ప్రధాన అంతర్జాతీయ మార్కెట్లలో కొనుగోలు శక్తి తగ్గింది. ఈ దేశాల్లోని వినియోగదారులు తమ ఖర్చులను తగ్గించుకోవడంతో, భారతీయ ఉత్పత్తులకు ఉండే డిమాండ్ గణనీయంగా పడిపోయింది.దీని ఫలితంగా, భారతదేశం నుంచి అత్యధికంగా ఎగుమతి అయ్యే కీలక రంగాలైన వస్త్రాలు మరియు రత్నాలు-ఆభరణాల రంగాలపై ప్రభావం అధికంగా ఉంది. అమెరికా, యూరప్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి ఆర్డర్లు తగ్గడంతో, ఈ రంగాల ఎగుమతుల విలువ పడిపోయింది. ఈ రంగాలు భారీ సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పిస్తాయి కాబట్టి, ఎగుమతుల తగ్గుదల నేరుగా ఉద్యోగ కల్పనపై మరియు దేశీయ ఉత్పత్తి రంగంపై భారాన్ని పెంచుతోంది.ముఖ్యంగా, భారతదేశం యొక్క అత్యంత ముఖ్యమైన ఎగుమతి రంగాలలో ఒకటైన ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతులు కూడా దెబ్బతిన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తికి సంబంధించిన డిమాండ్ తగ్గడం వల్ల, యంత్రాలు, పరికరాలు, లోహపు ఉత్పత్తుల ఎగుమతి గణాంకాలు ప్రతికూలతను చూపించాయి. అంతర్జాతీయ మార్కెట్లో స్థిరత్వం తిరిగి వచ్చే వరకు, భారతీయ ఎగుమతులు ఈ మందగమనం నుంచి కోలుకోవడం కష్టమని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అమెరికా సుంకాల ప్రభావం :** ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగ మార్కెట్లలో ఒకటైన అమెరికా వంటి కీలక ఎగుమతి గమ్యస్థానాలు కొత్తగా విధిస్తున్న లేదా పెంచుతున్న సుంకాలు (టారిఫ్లు) భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అమెరికా తన దేశీయ పరిశ్రమలకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో లేదా వాణిజ్యపరమైన విభేదాల కారణంగా ఈ సుంకాలను పెంచడం వల్ల, భారతీయ ఉత్పత్తుల తుది ధర అమెరికా మార్కెట్లో పెరుగుతోంది. భారతీయ వస్తువుల ధరలు పెరగడం వల్ల, అవి చైనా, వియత్నాం వంటి ఇతర ఆసియాదేశాల నుంచి దిగుమతి అయ్యే అదే రకమైన ఉత్పత్తులతో పోటీ పడటం కష్టమవుతోంది. ముఖ్యంగా తక్కువ మార్జిన్ ఉండే తయారీ ఉత్పత్తుల విషయంలో ఈ పోటీతత్వం కోల్పోవడం వల్ల, అమెరికన్ కొనుగోలుదారులు భారతీయ ఉత్పత్తుల నుంచి చౌకైన ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది భారత ఎగుమతిదారుల లాభాలను తగ్గించి, ఆర్డర్ల రద్దుకు దారితీస్తోంది. ఈ సుంకాల ప్రభావం కేవలం అమెరికాకే పరిమితం కాకుండా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు కూడా రక్షణాత్మక వాణిజ్య విధానాలను (ప్రొటెక్షనిస్ట్ పాలసీలు) అవలంబించేందుకు ప్రేరేపిస్తోంది. దీని వల్ల భారతీయ ఎగుమతిదారులు అనేక వాణిజ్య అవరోధాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం అమెరికా వంటి దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరపడం, లేదా ఇతర దేశాలలో కొత్త మార్కెట్లను అన్వేషించడం అనివార్యంగా మారింది.

**బంగారం దిగుమతి :** ఎగుమతుల్లో క్షీణత ఒక వైపు ఉండగా, దిగుమతులు అనూహ్యంగా పెరగడానికి ప్రధాన కారణం ఇటీవలి త్రైమాసికాల్లో బంగారం దిగుమతి విలువలో వచ్చిన భారీ పెరుగుదల. ముఖ్యంగా దీపావళి వంటి పెద్ద పండుగల సీజన్లలో బంగారం, వెండి మరియు విలువైన లోహాలకు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉంటుంది. ఈ డిమాండ్ను తీర్చడానికి భారతీయ వ్యాపారులు భారీ మొత్తంలో విదేశాల నుంచి బంగారాన్ని దిగుమతి చేసుకుంటారు.బంగారం అనేది విలువైన వస్తువు కాబట్టి, దాని దిగుమతి విలువ ఒక్కసారిగా పెరిగితే, అది దేశం యొక్క మొత్తం దిగుమతి బిల్లును విపరీతంగా పెంచుతుంది. పండుగల డిమాండ్ కారణంగా అక్టోబర్ నెలలో ఈ బంగారం దిగుమతి విలువ విపరీతంగా పెరిగి, దేశం యొక్క వాణిజ్య లోటును రికార్డు స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించింది. బంగారం దిగుమతులు నాన్-ఎసెన్షియల్ (అనావశ్యక) దిగుమతులుగా పరిగణించబడుతున్నప్పటికీ, సాంస్కృతిక డిమాండ్ కారణంగా వీటిని తగ్గించడం కష్టమవుతోంది.ఈ బంగారం దిగుమతుల ప్రభావం కేవలం వాణిజ్య లోటుపై మాత్రమే కాకుండా, దేశం యొక్క విదేశీ మారక ద్రవ్య నిల్వలపై కూడా భారాన్ని పెంచుతుంది. దేశం నుంచి ఎటువంటి ఎగుమతి లాభం లేకుండానే, విదేశీ కరెన్సీని వెచ్చించి బంగారాన్ని దిగుమతి చేసుకోవడం వల్ల, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ అనూహ్య లోటును సమతుల్యం చేయడానికి ప్రభుత్వం బంగారానికి దిగుమతి సుంకాన్ని పెంచడం వంటి చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాల్సిన అవసరం ఉంది.

**ఎగుమతిదారులపై వడ్డీ భారం :** దేశీయంగా ఉన్న అధిక వడ్డీ రేట్లు భారతీయ ఎగుమతిదారులకు మరింత ఆర్థిక భారాన్ని పెంచుతున్నాయి. వస్తువులను ఉత్పత్తి చేయడానికి, ప్రాసెసింగ్ చేయడానికి మరియు రవాణా చేయడానికి ఎగుమతిదారులు బ్యాంకుల నుంచి వర్కింగ్ క్యాపిటల్ లోన్లు (కార్యకలాపాలకు సంబంధించిన రుణాలు) తీసుకుంటారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి వడ్డీ రేట్లను పెంచిన ప్రతిసారీ, ఈ రుణాల పై వడ్డీ రేట్లు కూడా పెరిగి, ఎగుమతిదారులపై భారం పెరుగుతుంది. ఎగుమతిదారులపై ఈ వడ్డీ భారం పెరగడం వల్ల వారి ఉత్పాదకత వ్యయం (కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్) పెరుగుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో ఇతర దేశాల ఉత్పత్తులతో పోటీ పడాలంటే, ధరలు తక్కువగా ఉండాలి. అధిక వడ్డీ వ్యయం కారణంగా, భారతీయ ఎగుమతిదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించలేక, పోటీలో వెనుకబడిపోతున్నారు. ఇది అంతర్జాతీయ మార్కెట్లో ధరల యుద్ధంలో భారత ఉత్పత్తులు ఓడిపోవడానికి దారితీస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వం ఎగుమతిదారులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలి. ఉదాహరణకు, ఎగుమతి కార్యకలాపాలకు సంబంధించిన రుణాలపై వడ్డీ రేటును తగ్గించడం లేదా వడ్డీ సమానత్వ పథకం కింద మరింత ఎక్కువ సబ్సిడీని అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. ఎగుమతిదారులు తమ వ్యయాలను తగ్గించుకోగలిగితేనే, అంతర్జాతీయ మార్కెట్లో తమ పోటీతత్వాన్ని నిలబెట్టుకుని, దేశ ఎగుమతుల క్షీణతను అరికట్టగలుగుతారు.

**వాణిజ్య సంస్కరణలు :** భారతదేశ ఎగుమతులను పెంచడానికి మరియు వాణిజ్య లోటును తగ్గించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొన్ని కీలకమైన సంస్కరణలను అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ సంస్కరణలు స్వల్పకాలికంగానూ, దీర్ఘకాలికంగానూ ఉండి, అంతర్జాతీయ పోటీని ఎదుర్కొనేలా ఎగుమతిదారులకు మద్దతుగా ఉండాలి.

**1. ఎగుమతిదారులకు ఆర్థిక భారం తగ్గింపు :** ఎగుమతిదారులు తమ వస్తువులను ఉత్పత్తి చేయడానికి తీసుకునే రుణాలపై ఉన్న వడ్డీ భారాన్ని తగ్గించాలి. ప్రస్తుతం ఉన్న వడ్డీ సమానత్వ పథకం పరిధిని విస్తరించడం లేదా ఆ పథకం కింద ఇచ్చే రాయితీ శాతాన్ని పెంచడం తక్షణ కర్తవ్యం. ఇది ఎగుమతిదారుల ఉత్పాదకత వ్యయాన్నితగ్గించి, అంతర్జాతీయ మార్కెట్లో ధరల విషయంలో పోటీ పడేందుకు వీలు కల్పిస్తుంది.ఎగుమతిదారులు చెల్లించే వివిధ స్థానిక పన్నులు, సుంకాల రీఫండ్లను వేగవంతం చేయాలి. ఆర్.ఓ.డి.టి.ఇ.పి. పథకం కింద రీఫండ్ ప్రక్రియను మరింత సరళతరం చేసి, త్వరితగతిన వారికి చెల్లింపులు అందేలా చూడాలి. నిధులు సకాలంలో అందడం వల్ల ఎగుమతిదారులు తమ కార్యకలాపాలను ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కొనసాగించగలుగుతారు. అంతర్జాతీయ వాణిజ్యం కోసం అయ్యే రవాణా (లాజిస్టిక్స్) వ్యయం భారతదేశంలో అధికంగా ఉంది. లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడానికి ఓడరేవుల వద్ద మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కస్టమ్స్ క్లియరెన్స్ ప్రక్రియను డిజిటలైజ్ చేయడం, మరియు దేశీయ సరుకు రవాణా కోసం మల్టీమోడల్ కనెక్టివిటీని (రైలు, రోడ్డు, జల మార్గాలను అనుసంధానించడం) ప్రోత్సహించడం అత్యవసరం.

**2. మార్కెట్ మరియు ఉత్పత్తి విస్తరణ :** అమెరికా మరియు యూరోపియన్ మార్కెట్లలో మందగమనం లేదా సుంకాల సమస్యలు ఎదురైనప్పుడు, ఇతర దేశాలలో మార్కెట్లను బలంగా అన్వేషించాలి. ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను వేగంగా పూర్తి చేయడం, ఆయా దేశాలలో భారతీయ ఉత్పత్తులకు మార్కెటింగ్ మద్దతు ఇవ్వడం ద్వారా ఎగుమతుల గమ్యాలను విస్తరించాలి.

ఇంజినీరింగ్, వస్త్రాల వంటి సాంప్రదాయ ఎగుమతి వస్తువులతో పాటు, కొత్త డిమాండ్ ఉన్న వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, మరియు హై-టెక్ ఉత్పత్తుల ఎగుమతిని పెంచడానికి ప్రత్యేక ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాలను ఈ రంగాలకు విస్తరించాలి. దీనివల్ల ప్రపంచ విలువ గొలుసులలో (గ్లోబల్ వాల్యూ చైన్స్) భారతదేశ పాత్ర పెరుగుతుంది. వాణిజ్య ప్రక్రియను సులభతరం చేయడానికి 'సింగిల్ విండో సిస్టం' (ఒకే చోట అనుమతులు) ను సమర్థవంతంగా అమలు చేయాలి. ఎగుమతి అనుమతులు, ధృవీకరణలు మరియు డాక్యుమెంటేషన్ ప్రక్రియను పూర్తిగా ఆన్లైన్ చేసి, మానవ ప్రమేయాన్ని తగ్గించడం ద్వారా కాలయాపనను నివారించాలి.

**3. దిగుమతుల నిర్వహణ – దేశీయ ఉత్పత్తి ప్రోత్సాహం :** అధిక వాణిజ్య లోటుకు కారణమవుతున్న బంగారం దిగుమతులను నియంత్రించడానికి దిగుమతి సుంకాన్ని పెంచడం లేదా బంగారం రీసైక్లింగ్ విధానాలను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపట్టాలి. పండుగల సీజన్లో దిగుమతులను ముందుగానే అంచనా వేసి, సరఫరాను నిర్వహించాలి. కీలకమైన ముడిసరుకుల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించాలి. ఉదాహరణకు, ఎలక్ట్రానిక్స్ తయారీలో ఉపయోగించే సెమీకండక్టర్లు లేదా ఫార్మాస్యూటికల్స్లో ఉపయోగించే క్రియాశీల ఔషధ పదార్థాలు వంటి వాటిని మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దేశీయంగానే ఉత్పత్తి చేయడానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

అంతర్జాతీయ మార్కెట్లో పోటీని తట్టుకోలేని లేదా మందగమనం వల్ల నష్టపోయిన ఎగుమతి సంస్థలకు ఉపాధి కల్పన అనుసంధాన పథకాల ద్వారా సహాయం అందించాలి. ఎగుమతి రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులకు ఇతర రంగాలలో ఉపాధి దొరికేలా శిక్షణ కార్యక్రమాలను విస్తరించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడాలి.

ఎగుమతులను పెంచడానికి మరియు దిగుమతులను నియంత్రించడానికి అవసరమైన వాణిజ్య సంస్కరణలను ప్రభుత్వం ఆలస్యం చేస్తే, దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా స్థూల ఆర్థిక స్థిరత్వంపై తీవ్రమైన మరియు దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలు పడతాయి. ఎగుమతుల క్షీణత కొనసాగి, దిగుమతులు యథాతథంగా పెరిగితే, వాణిజ్య లోటు మరింత పెరిగి, ఆర్థిక వ్యవస్థకు పెను ప్రమాదాన్ని సృష్టిస్తుంది. ఈ ప్రతికూల ధోరణి కొనసాగితే, ముందుగా దేశం యొక్క కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) భారీగా పెరిగే ప్రమాదం ఉంది. దేశానికి విదేశీ ద్రవ్యం వచ్చే మార్గం తగ్గి, విదేశాలకు చెల్లించాల్సిన మొత్తం పెరిగితే, ఈ లోటుపై ఒత్తిడి అనివార్యం. ఈ లోటు విపరీతంగా పెరిగితే, దేశీయ మార్కెట్లో విదేశీ ద్రవ్యం (డాలర్ల) లభ్యత తగ్గిపోతుంది.

దీని తక్షణ పరిణామం ఏమిటంటే, భారతీయ కరెన్సీ అయిన రూపాయి విలువ పతనమవుతుంది. రూపాయి బలహీనపడటం వల్ల దేశంలోకి దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు %-% ముఖ్యంగా చమురు, యంత్రాలు మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు %-% విపరీతంగా పెరిగిపోతాయి. ఈ అధిక దిగుమతి వ్యయం దేశంలో ధరల పెరుగుదలను మరింత ఉధృతం చేస్తుంది. రూపాయి బలహీనపడటం కేవలం ఆర్థిక అంశమే కాకుండా, దేశం యొక్క ఆర్థిక స్థిరత్వంపై అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది సుదూర ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తుంది.సంస్కరణలను అమలు చేయడంలో ఆలస్యం జరిగితే, ఎగుమతిదారులపై అధిక వడ్డీ భారం కొనసాగడం, సకాలంలో పన్ను రిఫండ్లు అందకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కాకపోతే, అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ ఉత్పత్తుల పోటీతత్వం పూర్తిగా దెబ్బతింటుంది. చిన్న, మధ్య తరహా ఎగుమతి సంస్థలు ఆర్థిక ఒత్తిడిని తట్టుకోలేక మూతపడతాయి లేదా తమ కార్యకలాపాలను కుదించుకోవాల్సి వస్తుంది. ఎగుమతులకు ముఖ్యమైన వస్త్రాలు, రత్నాలు, ఆభరణాల వంటి అధిక కార్మికులు పనిచేసే రంగాలపై ఈ ప్రభావం అత్యధికంగా ఉంటుంది. ఎగుమతి యూనిట్లు మూతపడటం లేదా ఉత్పత్తిని తగ్గించడం వల్ల లక్షలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది, ఇది సామాజిక అస్థిరతకు దారితీయవచ్చు.

వాణిజ్య లోటు విపరీతంగా పెరిగి, కరెంట్ ఖాతా లోటుపై ఒత్తిడి పెరిగితే, అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు భారతదేశం యొక్క క్రెడిట్ రేటింగ్ను తగ్గించే అవకాశం ఉంటుంది. క్రెడిట్ రేటింగ్ తగ్గడం వల్ల, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రమాదం ఉంటుంది. పెట్టుబడులు వెనక్కి పోవడం, కొత్త పెట్టుబడులు రాకపోవడం వంటి పరిణామాలు దేశంలో మూలధన లభ్యతను తగ్గిస్తాయి. ఇది దేశీయంగా కొత్త ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశోధనలపై పెట్టుబడుల ప్రవాహాన్ని నిలిపివేస్తుంది. తద్వారా, ప్రపంచ ఆర్థిక వేదికపై భారతదేశ ఆర్థిక ప్రతిష్ట దెబ్బతిని, దేశ భవిష్యత్తు వృద్ధి రేటు కుంటుపడుతుంది.ఈ ప్రతికూల పరిస్థితులను నివారించడానికి, ప్రభుత్వం తక్షణమే ఎగుమతిదారుల ప్రోత్సాహకాలపై మరియు దిగుమతుల నిర్వహణపై దృష్టి సారించాలని ఆర్థిక నిపుణులు బలంగా హెచ్చరిస్తున్నారు.

గత రెండు త్రైమాసికాలుగా భారత ఎగుమతులు తగ్గుముఖం పట్టడం, అదే సమయంలో బంగారం వంటి వస్తువుల దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ ప్రమాదకర ధోరణిని తిప్పికొట్టడానికి, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న మందగమనం మరియు అమెరికా సుంకాల వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా, ప్రభుత్వం తక్షణమే వాణిజ్య సంస్కరణలను అమలు చేయాలి. ఎగుమతిదారులపై వడ్డీ భారాన్ని తగ్గించడం, పన్ను రీఫండ్లను వేగవంతం చేయడం, కొత్త మార్కెట్లను అన్వేషించడం మరియు దిగుమతులను నియంత్రించడం వంటి చర్యలను వేగవంతం చేయకపోతే, దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగి, స్థూల ఆర్థిక స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల, ఎగుమతిదారుల ప్రోత్సాహం మరియు సామర్థ్యం పెంపుదలపై కేంద్రం దృష్టి సారించడం అత్యవసరం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జేన్ స్ట్రీట్ కేపిటల్ పై సెబీ చర్యలు తీసుకోవాల్సిందే




- జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతంతో బైటపడ్డ మోసాలు
- ముందుగా ప్రోగ్రామ్ చేసిన అల్గోరిథమిక్ ట్రేడింగ్ వ్యూహం
- ఈ వ్యూహాల ద్వారా మొత్తం ?43,289 కోట్ల లాభాలను సాధించిన జేన్ స్ట్రీట్
- వైఫల్యం నియంత్రణా వ్యవస్థలోని లోపాలు బహిర్గతం
- కఠిన నియంత్రణ చర్యలు సెబి తీసుకోవాల్సిన అవసరం

అశోక్ గుంటుక
9908144099

భారత స్టాక్ మార్కెట్లో సామాన్య మదుపరులకు ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల అంతర్గత కుట్రలు మరియు ట్రేడింగ్ మోసాలు తరచూ గుర్తించబడకుండా జరిగిపోతుంటాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన జేన్ స్ట్రీట్ కేపిటల్ ఉదంతం ఇలాంటి ఒక ఉదాహరణ. న్యూయార్క్లో ప్రధాన కార్యాలయం కలిగిన ఈ ప్రైవేట్ అంతర్జాతీయ ఫైనాన్షియల్ ట్రేడింగ్ సంస్థ, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ మరియు అల్గోరిథమిక్ ట్రేడింగ్లో నిపుణత కలిగి ఉంది. ఒక నిమిషంలో వేలాది ఆర్డర్లను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో, 2024 నాటికి జేన్ స్ట్రీట్ వార్షిక టర్నోవర్ సుమారు 17 ట్రిలియన్ డాలర్లు (₹1,400 లక్షల కోట్లకు పైగా) గా నమోదైంది.

**జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతం -వివరాలు :** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి ) విచారణ ప్రకారం, జూలై 2023 నుండి మార్చి 2025 వరకు జేన్ స్ట్రీట్ భారత మార్కెట్లో అనుబంధ సంస్థల ద్వారా కార్యకలాపాలు నిర్వహించి, నిఫ్టీ మరియు బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్లను తాత్కాలికంగా పెంచడం మరియు తగ్గించడం ద్వారా ఆప్షన్ మార్కెట్లను దుర్వినియోగం చేసింది. ఉదాహరణకు, 2024 డిసెంబరులో ఒక ఉదయం నిఫ్టీ ఇండెక్స్ కొన్ని నిమిషాల్లో 140 పాయింట్లు ఎగబాకి, మళ్లీ పడిపోయిన ఘటన గుర్తించబడింది. ఇది ముందుగా ప్రోగ్రామ్ చేసిన అల్గోరిథమిక్ ట్రేడింగ్ వ్యూహం వల్ల సంభవించినట్లు సెబి నిర్ధారించింది. 2025 ఫిబ్రవరి 13 ఒక చీకటి రోజుగా నిలిచింది. నిఫ్టీ 754 పాయింట్లు (-3.4%) మరియు బ్యాంక్ నిఫ్టీ 1,812 పాయింట్లు (-4.2%) పతనం కాగా, లక్షలాది రిటైల్ పెట్టుబడిదారులు భారీ నష్టాలు చవిచూశారు. వివిధ బ్రోకరేజ్ ప్లాట్ఫారమ్లలో ఆ రోజు 12.4 లక్షల ఆప్షన్ బాయింగ్ ఖాతాలు ట్రేడింగ్లో పాల్గొన్నాయి. వీరిలో 8.2 లక్షల మంది ₹10,000 కంటే ఎక్కువ నష్టపోగా, 63,000 మంది ₹1 లక్షకు పైగా నష్టపోయారు. ఆప్షన్ మార్కెట్ నుండి ₹2,970 కోట్ల ప్రీమియం విలువ నాశనమైంది.సెబి అంచనా ప్రకారం, జేన్ స్ట్రీట్ ఈ వ్యూహాల ద్వారా మొత్తం ₹43,289 కోట్ల లాభాలను సాధించింది, ఇందులో ₹36,502 కోట్లు చట్టవిరుద్ధమని గుర్తించబడింది. జూలై 2025 ఇంటరిమ్ ఆర్డర్లో ₹4,843.57 కోట్లు నేరుగా చట్టవిరుద్ధ లాభాలుగా నిర్ధారించబడ్డాయి. ఈ కుట్రలో 11 ఫ్రంట్ ఎంటిటీలు మరియు 3 విదేశీ ఫండ్ హౌస్లు పాల్గొన్నట్లు సెబి వెల్లడించింది.

**సెబి చర్యలు మరియు జేన్ స్ట్రీట్ స్పందన :** జూలై 3, 2025న సెబి, జేన్ స్ట్రీట్ ఇండియా గ్రూప్ మరియు దాని అనుబంధ సంస్థలపై తాత్కాలిక నిషేధం విధించి, స్టాక్ ఆప్షన్ ట్రేడింగ్ను నిలిపివేసింది మరియు నాలుగు ప్రధాన సంస్థల బ్యాంక్, డీమ్యాట్ ఖాతాలను ఫ్రీజ్ చేయమని ఆదేశించింది. జనవరి 2023 నుండి మార్చి 2025 వరకు ఇండెక్స్ ఆప్షన్స్ ద్వారా సాధించిన లాభాలు ₹43,289 కోట్లు కాగా, ఇతర సెగ్మెంట్లలో ₹7,687 కోట్ల నష్టాలతో నికర లాభం ₹36,502 కోట్లుగా నమోదైంది.

జేన్ స్ట్రీట్ తమ ట్రేడింగ్ కార్యకలాపాలు సెబి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని, అల్గోరిథమిక్ స్ట్రాటజీలు ముందుగా అనుమతి పొందినవేనని వాదించింది. జూలై 21, 2025న సంస్థ ₹4,843.57 కోట్లను ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేయడంతో సెబి నిషేధాన్ని ఎత్తివేసింది, కానీ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లను ఈ సంస్థ కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని ఆదేశించింది. ఈ విషయమై ఈ సంస్థ సెక్యూరిటీస్ అప్పీలేట్ ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసింది, మరియు విచారణలు కొనసాగుతున్నాయి.

**నియంత్రణా వైఫల్యాలు మరియు సవాళ్లు :** ఈ కుట్రను ముందుగా గుర్తించడంలో సెబి వైఫల్యం నియంత్రణా వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసింది. రోజుకు వందల టెరాబైట్ల ట్రేడింగ్ డేటాను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, సెబి వద్ద ఎఫ్ పి ఐ మరియు రిటైల్ మానిటరింగ్ కోసం తక్కువ సంఖ్యలో అధికారులు మాత్రమే ఉన్నారు. టెక్నాలజీ ఆధారిత మోసాలను సమర్థవంతంగా గుర్తించేందుకు అధునాతన నిఘా వ్యవస్థలు అవసరం. అయితే, సెబి ఇప్పుడు అల్గోరిథమిక్ ట్రేడింగ్పై కఠిన నియంత్రణలను ప్రవేశపెడుతోంది. ముందస్తు అనుమతి పొందిన అల్గో కోడ్ల వినియోగం, రియల్-టైమ్ ఆడిట్ ట్రయిల్స్, షెల్ సంస్థల స్క్రీనింగ్ వంటి మార్గదర్శకాలు ముసాయిదా దశలో ఉన్నాయి. అదనంగా, వీక్లీ ఎక్స్పైరీలను పరిమితం చేయడం మరియు మార్జిన్ అవసరాలను పెంచడం వంటి చర్యలు చేపడుతోంది.

**సామాన్య రిటైల్ పెట్టుబడిదారులపై ప్రభావం :** ఈ మోసం వల్ల అత్యధికంగా నష్టపోయినవారు రిటైల్ ట్రేడర్లు. 2022 నుండి 2024 మధ్య ఆర్థిక సంవత్సరాలలో 93% రిటైల్ ట్రేడర్లు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ లో నష్టాలు చవిచూశారు, మొత్తం ₹1.06 లక్షల కోట్ల నష్టాలు సంభవించాయి. ఈ ఘటన ఆప్షన్ ట్రేడింగ్ వంటి హై-రిస్క్ రంగాలలో అవగాహన లేకుండా పెట్టుబడి పెట్టడం యొక్క ప్రమాదాలను హైలైట్ చేస్తుంది.

**పాఠాలు మరియు భవిష్యత్తు చర్యలు :** జేన్ స్ట్రీట్ కేసు టెక్నాలజీ ఆధారిత మోసాలు భారీ ఆర్థిక నష్టాలకు దారితీయగలవని స్పష్టం చేస్తుంది. ₹43,289 కోట్ల లాభాలు దేశంలో 15 ప్రధాన ఆరోగ్య స్కీమ్స్కు సమానమని పరిశోధకులు అంచనా వేశారు, ఇది కేవలం మార్కెట్ మోసం కాకుండా, ప్రజాధనంపై దాడిగా పరిగణించబడుతుంది. సామాన్య రిటైల్ పెట్టుబడిదారులు ఆప్షన్ ట్రేడింగ్ వంటి రంగాలలో ప్రవేశించే ముందు మార్కెట్ అవగాహన మరియు విద్యను పెంచుకోవాలి. సెబి వంటి నియంత్రణ సంస్థలు అధునాతన టెక్నాలజీ నిఘా వ్యవస్థలను అమలు చేయాలి. లేకపోతే, భవిష్యత్తులో ఇలాంటి మోసాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఈ ఘటన భారత స్టాక్ మార్కెట్లో కఠిన నియంత్రణలు మరియు పెట్టుబడిదారుల విద్యకు అవసరమైన డిమాండ్ను లేవనెత్తింది.జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతం భారత మార్కెట్లో అల్గోరిథమిక్ ట్రేడింగ్ యొక్క దుర్వినియోగాన్ని బహిర్గతం చేసింది. సెబి యొక్క చర్యలు సానుకూలమైనప్పటికీ, నియంత్రణా వ్యవస్థలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలను నివారించడానికి, టెక్నాలజీ ఆధారిత నిఘా, కఠిన నిబంధనలు, మరియు మదుపరులలో అవగాహన పెంపొందించడం అత్యవసరం.

# బిజినెస్

## ఎఐ ఆధారిత నాణ్యత వేదిక మార్గదర్శకంగా మార్పులు

గ్లోబల్ నాణ్యత ఇంజినీరింగ్ సంస్థ క్వాలిజీల్, ఎవరెస్ట్ గ్రూప్ తో కలిసి "ఎ.ఐ-ఇన్ఫ్యూజ్డ్ నాణ్యత వేదికల ద్వారా ప్రతిష్ఠాత్మక లాభాలు" అనే శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ నివేదికలో ఆధునిక సాఫ్ట్వేర్ సిస్టమ్స్, క్లౌడ్-నేటివ్ మరియు ఎ.ఐ ఆధారిత వర్గాల నాణ్యత సమస్యలపై దృష్టి పెట్టి, వేదిక ఆధారిత నాణ్యత ఇంజినీరింగ్ అవసరాన్ని వివరించింది. సాంప్రదాయ పరీక్షా విధానాల నుండి వేదిక ఆధారిత నాణ్యత అమ్మర్కు మార్పు అవసరమని గుర్తించబడింది. ఈ మార్గం ఆటోమేషన్, పరిశీలన, ఎ.ఐ ప్రమాద నిర్వహణ మరియు నిరంతర పాలన కలపడం ద్వారా నాణ్యతను ప్రతికూల స్థాయి నుండి వ్యూహాత్మక వ్యాపార సాధనంగా మారుస్తుంది.

క్వాలిజీల్ యొక్క క్యూమెంటిస్ఏఐ వేదిక ద్వారా సాంకేతిక పరీక్షల సమయం 60% తగ్గించబడుతుంది. నాన్-ఫంక్షనల్ పరీక్షలలో 40% వేగవంతమైన ప్రణాళిక మరియు వ్యాపార ప్రధాన మార్గాలపై కేంద్రీకృత ప్రాధాన్యత అందిస్తుంది. అజమాదా (క్వాంటిజ్ కేన్ద్రిట్) ద్వారా వేదిక ఆధారిత క్యుఇ యొక్క ప్రాముఖ్యత కనపడుతుంది. మానవ నాణ్యత ఇంజనీర్ల పాత్ర కూడా మారుతోంది. వారు ఎ.ఐ నమూనా ధృవీకరణ, డేటా నిశ్చితీ, మరియు ప్రమాద మానిటరింగ్ లో వ్యూహాత్మక సౌకర్యదారులుగా మారతారు. ఎఆర్ఎం ఫ్రేమ్వర్క్ (అంచనా వేయండి, గ్రహించండి, గరిష్ఠీకరించండి) ద్వారా సంస్థలు సాంకేతికత, ప్రతిభ, పాలన సమతౌల్యంతో వేదిక ఆధారిత క్యుఇ ను విస్తరించవచ్చు. ఎ.ఐ మరియు మానవ సృజనాత్మకత కలయిక ద్వారా సంస్థల నాణ్యత విధానాలు మరింత విశ్వసనీయంగా, లవచికంగా మరియు వ్యూహాత్మకంగా మారుతున్నాయి. క్వాలిజీల్ జనరేటివ్ మరియు ఏజెంటిక్ ఎ.ఐ వ్యవస్థల ప్రవేశంతో, నాణ్యత ఇంజినీరింగ్ సంస్థల స్థిరత్వం, విశ్వసనీయత మరియు వ్యాపార విజయాన్ని నిర్దేశించనిస్తుంది. క్వాలిజీల్ ఈ మార్పులో ప్రపంచ స్థాయి నాణ్యత కేంద్రంగా ఎదుగుతూ, 850ం ఉద్యోగులు, 70ం ఖాతాదారులు మరియు 80ం సంతృప్తి స్కోర్లు సాధించింది.




### ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రిక్ వాహనాలు మరియు ఛార్జింగ్ సంధి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, థండర్ప్లస్, ఈటీవో మోటార్స్, రోకిట్ కాన్సార్టియం మధ్య శాశ్వత భాగస్వామ్య ఒప్పందం ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో ₹515 కోట్లతో మల్టీ-మోడల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు ఛార్జింగ్ మౌలిక సదుపాయాల ప్రోగ్రామ్ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 5,000 పైగా ఉద్యోగాలు సృష్టించబడతాయి, ఇందులో 1,450 ప్రత్యక్ష మరియు 3,100 అదనపు మార్గదర్శక ఉద్యోగాలు ఉంటాయి. ఈ ప్రాజెక్టు మహిళా ఆధారిత ఉద్యోగ అవకాశాలను కూడా ముందుకు తీసుకురావడం, మరియు ప్రత్యేకంగా మహిళా శక్తిని పెంపొందించడం పట్ల దృష్టి పెట్టింది. దీని ద్వారా రాష్ట్రం ఒక పూర్తి ఎలక్ట్రిక్ వాహనాల ఎకోసిస్టమ్ను అభివృద్ధి చేయనుంది, ఇందులో ఈవి తయారీ, నగర మరియు అంతరరాష్ట్ర ఈవి కార్యకలాపాలు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, మరియు డిజిటల్ సింగిల్ టికెట్ ప్లాట్ఫారమ్ ఉంటాయి. మొదటి దశలో అమరావతి, విశాఖపట్నం ప్రాంతాల్లో ఈ ప్రోగ్రామ్ అమలు చేయబడుతుంది.

### ఒప్పో ఫైండ్ ఎక్స్9 సిరీస్తో ప్రీమియం ఫోన్ విప్లవం




ఒప్పో ఇండియా తన కొత్త ఫైండ్ ఎక్స్9 మరియు ఎక్స్9 ప్రో సిరీస్లను భారత్లో ఆవిష్కరించి ప్రీమియం స్మార్ట్ఫోన్ విభాగంలో కొత్త ప్రమాణాలను సృష్టించింది. హాసెల్బ్లాడ్ తో కూడిన నూతనతర కెమెరా వ్యవస్థ, శక్తివంతమైన పనితీరు, విప్లవాత్మక బ్యాటరీ జీవితం, స్మార్ట్ కలర్ఓఎస్ 16 వంటి ఆధునిక లక్షణాలతో ఈ సిరీస్ ప్రత్యేకమైన సమగ్ర అనుభవాన్ని అందిస్తోంది. బ్రాండ్ భారత మార్కెట్లో 13.9% వాటాతో రెండో స్థానానికి ఎదగగా, ఈ సిరీస్లో ఫైండ్ ఎక్స్9 ₹74,999 నుండి, ఫైండ్ ఎక్స్9 ప్రో ₹1,09,999 ధరలకు లభ్యమవుతుంది. నవంబర్ 21 నుండి ఆన్లైన్ మరియు రిటైల్ దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమవుతాయి. కొత్తగా ప్రారంభించిన ఎంకో బడ్స్3 ప్రో కూడా ఆకర్షణీయ ధరలో అందుబాటులో ఉన్నాయి. మీడియాటెక్ డైమెన్సిటీ 9500 చిప్సెట్, లూమా ఇమేజ్ ఇంజిన్, 200ఎంపీ హాసెల్బ్లాడ్ టెలిఫోటో కెమెరా, ఐపీ66-ఐపీ69 రక్షణ ప్రమాణాలు వంటి అత్యాధునిక సాంకేతికతతో ఈ సిరీస్ రోజువారీ వినియోగానికి అనువుగా, ప్రీమియం దృశ్యం మరియు అద్భుతమైన వినియోగదారు అనుభవాన్ని అందించేలా రూపొందించబడింది.

### జెన్ జెడ్ యువతలో మధుమేహం పెరుగుదలపై వైద్యుల హెచ్చరిక



భారీగా ప్రాసెస్ చేసిన ఆహారాలపై ఆధారపడటం, వ్యాయామం లేకపోవడం, అస్థిర జీవనశైలి, నిద్రలేమి, దీర్ఘకాలిక ఒత్తిడి వంటి ఆధునిక అలవాట్లు కారణంగా టైప్-2 మధుమేహం ఇప్పుడు మధ్యవయస్కులతో పాటు మాత్రమే సంబంధం లేకుండా 20-30 ఏళ్ల యువతలో వేగంగా పెరుగుతోంది. తెలంగాణలో సుమారు 39 లక్షల మంది (13%) మధుమేహంతో జీవిస్తున్నారని ఆరోగ్య శాఖ తెలిపింది, ఇందులో హైదరాబాద్కు ముఖ్య పాత్ర ఉంది. అపోలో షుగర్ క్లినిక్కు చెందిన డాక్టర్ రవి శంకర్ ఎరుకులపాటి ప్రకారం, దీర్ఘకాల డెస్క్ ముందు కూర్చోవడం, స్క్రీన్లకు అతుక్కుపోవడం, అలస్యమైన భోజనం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి అలవాట్లు యువతలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడానికి ప్రధాన కారణాలు. శరీరంలో బయట కనిపించకపోయినా అంతర్గత అవయవాల చుట్టూ పేరుకునే విషపూరిత కొవ్వు (విస్సరల్ ఫ్యాట్) మధుమేహ ప్రమాదాన్ని మరింత వేగంగా పెంచుతుందని ఆయన హెచ్చరించారు. ఒక 32 ఏళ్ల ఐటీ ఉద్యోగి తన జీవనశైలిలో సమయపూర్వకమైన భోజనం, వేగవంతమైన నడక, ఒత్తిడి నియంత్రణ వంటి మార్పులతో ఆరు నెలల్లోనే తన గ్లూకోజ్ స్థాయిలను సాధారణ స్థితికి తీసుకువచ్చిన ఉదాహరణను ఆయన పేర్కొన్నారు. అయితే అన్ని కేసులు తిరిగి మామూలు కావు అని కూడా జాగ్రత్త చెప్పారు. అలసట, అధిక దాహం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా, ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు, నిద్రపోటు గందరగోళం, శారీరక చలనం తక్కువగా ఉన్నవారు తప్పనిసరిగా పర్యావరణ పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ఇంటి వంట, తగిన విశ్రాంతి, వ్యాయామం, నీరు, ఒత్తిడి నియంత్రణ వంటి రోజువారీ అలవాట్లు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

### అలెంబిక్ కు డిల్టియాజెమ్ టాబ్లెట్లకు యూఎస్ఎఫ్డిఏ తుది అనుమతి

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ తమ అండా దరఖాస్తు పరిధిలో డిల్టియాజెమ్ హైడ్రోక్లోరైడ్ టాబ్లెట్లకు (30 మి.గ్రా, 60 మి.గ్రా, 90 మి.గ్రా, 120 మి.గ్రా) యూఎస్ఎఫ్డిఏ నుంచి తుది అనుమతిని పొందింది. బాష్ హెల్త్ యూఎస్ కంపెనీకి చెందిన కార్డిజెమ్ టాబ్లెట్లకు సమానమైన చికిత్స ప్రమాణాలతో ఇవి దీర్ఘకాలిక స్థిర యాంజినా మరియు కొరోనరీ ఆర్టరీ స్పాసం కారణంగా వచ్చే యాంజినా నియంత్రణకు ఉపయోగిస్తారు. ఈ అనుమతితో అలెంబిక్ సంస్థకు యూఎస్ఎఫ్డిఏ నుంచి మొత్తం 230 అండా ఆమోదాలు (210 తుది, 20 తాత్కాలిక) లభించాయి, ఇది సంస్థ యొక్క మన్నికైన ఫార్మా సామర్థ్యాన్ని మరింత బలపరుస్తోంది.

### ఎడెల్వైస్ లైఫ్తో 99.29% అత్యధిక క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో

ఎడెల్వైస్ లైఫ్ ఇన్సూరెన్స్ తన చరిత్రలోనే అత్యధికమైన 99.29% క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియోను నమోదు చేసింది. మరణ క్లెయిమ్లలో ఎంతశాతం చెల్లించబడిందో తెలియజేసే ఈ సూచిక సంస్థ విశ్వసనీయతను ప్రతిబింబిస్తుంది. సంస్థ ఎండీ & సీఈఓ సుమిత్ రాయ్ పేర్కొంటూ, కుటుంబాలకు అత్యవసర సమయంలో సహాయపడడం తమ నిజమైన బాధ్యతేనని, గత మూడేళ్లుగా 99% కంటే ఎక్కువ రేషియోను నిలబెట్టుకోవడం వారి నిరంతర ప్రక్రియాభివృద్ధి ఫలితమని అన్నారు. గత ఐయిదేళ్లలో సంస్థ ఆధునిక డేటా మోడల్ల వినియోగం, అండర్రైటింగ్ మరియు బ్యాక్ఎండ్ వ్యవస్థల మెరుగుదల, సానుభూతితో కూడిన కస్టమర్ సేవ, స్పష్టమైన కమ్యూనికేషన్ వంటి చర్యలతో క్లెయిమ్ ప్రక్రియను వేగవంతం చేసి, కుటుంబాలకు నిరాటంకమైన మరియు వేగవంతమైన సెటిల్మెంట్ అనుభవాన్ని అందిస్తోంది.

### ఫైజర్ రిమెగెపాంట్ ఓడీటీ తో వేగవంతమైన మైగ్రేన్ ఉపశమనం

ఫైజర్ భారత మార్కెట్లో రిమెగెపాంట్ 75 మి.గ్రా ఒరల్లీ డిజింటిగ్రేటింగ్ టాబ్లెట్ (ఓడీటీ) ను ప్రారంభించింది. ట్రిప్టాన్ మందులకు తగిన స్పందన రాని పెద్దల్లో ఆరాతో లేదా ఆరా లేకుండా వచ్చే అక్యూట్ మైగ్రేన్ చికిత్సకు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) దీనిని ఆమోదించింది. నీరు అవసరం లేకుండా తీసుకునే ఈ టాబ్లెట్ 48 గంటల వరకు వేగవంతమైన మరియు దీర్ఘకాలిక నొప్పి ఉపశమనాన్ని అందిస్తుంది, అలాగే ఔషధం అధిక వినియోగంతో వచ్చే తలనొప్పి ప్రమాదం ఉండదు. మైగ్రేన్లో కీలక పాత్ర పోషించే సిజిఆర్పి రిసెప్టర్ను బ్లాక్ చేయడం ద్వారా ఇది తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఫైజర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మీనాక్షి నేవాటియా తెలిపారు, రిమెగెపాంట్ భారత మైగ్రేన్ రోగుల జీవితాల్లో కీలక మార్పులు తీసుకురానుందని, రోజువారీ పనులకు తిరిగి చేరుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని. సంవత్సరానికి సుమారు 213 మిలియన్ల మందిని ప్రభావితం చేసే మైగ్రేన్ సమస్యకు ఇది ఒక సమగ్ర, నూతన పరిష్కారంగా నిలుస్తోంది.

## ఐటీ స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతు..

### మళ్లీ 26 వేల ఎగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత కోలుకున్నాయి. ముఖ్యంగా ఐటీ, పీఎస్యూ బ్యాంక్ స్టాక్స్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 26 వేల మార్కును అందుకుంది.

సెన్సెక్స్ ఉదయం 84,643.78 పాయింట్ల (క్రితం ముగింపు 84,673.02) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. తర్వాత కోలుకున్నాయి. ఈ క్రమంలోనే 85,236.77 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 513.45 పాయింట్ల లాభంతో 85,186.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 142.60 పాయింట్ల నష్టంతో 26052.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.58గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, సన్ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టీఎంపీవీ, మారుతీ సుజుకీ, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.39 డాలర్లు, బంగారం ఔన్సు 4115 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## హెల్తియం మెడ్టెక్ శ్రీ సిటీలో విస్తరణ ఒప్పందం



హెల్తియం మెడ్టెక్, శస్త్రచికిత్స, పోస్టు-శస్త్రచికిత్స, గాయాల అధునాతన చికిత్స, ఆర్థ్రోస్కోపీ మరియు సంక్రమణ నివారణలో ప్రఖ్యాత గ్లోబల్ కంపెనీ, ఆంధ్రప్రదేశ్ ఎకానమిక్ డెవలప్మెంట్ బోర్డుతో ఒప్పందం కుదుర్చుకొని, శ్రీ సిటీ ఇండస్ట్రియల్ పార్క్లో 5 ఎకరాల విస్తీర్ణంలో హెల్తియం మెడ్టెక్ యూనిట్ 2 ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి 150 కోట్లు, రెండు దశలలో పెట్టబడుతుంది. ఇప్పటికే ఉన్న యూనిట్ 2012 నుండి సుట్టర్లు, మేశ్లను తయారుచేస్తూ, మెడ్టెక్ ఉత్పత్తుల కేంద్రమైన శ్రీ సిటీలో కంపెనీ స్థిరమైన స్థానం సంపాదించుకుంది.

ఈ కొత్త యూనిట్ ద్వారా 2027 నాటికి 300 నేరుగా ఉద్యోగాలు, 100 పరోక్ష ఉద్యోగావకాశాలు సృష్టించబడతాయి. పరోక్ష అవకాశాలు సరఫరా చైన్, లాజిస్టిక్స్, సేవలు మరియు అనుబంధ పరిశ్రమల ద్వారా ఏర్పడతాయి. భారతదేశంలో మెడ్టెక్ రంగం 2030 నాటికి 30 బిలియన్ డాలర్ల మార్కెట్ దిశలో ఉంది. ఈ విస్తరణ దేశంలో ఆధునిక ఉత్పత్తి సామర్థ్యం మరియు నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి అవసరాన్ని తీర్చడంలో కీలకంగా ఉంటుంది.

హెల్తియం ఈ విస్తరణ ద్వారా శస్త్రచికిత్స, శస్త్రచికిత్స అనంతర మరియు దీర్ఘకాలిక సంరక్షణ విభాగాలలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ ప్రాజెక్ట్ స్థానిక కార్మిక వృద్ధిని, దీర్ఘకాలిక కెరీర్ అవకాశాలను మరియు పరిశ్రమలో స్థిరమైన ప్రతిష్ఠను బలోపేతం చేస్తుంది. కంపెనీ సిఇఒ అనీష్ బఫ్నా ప్రకారం, ఈ విస్తరణ "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అందించాలన్న హెల్తియం దృక్పథానికి అనుగుణంగా ఉంది.

ఏపీఈడీబీ సిఇఒ మరియు శ్రీ సిటీ వ్యవస్థాపకులు, ఈ విస్తరణ పరిశ్రమా వ్యవస్థను మరింత దృఢం చేస్తుందని, సరఫరా శ్రేణులు, అనుబంధ యూనిట్లను ప్రోత్సహిస్తుందని అన్నారు. స్థానిక నైపుణ్యాలను, పెట్టుబడులను మరియు పరిశ్రమను బలోపేతం చేసే ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క పరిశ్రమ అభివృద్ధి వ్యూహంలో కీలకమైన దశగా ఉంటుంది.

## సెన్సోడైన్ ప్రోనామెల్ భారతదేశంలో ప్రారంభం

హెలియాన్ కంపెనీకి చెందిన ప్రముఖ మౌఖిక సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్, భారతదేశంలో ప్రోనామెల్ పేస్టు ప్రారంభించింది. ఈ పేస్టు దంతాల ఎనామెల్ను బలోపేతం చేసి ఆమ్లం వల్ల కలిగే ధార్మిక నష్టం నుంచి రక్షిస్తుంది. కొత్త ప్రోనామెల్ పరిచయం ద్వారా ఎనామెల్ హానిని నివారించే శాస్త్రీయంగా అధునాతన పరిష్కారం భారత వినియోగదారులకు అందుతుంది.

ఆహారపు ఆమ్లత ఎక్కువైన ఫలాలు, చల్లని పానీయాలు, ఆచారాలు, టీ, కాఫీ వంటి వస్తువుల వాడకంతో ఎనామెల్ దెబ్బతినడం, పునరుద్ధరించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎనామెల్ హానితో దంతాల సున్నితత్వం, పసుపు కలగడం, గాప్పులు రావడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఈ సమస్య గురించి 95% ప్రజలు ప్రమాదంలో ఉన్నా, 8% మాత్రమే తెలుసు.

ప్రోనామెల్ 20 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన ఫలితంగా రూపొందించబడింది. ఇది బ్రష్ సమయంలో ఫ్లోరైడ్ను ఎక్కువగా అందించి, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఎనామెల్లో క్రమపద్ధతిగా జోడించి, ప్రారంభమైన ఆమ్ల నష్టాలను మ-రమ్మతు చేస్తుంది. దీనివల్ల ఎనామెల్ మరింత బలంగా మారి రోజువారీ ఆమ్ల దాడులను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది.




ప్రోనామెల్ రెండు వేరియంట్లలో లభిస్తుంది: డైలీ ప్రొటెక్షన్ మరియు ఫ్రెష్ బ్రెత్, ₹95 (40 గ్రా) మరియు ₹140 (70 గ్రా) ధరలతో. బ్రాండ్ దేశీయ వినియోగదారులకు ఎనామెల్ హాని గురించి అవగాహన కల్పిస్తూ, ప్రతి రోజు మౌఖిక సంరక్షణలో సురక్షిత, శాస్త్రీయ పరిష్కారం అందిస్తోంది.

## హెచ్సెల్టెక్ ఫిజికల్ ఎఐ ఇన్నోవేషన్ ల్యాబ్ ప్రారంభం



హెచ్సెల్టెక్, ఎన్విడియాతో భాగస్వామ్యంగా, కాలిఫోర్నియాలో కొత్త ఫిజికల్ ఎఐ ఇన్నోవేషన్ ల్యాబ్ ప్రారంభించింది. ఈ ల్యాబ్ ఉత్పత్తి, ఆటోమేషన్, రోబోటిక్స్ మరియు రియల్-వర్ల్డ్ అనువర్తనాలలో ఫిజికల్ ఎఐ పరిష్కారాలను అన్వేషించడానికి, తయారుచేయడానికి, మరియు స్కేల్ చేయడానికి సంస్థలకు సహాయం చేస్తుంది.

ఈ సదుపాయం ఎన్విడియా యొక్క సాంకేతిక వేదికలుఓమ్నివర్స్, మెట్రోపోలిస్, ఇసాక్ సిమ్, జెట్సన్, హోలోస్కాన్తో హేచెల్టెక్ యొక్క విజన్ఎక్స్, కైనెటిక్ ఎఐ , ఐఎడ్జ్ఎక్స్, స్మార్ట్ట్విన్ వంటి ఫిజికల్ ఎఐ పరిష్కారాలను సమీకరిస్తుంది. దీని ద్వారా జి2000 సంస్థలు ఫిజికల్ ఎఐని అన్వయించడం, పరీక్షించడం, మరియు ప్రామాణీకరించడం సులభం అవుతుంది.

ఎన్విడియా మరియు హేచెల్టెక్ నాయకుల ప్రకారం, ఫిజికల్ ఎఐతో ఇండస్ట్రియల్ ఆటోమేషన్ విప్లవాత్మకంగా మారనున్నప్పటికీ, డిజిటల్ సిమ్యులేషన్ నుండి వాస్తవ ప్రపంచ అమలుకి మార్గాన్ని సృష్టించడం ఒక ప్రధాన సవాలు. హేచెల్టెక్ ల్యాబ్ ద్వారా సంస్థలు సంక్లిష్ట స్వయంచాలక వ్యవస్థలను రూపొందించి, పరీక్షించి, పరిశీలించవచ్చు.

హేచెల్టెక్ ఫిజికల్ ఎఐ పరిష్కారాలు రోబోటిక్స్, స్వతంత్ర వ్యవస్థలు, ఇంటెలిజెంట్ ఎడ్జ్ సాంకేతికతలను కలిపి ఎఐ, సిమ్యులేషన్ మరియు డిజిటల్ ట్విన్స్ తో సమీకరిస్తాయి. దీని ద్వారా సంస్థలు ఉత్పాదకత, స్థిరత్వం, మరియు వాస్తవ ప్రపంచ పరిస్థితుల్లో ప్రతిభావంతమైన ఫలితాలను సాధించగలుగుతాయి.

## తెలంగాణ, ఏపీలో అక్రమ దోమల మందుల ముప్పు హెచ్చరిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అక్రమ దోమల నివారణ అగరబత్తులవాడకం పెరగడం ఒక దాగి ఉన్న ప్రజా ఆరోగ్య సంక్షోభంగా మారింది. దక్షిణ భారతదేశంలో ఈ అక్రమ ఉత్పత్తులకు ఈ రెండు రాష్ట్రాలే అతిపెద్ద మార్కెట్గా మారాయి. చట్టబద్ధమైన దోమల నివారణ ఉత్పత్తులను అందించే కంపెనీలు, అలాగే హోమ్ ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ వంటి సంస్థలు ఈ ఆమోదం లేని అగరబత్తుల వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాల గురించి ప్రజలను, అధికారులను చురుగ్గా హెచ్చరిస్తున్నాయి. భారతదేశంలో అక్రమ అగరబత్తుల మార్కెట్ విలువ $1,800 కోట్ల రూపాయలకు పైగా ఉందని అంచనా వేయగా, ఇందులో దక్షిణ భారతదేశం వాటా $370 కోట్ల రూపాయలు. కేవలం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండే దాదాపు $100 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది, ఇది ఈ అసురక్షిత మరియు చట్టవిరుద్ధ ఉత్పత్తుల యొక్క అతిపెద్ద కేంద్రంగా ఈ ప్రాంతాన్ని మారుస్తుంది.

ఈ చట్టవిరుద్ధ అగరబత్తులను తరచుగా "మూలికా" లేదా "సహజ" ఉత్పత్తులుగా ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అయితే, వీటిలో ఆమోదం లేని రసాయనాలు ఉంటున్నాయి. ఈ రసాయనాలకు ఎక్కువ కాలం గురికావడం వల్ల ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు అంతకుముందే ఆరోగ్య సమస్యలు ఉన్న వ్యక్తులలో శ్వాసకోశ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ అక్రమ ఉత్పత్తులను స్థానిక దుకాణాలు, సాధారణ షాపులు, మరియు కొన్నిసార్లు ఫార్మసీలలో కూడా $10 నుండి $15 రూపాయలకే అమ్ముతున్నారు. ఈ చవకైన ఉత్పత్తులు ఇంటికి తెస్తున్న ప్రమాదం గురించి ప్రజలకు ఎటువంటి అవగాహన ఉండటం లేదు. డాక్టర్ ముఖేష్ సంక్లేచా వంటి వైద్యులు కూడా పొగ ఆధారిత మరియు నియంత్రణ లేని అగరబత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, వాటిలో చట్టవిరుద్ధంగా దిగుమతి చేసుకున్న రసాయనాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో దోమల నివారణ ఉత్పత్తులలో ఉపయోగించే రసాయనాలను ఆమోదించే అధికారం కేంద్ర క్రిమిసంహారక మండలి & నమోదు కమిటీ (సిఐబి&ఆర్సి) కి ఉంది. ఏదైనా క్రిమిసంహారక మందును తయారు చేయాలన్నా, దిగుమతి చేయాలన్నా లేదా అమ్మాలన్నా, అది తప్పనిసరిగా సిఐబి&ఆర్సి నుండి రిజిస్టర్ అయి ఉండాలి. ప్రభుత్వం ఆమోదించిన దోమల నివారణ ఉత్పత్తుల ప్యాకేజింగ్పై సిఐఆర్ (సెంట్రల్ ఇన్సెక్టిసైడ్ రిజిస్ట్రేషన్) సంఖ్య తప్పనిసరిగా ముద్రించి ఉంటుంది, ఇది ఉత్పత్తి యొక్క ప్రామాణికత మరియు భద్రతకు హామీ ఇస్తుంది. ఈ అక్రమ దోమల అగరబత్తులకు సిఐబి&ఆర్సి నుండి ఎటువంటి ఆమోదం ఉండదు. ఇవి తప్పనిసరిగా నిర్వహించాల్సిన మూడేళ్ల భద్రతా పరీక్షా ప్రక్రియను దాటవేస్తాయి, రిజిస్ట్రేషన్ సంఖ్యలను ప్రదర్శించవు మరియు నాణ్యత లేదా భద్రతకు ఎటువంటి బాధ్యత వహించని తెలియని ఆపరేటర్లచే తరచుగా తయారు చేయబడతాయి.

హోమ్ ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ ఈ అక్రమ ఉత్పత్తులపై చురుకుగా పోరాడుతోంది. 2018 నుండి 2024 మధ్య కాలంలో, హికా దేశవ్యాప్తంగా ఈ ప్రమాదకరమైన ఉత్పత్తులను తయారుచేసేవారు, టోకు వ్యాపారులు మరియు అమ్మకందారులపై 100కు పైగా దాడులకు మద్దతు ఇచ్చింది. హికా గౌరవ కార్యదర్శి జయంత్ దేశ్పాండే మాట్లాడుతూ, మలేరియా మరియు డెంగ్యూ వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల ముప్పు పెరుగుతున్నందున, నివారణ అత్యవసరం. అయితే, "స్లీప్వెల్, ఐటెక్స్, హంటింగ్ టైగర్, సుబనిద్ర" వంటి తప్పుడు పేర్లతో విక్రయించబడుతున్న ఈ అక్రమ అగరబత్తుల వాడకం ముఖ్యంగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లో పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది.

## పూణేలోని స్మార్ట్వర్క్స్ నుండి వోల్టర్స్ క్లూవర్ పెద్ద స్థలాన్ని లీజుకు తీసుకుంది

స్మార్ట్వర్క్స్ కోవర్కింగ్ స్పేసెస్ ఇండియా లో అత్యంత పెద్ద మేనేజ్డ్ ఆఫీస్ ప్లాట్ఫారమ్, వోల్టర్స్ క్లూవర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు ది1.66 లక్ష చదరపు అడుగుల కార్యాలయ స్థలం అద్దెకు ఇచ్చింది. కార్యాలయం పూణె, కల్యాణి నగర్ లోని మరిసాఫ్ట్ క్యాంపస్ లో ఉంది, ఇది వ్యాపార మరియు సామాజిక మౌలిక సదు-పాయాలతో బలమైన కేవలం కలిసిన వాణిజ్య ప్రాంతంలో ఉంది.స్మార్ట్వర్క్స్ క్యాంపస్లో సహకార ప్రాంతాలు, సమావేశ గదులు, వినోదం, సౌకర్యాల దుకాణం, వెల్నెస్ సౌకర్యాలు, టెక్-ఎనేబుల్డ్ వర్క్ప్లేస్ మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ పెద్ద ఫార్మాట్ క్యాంపస్లు సంస్థలకు అనేక నగరాలలో విస్తరించడానికి, కార్యాలయాలను ఏకీకృతం చేసుకోవడానికి, మరియు అనుభవ-నిర్వహిత వాతావరణాన్ని అందించడానికి అనుకూలంగా ఉంటాయి.స్మార్ట్వర్క్స్ వ్యవస్థలో పెద్ద సంస్థల కస్టమర్లకు ప్రాధాన్యం ఉంది. మూడేళ్లలో 1,000ం సీట్లు కలిగిన పెద్ద కస్టమర్ కోహార్ట్ మొత్తం అద్దె ఆదాయంలో 12% నుంచి 35% కు పెరిగింది. ఈ విధంగా స్మార్ట్వర్క్స్ మల్టీ-సిటీ విస్తరణ మరియు అనుభవ-నిర్వహిత క్యాంపస్ల ద్వారా సంస్థల అభివృద్ధికి మద్దతు ఇస్తోంది.

తాజా ఆర్థిక ఫలితాల్లో, స్మార్ట్వర్క్స్ ఆర్థిక సంవత్సరం 26 త్రైమాసికం 2 లో ₹4,248 మిలియన్ ఆదాయం నమోదు చేసింది, సాధారణ ఇబిఐటిడిఎ 46% పెరుగుదలతో 16.4% మర్జిన్ సాధించింది. కంపెనీ నెట్-డెబ్ నెగటివ్ గా మారింది, ₹614 మిలియన్ ఆపరేటింగ్ క్యాష్ ఫ్లో తో. ఇవి స్మార్ట్వర్క్స్ మేనేజ్డ్ క్యాంపస్ మోడల్ భారతదేశం లోని ప్రధాన కార్యాలయ మార్కెట్లలో బలంగా కొనసాగుతోందని సూచిస్తున్నాయి.సుమారుగా 14 నగరాల్లో ది12.7 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన స్మార్ట్వర్క్స్, జిసిసి, ఫోర్బ్స్ 2000 కంపెనీలు, బహుళజాతీయ సంస్థలు మరియు భారతీయ వ్యాపార సంస్థలతో విభిన్న కస్టమర్ బేస్ కలిగిన సంస్థ.




### ఇన్ఫిబీమ్కు ఆఫ్లైన్ పేమెంట్ అగ్రిగేటర్ అనుమతి

ఇన్ఫిబీమ్ అవెన్యూస్ సంస్థకు భారత రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆఫ్లైన్ పేమెంట్ అగ్రిగేటర్ లైసెన్స్ లభించడంతో, సీసీ అవెన్యూ బ్రాండ్ ద్వారా ఆన్లైన్తో పాటు పాయింట్ ఆఫ్ సేల్ (పి.ఓ.ఎస్.) పరికరాల ద్వారా ఆఫ్లైన్ చెల్లింపుల సేవలను కూడా దేశవ్యాప్తంగా వ్యాపారులకు అందించే అవకాశాలు విస్తరించాయి. ఈ అనుమతితో కంపెనీకి నాల్గవ ఆర్బీఐ లైసెన్స్ లభించగా, ఇంతకు ముందు పేమెంట్ అగ్రిగేటర్-ఆన్లైన్, ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్స్ట్రుమెంట్స్, భారత్ బిల్ పే ఆపరేటింగ్ యూనిట్ లైసెన్స్లు పొందింది. %ూూ% వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంతో, కంపెనీ సీసీ అవెన్యూ సౌండ్బాక్స్ మాక్స్ వంటి బహుళ చెల్లింపు విధానాలను స్వీకరించే %ూూ% పరికరాల వినియోగాన్ని విస్తరించింది. దేశంలో పి.ఓ.ఎస్. టెర్మినల్స్ సంఖ్య 2024-25లో 11 మిలియన్లకు పెరిగిన నేపథ్యంలో, రాబోయే దశాబ్దంలో ఈ మార్కెట్ భారీ వృద్ధిని సాధిస్తుందని అంచనాలు సూచిస్తున్నాయి. తాజా లైసెన్స్ కంపెనీని భారత డిజిటల్-ఆఫ్లైన్ చెల్లింపుల రంగంలో మరింత బలమైన స్థానానికి తీసుకెళ్తోంది.

### స్టోన్క్రాఫ్ట్ తెలంగాణలో రూ.1100 కోట్లు లక్ష్యంగా టెంపుల్టౌన్



స్టోన్క్రాఫ్ట్ గ్రూప్ తెలంగాణలో యాదగిరిగుట్ట వద్ద 110 ఎకరాల్లో "టెంపుల్ టౌన్" పేరుతో సమగ్ర టౌన్షిప్ను ప్రకటించింది. ప్రాంతీయ ఆధ్యాత్మిక-సాంస్కృతిక వారసత్వాన్ని ఆధునిక జీవనశైలితో మేళవించే ఈ ప్రాజెక్టు మొత్తం రూ.1100 కోట్ల ఆదాయ అవకాశాన్ని కలిగి ఉంది. ఇందులో 90 ఎకరాల ప్రీమియం నివాస ప్లాట్లు రూ.500 కోట్లు, 20 ఎకరాల సీనియర్ లివింగ్ ఎన్క్లేవ్లో 333 స్వతంత్ర గృహాలు రూ.600 కోట్లు ఆదాయాన్ని అందించనున్నాయి. ప్రముఖ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఉండటం ఈ టౌన్షిప్కు ప్రత్యేక శోభను ఇస్తోంది. యాదగిరిగుట్ట పునర్వికాసంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక-సాంస్కృతిక కేంద్రంగా ఎదుగుతుండగా, ఆధునిక నివాసాభివృద్ధికి కూడా ప్రధాన గమ్యస్థానంగా మారుతోంది. గేటెడ్, పచ్చదనంతో కూడిన, స్వయం సమృద్ధ టౌన్షిప్గా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టులో వెడల్పైన కాంక్రీట్ రహదారులు, టెర్రాకోటా పాదచార మార్గాలు, భూగర్భ విద్యుత్-నీరు-డ్రైనేజి వ్యవస్థలు, ప్రశాంతతను ప్రతిబింబించే దేవాలయాలు, ల్యాండ్స్కేప్ జోన్లు, వెల్నెస్ క్లబ్హౌస్ వంటి సదుపాయాలు ఉంటాయి. రాబోయే హైదరాబాద్ ఎంఎంటిఎస్ విస్తరణతో కనెక్టివిటీ మరింత మెరుగై, ఇది ప్రధాన నివాస కేంద్రంగా ఎదగనుంది. ప్రస్తుతం స్టోన్క్రాఫ్ట్ గ్రూప్ హైదరాబాద్లో 335 ఎకరాల్లో 14.5 మిలియన్ చదరపు అడుగులపైనే సస్టైనబుల్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది, వీటిలో షంషాబాద్, ఇంద్రేశం, యాదగిరిగుట్ట వంటి ప్రాంతాల్లోని వుడ్స్ మరియు టౌన్షిప్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి.

### ఐస్ మేక్లో ఎం. శ్రీనివాస్ రెడ్డి కొత్త సీఈఓ

ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ లిమిటెడ్ సంస్థ నవంబర్ 14, 2025 నుండి ఎం. శ్రీనివాస్ రెడ్డిని సీఈఓగా నియమించింది. మూడు దశాబ్దాలపాటు పరిశ్రమలో కీలక నాయకత్వాన్ని ప్రదర్శించిన ఆయన ఇంజనీరింగ్, ఎంబీయే ధారకుడు కాగా, లండన్ బిజినెస్ స్కూల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ పూర్తి చేశారు. బ్లూ స్టార్లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ - కార్పొరేట్ స్ట్రాటెజీ & బిజినెస్ డెవలప్మెంట్గా పనిచేసిన ఆయన వ్యాపార విస్తరణ, లాభదాయకత పెంపు, మార్పు కార్యక్రమాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఐస్ మేక్లో సంస్థ తదుపరి వృద్ధి దశను వేగవంతం చేయడం, వినియోగదారుల విలువను పెంపొందించడం, వ్యూహాత్మక విస్తరణను నడిపించడం ఆయన ప్రధాన బాధ్యత. సీఎండీ చంద్రకాంత్ పటేల్ పేర్కొంటూ, రెడ్డిరావడం సంస్థ నాయకత్వానికి గొప్ప శక్తినిస్తుందని తెలిపారు. రెడ్డి తన స్పందనలో, సస్టైనబుల్ మరియు ఎనర్జీ-ఎఫిషెంట్ రిఫ్రిజరేషన్ పరిష్కారాలలో నాయకుడిగా ఐస్ మేక్ను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

### ఎఫార్మర్కన్ వ్యవసాయకారుల శక్తి పర్యావరణ రక్షణ




యుపిఎల్ సంస్థ సి.ఓ.పి.30 పూర్వప్రచారంగా ఎఫార్మర్కన్ అనే గ్లోబల్ ప్రచారాన్ని ప్రారంభించింది, ఇది రైతులను పర్యావరణ రక్షణ నాయకులుగా గుర్తిస్తూ, ప్రపంచ నాయకులను రైతుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతోంది. 140 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహించే యుపిఎల్, చిన్న మరియు పెద్ద రైతులను పర్యావరణ అనుకూల వ్యవసాయ పరిష్కారాలతో సామర్థ్యం పెంచుతుంది. ఈ ప్రచారం ద్వారా గ్రీన్హౌస్ వాయు తగ్గింపు, నీటి సంరక్షణ, మట్టి ఆరోగ్యం, జీవ వైవిధ్యం పరిరక్షణ వంటి రంగాలలో రైతుల పాత్రను చూపిస్తూ, వారికి నాలుగు క్షేత్రాలుమోసగింపు, రక్షణ, సరఫరా, ప్రమోషన్పద్ధతులను సూచిస్తోంది. బ్రెజిల్లో సి.ఓ.పి.30 సమయంలో ప్రచారం హై-ఇంపాక్ట్ బహిరంగ ప్రచారాలు, డిజిటల్ కథనాలు, వీడియోలు, ఎకో-స్నేహపూర్వక వస్తువులతో విస్తరించబడుతుంది. యుపిఎల్ బ్లూ జోన్ మరియు అగ్రిజోన్లో పాల్గొని పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, చర్చలు, నైపుణ్య శిక్షణల ద్వారా రైతుల పాత్రను మరింత బలపరుస్తుంది. ఈ ప్రచారం ద్వారా యుపిఎల్ ప్రపంచవ్యాప్తంగా రైతులను పర్యావరణ హీరోలుగా గుర్తిస్తూ, వారి సాధనల ద్వారా ఆరోగ్యకరమైన భూమిని కాపాడే ప్రయత్నాన్ని ప్రేరేపిస్తోంది.

### సామ్సంగ్ టీవీ ప్లస్ కొత్త కంటెంట్ ఒప్పందం




సామ్సంగ్ టీవీ ప్లస్, భారతదేశంలో ప్రముఖ ఫ్రీ యాడ్-ఆధారిత స్ట్రీమింగ్ సేవ, ప్రపంచ ప్రసిద్ధ క్రియేటర్లతో ప్రత్యేక భాగస్వామ్యం ప్రకటించింది. ఇందులో నాసా మాజీ ఇంజనీర్ మరియు ఇన్నోవేటర్ మార్క్ రోబర్ కు ప్రత్యేక వేగంగా ఛానల్ ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ అవుతుంది. మొత్తం ఆరు చానళ్లతో ప్రారంభమయ్యే ఈ లైనప్లో మిచెల్ ఖేర్, ఎపిక్ గార్డెనింగ్ టీవీ, ది ట్రై గైస్, బ్రేవ్ విర్డర్నెస్, ది సారీ గర్ల్స్ టీవీ వంటి ప్రసిద్ధ చానళ్లు ఉన్నాయి. 1,60కి పైగా చానళ్లను 1,40,00,000కంటే ఎక్కువ సామ్సంగ్ స్మార్ట్ టీవీ యాజమాన్యంలో అందుబాటులోకి తెచ్చిన ఈ భాగస్వామ్యం, సాంకేతికత, సృజనాత్మకత, విజ్ఞానాన్ని ప్రేక్షకులకు చేరుస్తూ, ఇంటి పెద్ద తెరపై వినోదాన్ని కొత్త దిశలోకి మలిచే ప్రయత్నంగా ఉంది.

### పొగాకు ఒప్పందం మారకంగా ఆరోగ్యం వాంతాలు




ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క పొగాకు నియంత్రణ ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ (ఎఫ్సిటిసి) 20 ఏళ్ళ చరిత్రలో లక్షలాది ప్రాణాలను రక్షించే సామర్థ్యం ఉన్నప్పటికీ, ఆధునిక హాని-తగ్గింపు సాంకేతికతలను ముట్టడించలేకపోయింది. భారతదేశంలో ప్రతి సంవత్సరం 13.5 లక్షల మంది పొగాకు కారణంగా మరణించగా, జీడీపీలో 1 శాతం పైగా ఆర్థిక నష్టం వస్తోంది. ఇటీవల టాక్స్పేయర్స్ ప్రొటెక్షన్ అలయన్స్ (టిపిఎ) నిర్వహించిన వెబ్నార్లో, ఎఫ్సిటిసి రూపకర్త డాక్టర్ డెరెక్ యాచ్ మరియు హాని-తగ్గింపు వాది మార్టిన్ కల్లిప్, ఒప్పందాన్ని ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సురక్షిత నికోటిన్ ప్రత్యామ్నాయాలను పరిగణనలోకి తీసుకుని తక్షణమే నవీకరించాలని పిలుపునిచ్చారు. సిఓపి11 ప్రతినిధులకు వ్యూహాలు సూచిస్తూ, హాని-తగ్గింపు, పారదర్శకత, వినియోగదారుల ఎంపికను ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఎఫ్సిటిసి మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న నిషేధ-కేంద్రిత విధానాలు, కొత్త ఆవిష్కరణలను నిరాకరించడం వల్ల ఒప్పంద లక్ష్యాల నుండి దూరమయ్యాయి. ఈ చర్చ ప్రజా ఆరోగ్య విధానాల్లో ఆధునిక విజ్ఞానం మరియు వినియోగదారుల భద్రతకు పునర్వ్యాఖ్యానం అవసరమని హైలైట్ చేసింది.ఈ కార్యక్రమం ఆ ఒప్పందం యొక్క 20 ఏళ్ల చరిత్రను మరియు దాని ప్రస్తుత దిశను పరిశోధించింది. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం రేటును తగ్గించడానికి ఒక విప్లవాత్మక ఫ్రేమ్వర్క్గా ఉన్న ఎఫ్సీటీసీ, లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలిగే శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతులకు అనుగుణంగా మారడంలో విఫలమైందని ఇద్దరు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు.



"నిజమైన జ్ఞానులు బ్రతుకుతున్న వారి కోసం గాని, గతించిన వారి కోసం గాని దుఃఖించరు." శ్రీకృష్ణుడు



"ప్రతివాళ్లూ ఎప్పుడో ఒకప్పుడు వైఫల్యాన్ని ఎదుర్కొని తీరాలి." రతన్ టాటా



"తెలుగు వారి సంస్కృతిని, వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి." దాశరథి కృష్ణమాచార్య

# ట్రిబ్యునల్స్ పెండింగ్ కేసులపై ప్రభుత్వానికీ బాధ్యత

● ట్రిబ్యునల్స్ చట్టంపై సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ●కీలక నిబంధనల కొట్టివేత
● సవరణల తో కేంద్రం కొత్త నిబంధనలు రూపొందించిందని వెల్లడి

న్యూఢిల్లీ : ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021లోని పలు కీలక నిబంధనలను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇవన్నీ ట్రిబ్యునళ్లలో సభ్యుల నియామకాలు, పదవీకాలాలు, పదవీ నిబంధనలతో ముడిపడిన నిబంధనలు కావడం గమనార్హం. ఆయా రూల్స్‌లో స్వల్ప మార్పులతో కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్‌ను తీసుకొచ్చినందున, పాత రూల్స్‌ను కొట్టివేశామని దేశ సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తీర్పు ఇచ్చింది. తాము కొట్టివేసిన 'ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021'లోని నిబంధనలు అధికారాల విభజన సూత్రాలకు, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు విఘాతం కలిగించేలా ఉన్నాయని బెంచ్ వ్యాఖ్యానించింది. అలాంటి రూల్స్‌ను ట్రిబ్యునల్స్ చట్టంలో తిరిగి చేర్చకూడదని పేర్కొంది.

**ట్రిబ్యునల్స్‌లోని పెండింగ్ కేసులపై కీలక వ్యాఖ్య :** "వివిధ ట్రిబ్యునల్స్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం బాధ్యత కేవలం న్యాయవ్యవస్థదే కాదు. ఈ బాధ్యతను ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా పంచుకోవాల్సిన అవసరం ఉంది. ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టంలోని పలు నిబంధనలను గతంలో పలు తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో శాసనబద్ధ మార్గంలో ఆయా నిబంధనల్లో పార్లమెంటు మార్పులు,చేర్పులు చేసింది. సుప్రీంకోర్టు కొట్టివేసిన పాత నిబంధనల్లో మార్పులు చేసి, కొత్త నిబంధనలను కేంద్ర సర్కారు అమల్లోకి తీసుకొచ్చింది. ఆ రెండింటిని పోల్చి చూశాకే, ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021లో ఉన్న ఆచరణ యోగ్యం కాని, రాజ్యాంగబద్ధంకాని పాత నిబంధనలను ఇప్పుడు కొట్టివేశాం" అని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు.

**ఆ ట్రిబ్యునళ్లలో పదవీ కాలాలపై కొత్త ఆదేశాలు :** ఆదాయపు పన్ను అప్పీళ్ల ట్రిబ్యునల్ (ఐటీఏటీ), కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్ అప్పీళ్ల ట్రిబ్యునల్ (సీఈఎస్టీఏటీ)లలో ఉన్న సభ్యులు 62 ఏళ్ల వరకు కొనసాగొచ్చని గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పునరుద్ధరించింది. అయితే ఆయా ట్రిబ్యునళ్ల ఛైర్పర్సన్లు లేదా అధ్యక్షులు 65 ఏళ్లు నిండే వరకు పదవుల్లో కంటిన్యూ కావచ్చని తెలిపింది. ఈ తీర్పుతో ముడిపడిన పూర్తి వివరాలు అధికారికంగా విడుదల కావాల్సి ఉంది.

**తీర్పు నేపథ్యం ఇదీ :** ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టం-2021 ద్వారా పలు అప్పీళ్ల ట్రిబ్యునళ్లను రద్దు చేశారు. దీంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ అప్పీళ్ల ట్రిబ్యునల్ వంటివి రద్దయ్యాయి. ఆ చట్టం ద్వారా ట్రిబ్యునల్స్ నిర్వహణ విధానాలు, నియామకాలు, పదవీ కాలాలు వంటి అంశాలకు సంబంధించిన నిబంధనలను సవరించారు. అయితే ఈ చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ నిర్వహించిన దేశ సర్వోన్నత న్యాయస్థానం, తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు నవంబరు 11న ప్రకటించింది. ట్రిబ్యునల్స్ సంస్కరణల చట్టంలోని పలు నిబంధనలను గతంలో పలు తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో శాసనబద్ధ మార్గంలో ఆయా నిబంధనల్లో పార్లమెంటు మార్పులు,చేర్పులు చేసింది.ఈ అంశంపై తాజాగా బుధవారం తీర్పును వెలువరించింది.




**గిరిజన శ్మశాన వాటిక కబ్జా కేసు:** బంగాల్ సర్కారుకు సుప్రీం నోటీసులు

బంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. శతాబ్దాల చరిత్ర కలిగిన తమ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు ఓ ప్రైవేటు కంపెనీ యత్నిస్తోందంటూ ఈస్ట్ మెదినీపూర్కు చెందిన అత్యంత నిరుపేద గిరిజన వర్గం ప్రజలు దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారి పిటిషన్ను విచారించిన సుప్రీంకోర్టు, దీనిపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని రాష్ట్ర సర్కారుకు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషనర్లకు ఉపశమనం ఇచ్చేందుకు నిరాకరిస్తూ ఈ ఏడాది జులై 17న కలకత్తా హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈమేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది.

## 21వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల

చేసిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ : ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. తమిళనాడులోని కోయంబత్తూర్లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి.'వాతావరణ మార్పులు,నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. రాబోవు సంవత్సరాల్లో భారత వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు.అంతకుముందు తమిళనాడులోని కోయంబత్తూర్లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు.

# జేడీయూ శాసనసభాపక్ష నేతగా నితీశ్

● బీజేపీ ఫ్లోర్ లీడర్గా సామ్రాట్ చౌదరీ ● బీజేపీ ఉప శాసనసభాపక్ష నేతగా విజయ్‌కుమార్ సిన్హా ఎన్నిక



పట్నా : జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ను బిహార్ శాసనసభాపక్షనేతగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు మంత్రి శ్రవణ్ తెలిపారు. మరోవైపు బీజేపీ శాసనసభాపక్షనేతగా మాజీ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరీ ఎన్నికయ్యారు. మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా ఉపశాసనసభాపక్షనేతగా ఎంపికయ్యారు. వీరిని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ఉత్తర్ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య తెలిపారు."బిహార్లో ఎన్డీఏ చారిత్రక విజయం సాధించింది. బిహార్ ప్రజలు ఎన్డీఏపై నమ్మకాన్ని పెట్టుకున్నారు. నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి మోదీ సహా ప్రముఖులు హాజరవుతారు. ఇది చాలా అద్భుతమైన విజయం, ఇంకా బాధ్యత కూడా పెరుగుతుంది. ఓట్ చోరీ పేరుతో మాట్లాడి బిహార్లో వారి పార్టీ అంతమైంది. త్వరలోనే బంగాల్, అసోం, తమిళనాడులో కూడా కనమరుగవుతుంది." అని

**కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ అన్నారు :** అనంతరం కూటమిలోని పార్టీల నుంచి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఆయనను నాయకుడిగా ఎన్నుకోనున్నారు. నీతీశ్ కుమార్ సాయంత్రం గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ను కలిసి కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలని అభ్యర్థిస్తారని జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా తెలిపారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయేలోని అన్ని పార్టీల మద్దతు లేఖను కూడా నీతీశ్ కుమార్ గవర్నర్కు సమర్పిస్తారని చెప్పారు. గురువారం పట్నాలోని గాంధీ మైదాన్లో 10వ సారి బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నీతీశ్తో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరుకానున్నారు. 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్లో నీతీశ్ నేతృత్వంలోని ఎన్డీయే 202 సీట్లను కైవసం చేసుకుంది.అంతకుముందు స్పీకర్ పదవితో సహా కీలక మంత్రి పదవుల కేటాయింపుపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. స్పీకర్ పదవి కోసం ఇరుపార్టీలు గట్టిగా పట్టుబట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. బీజేపీ ఏ పరిస్థితుల్లోనూ ఆ పదవిని దక్కించుకోవాలని నిశ్చయించుకున్నట్లు సమాచారం. గత అసెంబ్లీలో బీజేపీకి చెందిన నంద్కిశోర్ యాదవ్ స్పీకర్గా ఉన్నారు. జేడీయూ పార్టీకి చెందిన నరేంద్ర నారాయణ్ యాదవ్ డిప్యూటీ స్పీకర్గా వ్యవహరించారు. దీంతో మరోసారి స్పీకర్ పదవిని దక్కించుకోవాలని బీజేపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే, మంత్రివర్గ కూర్పుపై భాగస్వామ్య పక్షాల మధ్య ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి ఫార్ములాకు ఎన్డీయేలోని పార్టీలు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ (89), జేడీయూలకు (85) భారీగా సీట్లు రావడంతో ప్రతి ఆరుగురు ఎమ్మెల్యేలకు ఓ మంత్రి పదవి కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం బీజేపీకి 15 లేదా 16, జేడీయూకు 14, ఎల్జేపీ (రామ్విలాస్) పార్టీకి మూడు, ఆర్ఎల్ఎం, హెచ్ఏఎంలకు ఒక్కోటి చొప్పున మంత్రిపదవులు లభించే అవకాశం ఉంది. కాగా, ఉప ముఖ్యమంత్రులు ఎందరు, ఎవరెవరికీ ఇస్తారనే విషయంపై ప్రస్తుతానికి ఎటువంటి సమాచారం లేదు.

# ఎనిమిది యుద్ధాలను ఆపా

● భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని అడ్డుకున్నది నేనే
● ట్రంప్ మళ్లీ పాత పాట



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. తాను అధ్యక్షుడిగా మొత్తం ఎనిమిది యుద్ధాలను ఆపానని, అందులో భారత్- పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కూడా ఉన్నాయని చెప్పారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్తో వైట్ హౌస్లో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.ట్రంప్ మాట్లాడుతూ, "ఈ ఆఫీస్తో మేము చాలా మంచిపనులు చేశాం. నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను. ఇంకొకటి మాత్రమే మిగిలింది. అది కూడా పుతిన్తో. పుతిన్ నుంచి ఇంత ఆలస్యం అవుతుందని అనుకోలేదు. ఇండియా- పాకిస్థాన్ యుద్ధాన్ని కూడా మేమే ఆపాం. చాలా దేశాల నేతలు ఇక్కడకే వచ్చి శాంతి ఒప్పందాలు కుదుర్చుకున్నారు" అని అన్నారు.ట్రంప్ గతంలో కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. భారత్- పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు తాను జోక్యం చేసుకుని, వాణిజ్య సుంకాలను ఒత్తిడిగా ఉపయోగించానని తెలిపారు. కేవలం 24 గంటల్లో పరిస్థితిని సద్దుమణిగేలా చేశాను ఆయన పలుమార్లు చెప్పారు. అయితే ఆ వ్యాఖ్యలను భారత్ ఇప్పటికే పలు సందర్భాల్లో ఖండించింది. ఈసారి కూడా ట్రంప్ తన వ్యాఖ్యల్లో, భారత్ పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్లో భాగంగా పాక్ ఉగ్రశిక్షణ శిబిరాలపై చేసిన కచ్చితమైన దాడుల తర్వాత పరిస్థితి గట్టి ప్రమాద స్థాయికి చేరినా, తానే జోక్యం చేసుకుని యుద్ధం నివారించానని పేర్కొన్నారు.89 ఏళ్ల కింగ్ సల్మాన్ తరపున దాదాపు అన్ని ముఖ్య నిర్ణయాలను తీసుకుంటున్న 39 ఏళ్ల మొహమ్మద్ బిన్ సల్మాన్, ప్రస్తుతానికి సౌదీ అగ్ర నాయకుడిగా ఉన్నారు. 2018లో జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి హత్య ఘటన తర్వాత అమెరికా పర్యటనకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత ఇదే ఆయన తొలి వైట్ హౌస్ సందర్శన. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ఆర్థిక, రక్షణ సహకారం, ఇంధన భద్రత, ప్రాదేశిక పరిస్థితులు వంటి అంశాలపై చర్చ జరిగినట్టు వైట్ హౌస్ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా ట్రంప్ మధ్య ఉన్న సాన్నిహిత్యం మళ్లీ స్పష్టమైంది. గతంలో ఈ ఏడాది మేలో ట్రంప్ సౌదీ రాజధాని రియాద్కు చేసిన పర్యటనలో కూడా క్రౌన్ ప్రిన్స్ ఆయనకు భారీ ఆతిథ్యం ఇచ్చారు. యుద్ధ విమానాల ఎస్కార్ట్, గోల్డెన్ స్వోర్డ్స్ గార్డ్ ఆఫ్ హానర్, అరేబియన్ గుర్రాలతో స్వాగతం వంటి విశేషాలు అప్పట్లో చర్చనీయాంశాలయ్యాయి.

**పుతిన్పై ట్రంప్ వ్యాఖ్యలు ఆసక్తికరం :** ట్రంప్ తన వ్యాఖ్యల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురించి కూడా మాట్లాడారు. "పుతిన్తో ఉన్న ఒక సమస్య మాత్రమే మిగిలింది. అది కూడా త్వరగా పరిష్కారమవుతుందని అనుకున్నా. కొంచెం ఆలస్యం అవుతోంది" అంటూ ప్రస్తావించటం విశేషం. రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం విషయాన్ని పరోక్షంగా సూచించినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**భారత ప్రతిస్పందన ఏమిటి?**

ట్రంప్ మాట్లాడినప్పుడల్లా భారత విదేశాంగ శాఖ గతంలో ఇచ్చిన సమాధానాన్ని గుర్తు చేసుకోవాల్సి ఉంటుంది. "భారత్ పాకిస్థాన్ సమస్యలు ద్వైపాక్షికం. ఏ మూడో దేశం జోక్యం అవసరం లేదు" అనేది భారత్ స్థిరమైన ధోరణి. కాబట్టి ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై కూడా అదే స్పందన వచ్చే అవకాశం ఉన్నట్టు ఇప్పుడు నిపుణులు చెబుతున్నారు.

# అమెరికాకు నాటోయేతర అతిపెద్ద మిత్రదేశం సౌదీ

● యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ద్వైపాక్షిక చర్చలు ● అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ : అమెరికాకు నాటోయేతర అతిపెద్ద మిత్రదేశంగా సౌదీ అరేబియాను పరిగణిస్తున్నట్లు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య రక్షణ, వాణిజ్య, భద్రతా సహకారాన్ని పెంపొందిస్తామని వెల్లడించారు. వాషింగ్టన్లోని వైట్ హౌస్లో సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్తో ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. సౌదీకి ఎఫ్-35 యుద్ధ విమానాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమన్నారు. ఎఫ్-35 యుద్ధ విమానాల టెక్నాలజీ సౌదీ నుంచి చైనాకు లీక్ అవుతుందనే అభ్యంతరాలను తన ప్రభుత్వంలోని కొందరు లేవనెత్తినా పట్టించుకోకుండా ఈ డీల్కు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు చెప్పారు. ఈ సమావేశం సందర్భంగా ఎఫ్-35 ఫైటర్ జెట్ల విక్రయ డీల్పై అమెరికా, సౌదీ సంతకాలు చేయడం గమనార్హం. అమెరికా నుంచి దాదాపు 300 యుద్ధ ట్యాంకులనూ సౌదీ కొనబోతోంది. క్యాపిటల్ మార్కెట్లు, అరుదైన ఖనిజ నిక్షేపాల మార్కెట్లు, మనీలాండరింగ్ కట్టడి, ఉగ్రవాద సంస్థలకు ఫైనాన్సింగ్ను అడ్డుకోవడం వంటి అంశాలకు సంబంధించి కూడా అమెరికా-సౌదీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

**కషోగీ హత్య గురించి సల్మాన్కు ఏమీ తెలియదు :** ట్రంప్ 'సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఆదేశంతోనే 2018లో తుర్కియేలోని సౌదీ రాయబార కార్యాలయంలో 'వాషింగ్టన్ పోస్ట్' జర్నలిస్ట్ జమాల్ కషోగీ హత్య జరిగిందనే విషయాన్ని అమెరికా నిఘా వర్గాలు గుర్తించాయి కదా' అని విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ బదులిచ్చారు. ఈ హత్యలో సల్మాన్ పాత్ర ఉందనే ఆరోపణలను అమెరికా ప్రెసిడెంట్ కొట్టిపారేశారు. కషోగీ హత్యను సౌదీ యువరాజుతో ముడిపెట్టడం అత్యంత వివాదాస్పద అంశమన్నారు. సల్మాన్ అంటే గిట్టని వాళ్లే ఇలాంటి ప్రచారం చేస్తున్నట్లు కనిపిస్తోందని అమెరికా ప్రెసిడెంట్ పేర్కొన్నారు. అసలు కషోగీ హత్య గురించి సల్మాన్కు ఏమీ తెలియదని ట్రంప్ కామెంట్ చేశారు. ఆ విషయాన్ని ఇంతటితో ఆపేస్తే బాగుంటుందని, తమ అతిథి సల్మాన్ను ఇబ్బందిపెట్టేలా ఇలాంటి ప్రశ్నలు అడగడం సరికాదన్నారు. ట్రంప్ పక్కనే కూర్చొని ఉన్న సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ దీనిపై స్పందిస్తూ, కషోగీ హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయించినట్లు వెల్లడించారు. అది అత్యంత బాధాకర ఘటన అని, పెద్ద తప్పిదమని పేర్కొన్నారు. అనంతరం ట్రంప్ కలుగజేసుకొని, సౌదీలో మానవ హక్కుల పరిరక్షణ కోసం సల్మాన్ చాలా చర్యలు చేపట్టారని, విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. కాగా, జమాల్ కషోగీ హత్య తర్వాత అమెరికాలో సల్మాన్ పర్యటించడం ఇదే తొలిసారి.

**అబ్రహం అకార్డ్స్‌లో చేరేందుకు మేం రెడీ, కానీ :** ఎంబీఎస్ ఇజ్రాయెల్తో స్నేహ బంధానికి సంబంధించిన అబ్రహం అకార్డ్స్ ఒప్పందాలపై సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఒప్పందాల్లో భాగం కావాలని తమకూ ఉందన్నారు. అయితే ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి 'రెండు దేశాల ఏర్పాటు' పరిష్కారాన్ని కనుగొనాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అబ్రహం అకార్డ్స్ కుదిరేందుకు అనుగుణమైన పరిస్థితులను నెలకొల్పే దిశగా ట్రంప్తో కలిసి పనిచేస్తానని సల్మాన్ తెలిపారు. పశ్చిమాసియాలోని అన్ని దేశాలతో తాము స్నేహ సంబంధాలను కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అమెరికాకు పెట్టుబడుల కేటాయింపును పెంచుతామని ఆయన తెలిపారు. ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చే ఏఐ, అడ్వాన్స్ మెటీరియల్స్, ఇతర రంగాల్లోనూ పెట్టుబడులు పెడతామన్నారు. అమెరికాను తమ దీర్ఘకాలిక భాగస్వామిగా భావిస్తున్నట్లు సల్మాన్ చెప్పారు. భవిష్యత్తును మార్చే టెక్నాలజీలను ఆవిష్కరించే ప్రక్రియలో అమెరికాతో సౌదీ కలిసి పనిచేస్తుందన్నారు. అమెరికాను సంతోష పెట్టేందుకు తాము పెట్టుబడులు పెట్టడం లేదని, సౌదీ ఉజ్వల భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెడుతున్నామని ఆయన తేల్చి చెప్పారు. రాబోయే కొన్నేళ్లలో తాము సౌదీ మార్కెట్ కోసం 50 బిలియన్ డాలర్లు విలువైన సెమీకండక్టర్లను సమకూర్చుకుంటామన్నారు.

***ట్రంప్-సల్మాన్ :*** పెట్టుబడుల సదస్సు వాషింగ్టన్లోని కెనడీ సెంటర్లో బుధవారం సాయంత్రం జరగనున్న పెట్టుబడుల సదస్సులో ట్రంప్, ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ పాల్గొంటారు. ఈ సదస్సులో సౌదీ ఆరామ్కో, చెవ్రాన్, క్లీవ్ల్యాండ్ క్లినిక్, ఫైజర్, క్వాల్కామ్, సేల్స్ ఫోర్స్ కంపెనీల అధిపతులు పాల్గొననున్నారు. ఈ దిగ్గజ కంపెనీలన్నీ సౌదీ ప్రభుత్వంతో ఒప్పందాలపై, ఆ దేశపు పెట్టుబడులపై గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఏడాది మే నెలలో సౌదీలో ట్రంప్ పర్యటించారు. అమెరికాలో పెట్టే పెట్టుబడులను 600 బిలియన్ డాలర్ల నుంచి 1 ట్రిలియన్



డాలర్లకు పెంచుతామని ఆ సందర్భంగా ట్రంప్కు సల్మాన్ హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుకునే వేదికగా 'పెట్టుబడుల సదస్సు' నిలుస్తుందని ఆర్థిక రంగ పరిశీలకులు అంటున్నారు.

**సౌదీపై ట్రంప్కు వ్యక్తిగత ఆసక్తి :** ఇక ట్రంప్కు, ఆయన కుటుంబానికి సౌదీ అరేబియాపై వ్యక్తిగతంగా చాలా ఆసక్తి ఉంది. జెద్దా నగరంలో ట్రంప్ ప్లాజాను నిర్మించబోతున్నారు. ఈ విషయాన్ని ఈ ఏడాది సెప్టెంబరులోనే లండన్కు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ దార్ గ్లోబల్ ప్రకటించింది. దార్ గ్లోబల్, ట్రంప్ ఆర్గనైజేషన్ కలిసి చేపడుతున్న రెండో మెగా ప్రాజెక్టు ఇది. ట్రంప్ ఆర్గనైజేషన్ను డొనాల్డ్ ట్రంప్ కుమారులు నడుపుతున్నారు. గతంలో ఈప్రాజెక్టు గురించి ట్రంప్ను విలేకరులు ప్రశ్నించగా, కుటుంబ వ్యాపారంతో తనకు లింకేం లేదని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం వాషింగ్టన్కు ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ చేరుకున్నారు. సతీమణి మెలానియాతో కలిసి సల్మాన్కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం వైట్ హౌస్ ఈస్ట్ రూంలో బ్లాక్ టై డిన్నర్ను ఏర్పాటు చేశారు. ఇందులో ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్, టెక్ ఎంట్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్, సాకర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో పాల్గొన్నారు.

## ఈసీపై రాహుల్ ఓట్ చోరీ విమర్శలు

● ఇది రాజకీయ అసంతృప్తి
● రాహుల్‌కు 272 మంది ప్రముఖుల లేఖ



న్యూఢిల్లీ: 'ఓటు చోరీ' ప్రచారంలో భాగంగా.. కేంద్ర ఎన్నికల సంఘం )పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఆయన విధానాలను విమర్శిస్తూ.. 272 మంది ప్రముఖులు రాహుల్కు లేఖ రాశారు. ఇది రాజకీయ అసంతృప్తిని వెళ్లగక్కేవిధంగా ఉందని ఆ లేఖల్లో అభివర్ణించారు.భారత ప్రజాస్వామ్యం, దాని పునాది సంస్థలపై దాడి జరుగుతుండటంపై ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. విధానపరమైన ప్రత్యామ్నాయాలను తీసుకురావడానికి బదులుగా.. వారి రాజకీయ వ్యూహాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందంటూ రాహుల్ చేసిన వాదనలను ప్రస్తావించారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసినందుకు, ప్రభుత్వ ఉద్యోగులపై బెదిరింపులకు పాల్పడినందుకు రాహుల్పై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదనే విషయాన్ని గుర్తుచేశారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్పై పదేపదే దాడి చేస్తూ ఓటు చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయంటూ.. నమ్మశక్యం కాని అసభ్యకరమైన వాక్చాతుర్యాన్ని ఉపయోగించారని మండిపడ్డారు.ప్రజాస్వామ్యం, ప్రతిపక్షాల ధ్వంసానికి ఈసీ కుటిల పన్నాగం ఈసీలో కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి వ్యక్తుల వరకు ఎవరినీ వదిలిపెట్టబోనని బెదిరింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను విమర్శించడాన్ని ఖండించారు. ఎస్ఐఆర్ గురించి ఈసీ ఇప్పటికే స్పష్టమైన వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి.. కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఆరోపణలు రాజకీయాలపై అతనికున్న అసంతృప్తిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంగా.

# బంగ్లాదేశ్ నిరసనలకు బైడెన్ ప్రభుత్వం నిధులు

● నా తల్లి ప్రాణాలను కాపాడింది భారత్
● బంగ్లాదేశ్ అల్లర్లపై మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు వాజెద్




న్యూఢిల్లీ : భారత్ ఆశ్రయం కల్పించడం వల్లే తన తల్లి ప్రాణాలతో ఉందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజెద్ అన్నారు. సంక్షోభ సమయంలో సాయం చేసినందుకు ప్రధాని మోదీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. గతేడాది ఢాకాలో జరిగిన అల్లర్లలో నిరసనకారులకు ఆయుధాలను సరఫరా చేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. తన తల్లి హయాంలో అరెస్టు చేసిన వేలాది మంది ఉగ్రవాదులను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం విడిచిపెట్టిందని ఆరోపించారు. అలాగే జో బైటడెన్ ప్రభుత్వం మిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చించారని విమర్శించారు.మానవాళిపై హింసకు పాల్పడ్డారన్న కేసులో మరణ శిక్ష ఎదుర్కొంటున్న షేక్ హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ చేసిన అభ్యర్థనపై ఆమె కుమారుడు సాజిబ్ వాజెద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకంగా జరగని న్యాయ విచారణను పరిగణనలోకి తీసుకోని తన తల్లిని బంగ్లాదేశ్కు భారత్ అప్పగించదని తెలిపారు. బంగ్లా అభ్యర్థనను ఎలా డీల్ చేయాలో భారత్కు తెలుసన్నారు. భారత ప్రజాస్వామ్యం, చట్టబద్ధత పాలనపై తనకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. తన తల్లిపై అక్రమంగా కేసులను నమోదు చేశారని సాజిబ్ వాజెద్ వెల్లడించారు. న్యాయ విచారణలో అక్రమాలు జరిగాయని చెప్పిన ఆయన న్యాయవాదులను పెట్టుకునేందుకు కూడా తన తల్లిని అనుమతించలేదని తెలిపారు. విచారణను త్వరగా ముగించేందుకు పార్లమెంటు అనుమతి లేకుండా చట్టాలను సవరించారని ఆరోపించారు. న్యాయ ప్రక్రియను అనుసరించకుండా శిక్ష విధిస్తే ఏ దేశమూ సదరు వ్యక్తులను అప్పగించదని సాజిబ్ వాజెద్ తెలిపారు.

'భారత్ ఎల్లప్పుడూ మంచి మిత్రదేశంగా ఉంది. సంక్షోభ సమయంలో భారత్ నా తల్లి ప్రాణాలు కాపాడింది. ఆమె (హసీనా) బంగ్లాదేశ్ వీడకపోయి ఉంటే మిలిటెంట్లు ఆమె హత్యకు కుట్రలు చేసేవారు. నా తల్లి ప్రాణాలు కాపాడినందుకు ప్రధాని మోదీ ప్రభుత్వానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని. అప్పగింత జరగాలంటే న్యాయ ప్రక్రియను అనుసరించాలి. బంగ్లాదేశ్లో ప్రస్తుతం రాజ్యాంగ, చట్టవిరుద్ధమైన ప్రభుత్వం ఉంది. నా తల్లిని దోషిగా నిర్ధారించేందుకు, విచారణను త్వరగా ముగించేందుకు చట్టాలను సవరించారు. పార్లమెంటు అనుమతి లేకుండా చట్టాలను సవరించలేం. న్యాయవాదులను పెట్టుకునేందుకు కూడా నా తల్లిని అనుమతించలేదు. విచారణకు ముందే 17 మంది న్యాయమూర్తులను తొలగించి ధర్మాసనంలో ఎలాంటి అనుభవం లేని కొత్త జడ్జిలను నియమించారు. వారికి రాజకీయ సంబంధాలు ఉన్నాయి' అని సాజిబ్ వాజెద్ అన్నారు.

'అల్లర్ల వెనుక రాజకీయ కుట్ర' : గతేడాది ఢాకాలో చెలరేగిన అల్లర్ల వెనక రాజకీయ కుట్ర ఉందని హసీనా కుమారుడు సాజిబ్ వాజెద్ ఆరోపించారు. విద్యార్థుల ముసుగులో విధ్వంసానికి పాల్పడిన వారికి ఆయుధాలను ఐఎస్ఐ సరఫరా చేసి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. తన తల్లి హయాంలో అరెస్టు చేసిన వేలాది మంది ఉగ్రవాదులను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం విడిచిపెట్టిందని ఆరోపించారు. వారి వల్ల భారత భద్రతకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. యూనస్కు ప్రజాదారణ ఉంటే ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని సాజిబ్ ప్రశ్నించారు.

'బైడెన్ ప్రభుత్వం నిధులు పారించింది' : బంగ్లాదేశ్లో ప్రభుత్వ మార్పు కోసం జో బైడెన్ యంత్రాంగం మిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చించిందని సాజిబ్ తీవ్రంగా ఆరోపించారు. యూఎస్ఎయిడ్ ద్వారా ఆ నిధులను పారించిందని నిందించారు.

## హసీనా అప్పగింతపై ఇంటర్ పోల్‌కు బంగ్లాదేశ్



ఢాకా : మానవత్వాన్ని మరచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. దీంతో ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్న హసీనా, బంగ్లా మాజీ హెూంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ల అప్పగింతపై ఇంటర్పోల్ను ఆశ్రయించాలని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం అక్కడి విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు బంగ్లాదేశ్ మీడియా సంస్థలు వెల్లడించాయి.దేశం విడిచి పారిపోయిన హసీనా, అసదుజ్జమాన్ ఖాన్లపై రెడ్ నోలీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్పోల్ను అభ్యర్థించడానికి బంగ్లా ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేపట్టారని బంగ్లాదేశ్ దినపత్రిక ది ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాల.



"ప్రతి నిరాశ వెనుక ఆశ ఉంది, ప్రతి అంధకారం వెనుక వెలుగు ఉంది."
-డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం



"అంతా దైవాధీనం అనుకోకండి, మన కర్మ ఫలమే మన జీవితం."
-వేమన



"సహనం మనిషికి అత్యంత విలువైన ఆభరణం."
-పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి

# డోలాయమానంలో బీసీల రిజర్వేషన్లు

- బీసీల హక్కులపై రాజకీయ పార్టీల దగా ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తొత్తులుగా కొన్ని బీసీ సంఘాలు ● బీసీ ద్రోహులను అక్కున చేర్చుకుంటూ పాలన సాగిస్తున్న ప్రభుత్వాలు ● పదవుల కోసం పెదవులు మూసుకుంటున్న రాజకీయ పార్టీల నేతలు ● బీసీ బిల్లుతోనే బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ల అమలు ● ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లపై అన్ని పార్టీలు అంగీకారమే ● దేశ జనాభాలో 50శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం ఎందుకు ఇవ్వరు ● స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయరు ● ఏడాది పాటు ఆగిన ప్రభుత్వం ఇంకో నెల రోజులు ఆగలేదా అని విమర్శలు ● హైకోర్టులో కేసు ఉండగానే..ఎందుకు తొందర.. ● న్యాయస్థానాల్లో బలమైన వాదన వినిపించాలి..లేదా సుప్రీం కోర్టు ఆశ్రయించవచ్చు కదా అని బీసీ సంఘాల ప్రశ్న



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వాలనే నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే ఆదరబాదరగా నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏడాది పాటు వేచి చూసిన ప్రభుత్వం మరో నెల రోజులు ఎందుకు ఎదురు చూడలేదని ప్రశ్నిస్తున్నాయి. హైకోర్టులో బలమైన వాదన వినిపించాలి.. లేదా సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు కదా అని ప్రభుత్వాన్ని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనుక కొన్ని బీసీ సంఘాలు ఉన్నట్లు సమాచారం. దశాబ్దాల బీసీల పోరాట ఆశయం నెరవేరనున్న సమయంలో కొన్ని బీసీ సంఘాలు అధికార పార్టీకి తొత్తులుగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిని అలుసుగా తీసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదంటూనే కాలయాపన చేయడం పరిపాటిగా మారింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య స్ఫూర్తితో బీసీ సంఘాల్లో చైతన్యం వచ్చినా..ఆయా సంఘాల్లో ఐక్యత కొరవడింది. అలాగే కుల సంఘాల్లో చైతన్యం వచ్చినా..ఆయా కులాల మధ్య సఖ్యత లేదనే చెప్పాలి. బీసీ సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ, నిరుద్యోగ సంఘాలు ఏకమైతే ఏ ప్రభుత్వమైనా దిగిరాక తప్పదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా బీసీలకు న్యాయం జరుగలేదు. దేశానికి స్వాతంత్రయం వచ్చి దాదాపు 7 దశాబ్దాలు గడిచిపోయినా.. రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. తాయిలాల కోసం అలవాటు పడిన కొన్ని బీసీ సంఘాల లోపాయికారి ఒప్పందాలతో బీసీల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అంటకాగిన కొన్ని బీసీ సంఘాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి జై కొడుతున్నాయి. నాటి ప్రభుత్వంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, ఈటల రాజేందర్‌తో చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన అదే బీసీ సంఘం నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులతో సాన్నిహిత్యం కొనసాగిస్తూ..స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకుంటున్నాయి. ఇది బహిరంగ రహస్యం..ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్న సంగతి వారికి తెలియంది కాదు..ఇది అధికార పార్టీకి కొంత ఊరట దక్కినా..ప్రభుత్వం పై ప్రజా ఉద్యమం తిరగబడితే దిగరాక తప్పదు. ఒక్క బీసీ అనే కాదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు గత 50 ఏళ్లుగా నేనున్నానంటూ అనేక ఉద్యమాలు. ధర్నాలు, ఆందోళనలు, రాస్తారోకోల తో కేంద్, రాష్ట్ర ప్రభుత్వాలను గడగడలాడించిన గొప్ప వ్యక్తి ఆర్.కృష్ణయ్య. ఆయన పోరాటాలను గుర్తించి రాజకీయ పార్టీలు పదవులను ఇచ్చినా..తన పంథా మార్చుకోకుండా బడుగుల గొంతును వినిపిస్తూనే ఉన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్థాపించిన నాటి నుంచి నేడు రాజ్యసభ సభ్యులు గా కొనసాగుతున్నప్పటికీ ఆయన పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి బీసీ బిల్లు అమలు అయ్యే వరకు తన పోరాటం ఆగదని గంతాపథంగా చెబుతున్నారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా సాధించడమే తన లక్ష్యమని ముందుకు సాగుతున్నారు. ఆయన శిష్యులుగా చేరిన నేటి కొన్ని బీసీ సంఘాల నేతలు బీసీలను అడ్డం పెట్టుకొని..బీసీ సామాజిక వర్గానికి చేస్తున్న ద్రోహాన్ని చరిత్ర క్షమించదు. ఆయన స్ఫూర్తితో ఉద్యమాల్లో పాల్గొని..ఆయనను స్ఫూర్తిగా తీసుకున్న కొంత మంది బీసీలు ప్రత్యేక బీసీ సంఘాల ఏర్పాటు చేసుకొని..వారి పనులు చక్కబెట్టుకుంటూ..బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారనే విమర్శలు కోకొల్లలు. తెలంగాణలో వెనుకబడిన తరగతులు (బీసీలు) ఆరు దశాబ్దాలుగా పోరాడుతున్నాయి. వాళ్ల జనాభా 52%కి పైగా ఉన్నప్పటికీ, రాష్ట్ర రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో వాళ్ల పాల్గొన్నది కేవలం 20%కి తక్కువ. ఇది సాంఘిక న్యాయం కాదు, ఇది రాజకీయ మోసం! కాంగ్రెస్, బీఆర్ఎస్ (మాజీ టీఆర్ఎస్), బీజేపీలు మూడు పార్టీలు కలిసి బీసీలను మోసగిస్తున్నాయి. న్యాయపరంగా 42% రిజర్వేషన్లు రావాల్సినా, అవి 'ప్రామిస్'లా మిగిలి, 'బాంధ్'లు, 'కోర్టు కేసులు'గా మారాయి. ఇటీవలి బీసీ బాంధ్, హైకోర్టు స్టేలు ఇవన్నీ రాజకీయ నాటకాల స్పష్టమైన సంకేతాలు. బీసీ సంఘాలు భవిష్యత్తులో ఏమి చేస్తే ఈ హక్కులు సాధించుకోగలవు?

**చరిత్రలో మూసివేసిన హక్కు: 42% రిజర్వేషన్‌ల నేపథ్యం**

తెలంగాణ ఏర్పడిన 2014లోనే బీసీలకు 42% రిజర్వేషన్లు హామీ ఇచ్చారు. రాష్ట్ర ఏర్పాటు చట్టంలో (తెలంగాణ ప్రాంతాలు రీఆర్గనైజేషన్ యాక్ట్, 2014) స్పష్టంగా బీసీల ప్రాతినిధ్యం పెంచాలని పేర్కొన్నారు. 10 బీసీలు 29 కులాలు, జనాభా 50%కి పైగా. కానీ, భారత రాజ్యాంగం 50% వల్ల (ఇంద్రా సాహ్నీ కేసు, 1992) 42%కి పరిమితం చేస్తూ, సైంటిఫిక్‌గా జనాభా ఆధారంగా అమలు చేయాలని హామీ. ఇది రాష్ట్రంలో లోకల్ బాడీలు, విద్య, ఉద్యోగాలకు వర్తిస్తుంది.

కానీ, టీఆర్ఎస్ (ఇప్పటి బీఆర్ఎస్) 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉండి, ఈ 42%ని అమలు చేయలేదు. కేవలం 'కమిషన్'లు, 'కమిటీలు' ఏర్పాటు చేసి, రిపోర్టులు మాయమయ్యాయి. 2017లో కుమారి సెల్వా కమిషన్ రిపోర్టు ప్రకారం బీసీలు 50%కి పైగా ఉన్నారని నిర్ధారణ అయింది, కానీ అమలు జరగలేదు. 13 బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావు 'బీసీలకు న్యాయం' అని మంత్రించి, ఎన్నికల్లో ఓట్లు స్వాధీనం చేసుకున్నారు. కానీ, అధికారంలో 'స్థిరత్వం' పేరుతో మొండి పట్టారు. ఇది మొదటి మోసం!

**కాంగ్రెస్ సిక్స్ గ్యారంటీస్ :** 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు, 'సిక్స్ గ్యారంటీలు'లో బీసీలకు 42% హామీ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన జులై 2025లో జీఓలు 9, 41, 42 జారీ చేసి, లోకల్ బాడీల్లో 42% అమలు చేస్తామన్నారు. కానీ, అక్టోబర్ 9న తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చి, ఎన్నికలు ఆపేసింది. కారణం? 50% క్యాప్ ఉల్లంఘన అని పిటిషన్లు. కాంగ్రెస్ 'సుప్రీంకోర్టుకు వెళ్తాం' అని చెప్పి, బీసీలను మళ్లీ మోసగిస్తోంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 'కమిట్‌మెంట్' చెప్పినా, ఇది ఎంతమాత్రం అమలవ్వలేదు. బీజేపీ ఏమి చేసింది? జాతీయ స్థాయిలో 27% ఓబీసీ కోటా కోసం పోరాడినట్టు చూపిస్తూ, తెలంగాణలో బీసీలను 'వోట్ బ్యాంక్'గా మాత్రమే చూస్తోంది. డాక్టర్ కె.లక్ష్మణ్ లాంటి నాయకులు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ, 'లాంగ్‌స్టాండింగ్ నెగ్లెక్ట్' అని చెబుతున్నారు. 5 కానీ, బీజేపీ అధికారంలో ఉన్న యూపీ, గుజరాత్‌లో కూడా బీసీలు మోసగొచ్చారు. తెలంగాణలో వాళ్లు కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, బీసీలను ఏకం చేయాలని చెబుతున్నారు, కానీ అది కేవలం ఎన్నికల ఆయుధం.

మూడు పార్టీల మోస విధానం

**రాజకీయ నాటకం లేదా నిజమైన బెట్రయల్?**

**కాంగ్రెస్ మోసం:** ఎన్నికల ముందు '42% గ్యారంటీ' ఇచ్చి, అధికారంలోకి వచ్చాక 'పొలిటికల్ డ్రామా'లు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ 'కాంగ్రెస్ బీసీలను మోసగిస్తోంది' అని ఆరోపిస్తున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీపై 'స్టాలింగ్ బిల్' అని విమర్శిస్తూ, 100 ఎంపీల సపోర్ట్ ఉందని చెబుతున్నారు. కానీ, హైకోర్టు స్టే తీసుకున్న తర్వాత, బీసీలు రోడ్ల మీదకు వచ్చారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్, బీజేపీలను 'స్టాన్స్ మార్చారు' అని ఆరోపిస్తున్నారు. ఇది మ్యూచువల్ ఆరోపణలు, బీసీలకు ఎట్టి ప్రయోజనం? బీఆర్ఎస్ మోసం: సంవత్సరాల అధికారంలో 'బీసీ ఎంపవర్‌మెంట్' పేరుతో కేవలం ప్రజలు మోసం. జీఓలు జారీ చేసినా, అమలు లేదు. ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ, బాంధ్‌కు సపోర్ట్ చూపిస్తున్నారు. కానీ, అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదు? ఇది హైపోక్రసీ!

**బీజేపీ మోసం :** 'హిందూ యునిటీ' పేరుతో బీసీలను వాడుకుని, జాతీయ స్థాయిలో 10% ఈబీసీ కోటా ఇచ్చి, రాష్ట్ర స్థాయిలో మౌనం. లక్ష్మణ్ 'కాంగ్రెస్ డిస్‌ఇన్‌క్లైండ్' అని చెబుతున్నారు. కానీ, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా 42%లా అమలు లేదు. ఇది ఎక్స్‌పోజ్‌డ్ డబుల్ టాక్! ఈ మూడు పార్టీలు కలిసి బీసీలను 'వోట్ బ్యాంక్'గా మాత్రమే చూస్తున్నాయి. ఎన్నికల సమయంలో 'సపోర్ట్', అధికారంలో 'ఫార్గెట్'. ఇటీవలి అక్టోబర్ 18 న బీసీ బాంధ్‌లో మూడు పార్టీలు సపోర్ట్ చూపినా, అది కేవలం ఫోటో సెషన్. రాష్ట్రవ్యాప్తంగా షట్‌డౌన్ అయినా, సమస్య పరిష్కారం లేదు.

**బీసీ సంఘాల పోరాటం:** ఇటీవలి చర్యలు 135 బీసీ సంఘాలు, 42% రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి, విజయవంతమైంది %-% షాపులు మూసివేసి, రోడ్లు బ్లాక్ చేశారు. కానీ, 'స్ట్రగుల్ వితౌట్ డైరెక్షన్' అని కొందరు విమర్శిస్తున్నారు.

**భవిష్యత్ కార్యాచరణ :** బీసీ సంఘాలు ఇలా చేస్తే విజయం బీసీ సంఘాలు భవిష్యత్తులో ఏకత్వం, వ్యూహాత్మక పోరాటంతో మాత్రమే హక్కులు సాధించుకోగలవు. మొదట, ఏకత్వం: 29 కులాల మధ్య విభేదాలు మానేసి, ఒకే ప్లాట్‌ఫామ్‌లో ఏర్పడాలి. జేసీని శక్తివంతం చేసి, రాష్ట్రవ్యాప్త బీసీ యూనిట్ ఏర్పాటు చేయాలి. రెండు, లీగల్ ఫైట్: 9వ షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేసి, సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేయాలి. తమిళనాడు, కర్ణాటకల్లో ఇలాంటి మోడల్స్ సక్సెస్. మూడు, మాస్ మూవ్‌మెంట్: బంధ్‌లు, ధర్నాలతో పాటు, డిజిటల్ క్యాంపెయిన్‌లు నడపాలి. హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో వైరల్ చేయాలి. నాలుగు, వోట్ పవర్: ఎన్నికల్లో 'బీసీ ఫోకస్డ్' క్యాండిడేట్లకు మాత్రమే ఓటు వేయాలి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలను ఫీల్డ్ చేయాలి. ఐదు, అలయన్స్‌లు: ఎస్సీ, ఎస్టీలతో కలిసి 'సామాజిక న్యాయ మూవ్‌మెంట్' ఏర్పాటు చేయాలి. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 42% కేటాయింపు డిమాండ్ చేయాలి. ఆరు, ఎడ్యుకేషన్ %ఎ% అవేర్‌నెస్: బీసీ యూత్‌కు రిజర్వేషన్ హక్కులు గురించి అవేర్‌నెస్ క్యాంపెయిన్‌లు నడపాలి. ఇలా చేస్తే, 2026 ఎన్నికల ముందే 42% అమలవుతుంది.

**మోసానికి వ్యతిరేకంగా లేచి నిలబడాలి :** తెలంగాణ బీసీలు ఇక మూడు పార్టీల మోసానికి బలవుతారా? కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు 'సపోర్ట్' చెప్పి, బీసీలను మళ్లీ మోసగిస్తాయా? లేదా, బీసీ సంఘాలు ఏకత్వంతో పోరాడి, న్యాయం సాధిస్తాయా? ఇది సమయం. బీసీలు రోజులు %-% ఇక 'వెయిటింగ్ ఫర్ పాలిటీస్' కాదు, 'ఫైటింగ్ ఫర్ రైట్స్' కాలం! రాష్ట్ర ప్రజలు, మీడియా ఈ న్యాయ పోరాటానికి సపోర్ట్ చేయాలి. లేకపోతే, తెలంగాణలో సామాజిక న్యాయం మాయమవుతుంది.

# కల్వకుంట్ల కవిత అరెస్ట్

- సింగరేణి భవన్ వద్ద టెన్షన్ టెన్షన్
- కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద బుధవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణం పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్‌తో భారత జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆందోళనకు దిగారు. హెచ్ఎంఎస్ సింగరేణి యూనియన్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి ఆమె సింగరేణి భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసుల చర్యను నిరసిస్తూ కవిత సింగరేణి భవన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులు కవితతో పాటు పలువురు ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని బొగ్గు బ్లాకుల వేలాన్ని వెంటనే నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను ప్రైవేట్ సంస్థలకు కాకుండా, కేవలం సింగరేణి సంస్థకే కేటాయించాలని.. అప్పుడే సంస్థకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని స్పష్టం చేశారు. లాభాల్లో ఉన్న సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలను సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అలాగే, కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల జీతాల నుండి ఆదాయపు పన్ను వసూలు చేయడాన్ని తక్షణం ఆపాలని, తద్వారా కార్మికులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సంచలన అవినీతి ఆరోపణలు చేశారు. సింగరేణి పరిధిలో జరుగుతున్న ప్రతి కాంట్రాక్ట్‌లోనూ భారీగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. 'ప్రతి కాంట్రాక్టులో 25 శాతం అవినీతి జరుగుతోంది. అందులో 10 శాతం వాటా నేరుగా కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళ్తోంది' అని కవిత తీవ్ర విమర్శలు చేశారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకుంటోందని మండిపడ్డారు. ఈ అవినీతిపై ప్రభుత్వం స్పందించకపోతే.. తాము కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)కి ఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు. కార్మికుల కష్టార్జితాన్ని దోచుకుంటున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా సింగరేణి కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని తాము పోరాడుతున్నామని కవిత గుర్తు చేశారు. గనుల్లో పనిచేసే కార్మికుల ఆరోగ్యానికి ఇది ఎంతో కీలకమని.. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కొత్త ఉద్యోగాల కల్పన దేవుడెరుగు.. ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలను (వారసత్వ ఉద్యోగాలు) కూడా తొలగించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారిని రోడ్డున పడేయడం అన్యాయమని అన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం తమ పోరాటం ఆగదని.. ప్రభుత్వం దిగివచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

# ఎఐసిసి కార్యదర్శి జెట్టికి అభినందనలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శిగా జెట్టి కుసుమ్ కుమార్ నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఏఐసీసీ కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, పార్టీపట్ల ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించే వరకు ఎన్నికలు ఆపకపోతే రాష్ట్రంలో అగ్గిపుట్టిస్తాం

- రాహుల్ గాంధీ తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై ఏం జరుగుతుందో చూడు ● బిజెపి నేతలు కిషన్ రెడ్డి, రామ చంద్ర రావులపై ఆ పార్టీలోని బీసీలు తిరగబడాలి ● ఎన్నికలకు వెళుతున్న కాంగ్రెస్, వెళ్లాలని డిమాండ్ చేస్తున్న బిజెపి ఇద్దరు బీసీ వ్యతిరేకులే ● ఇప్పటికైనా సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాల్సిందే ● బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, అప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని నీ కలిసి బీసీ రిజర్వేషన్లపై ఒత్తిడి పెంచాలని, డిసెంబరు మొదటి వారం నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకుని కేంద్రంపై రాష్ట్రం పోరాటం చేయాలని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిసి జేఏసి అధ్వర్యంలోమెరుపు ధర్నాకు దిగారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బిసి జే ఏ సి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, సంఘీభావంగా మాజీ స్పీకర్, టిఆర్ఎస్ శాసనమండలి ఫోర్ లీడర్ సిరికొండ మధుసూదన చారి హాజరు కాగా, బిసి జేఏసి చీఫ్ కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జేఏసీ కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా మాట్లాడారు. ఈ సందర్భంగా మొదటగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మాటకు రాష్ట్రంలో విలువ లేకుండా పోయిందని, కులగన జరిగి ఎవరి వాటా వారికి దక్కాలన్న రాహుల్ గాంధీ మాటలు తెలంగాణలో ఆచరించడం లేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు లు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించే బాధ్యత ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా విస్మరించి, బిసి డిమాండ్ లకు పూర్తి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేయడం చాలా సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్టీ పరంగా బీసీలకు 42 శాతం ఇస్తామని ప్రకటించడాని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాజకీయ పార్టీలు ఇచ్చే బిచ్చం బీసీలకు వద్దని, నిజంగా బీసీల పై చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగ బద్ధమైన 42% వాటా ఇచ్చి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ స్పీకర్, టిఆర్ఎస్ శాసనమండలి పార్టీ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరి వాటా వారికి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ, కాంగ్రెస్ బిజెపి పార్టీలు లోపాయికరంగా బీసీ రిజర్వేషన్లను ఆట కెక్కించి బీసీలను పచ్చి మోసం చేశాయని ఆయన దుయ్యబట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య, సంచార జాతుల సంఘం అధ్యక్షులు వీరస్వామి, నందగోపాల్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, పల్లపు సమ్మయ్య, జాజుల లింగ గౌడ్, జోగ్రీగల శ్రీనివాస్, భూదాని సదానందం, దాస తారకేశ్వరి, కే గౌతమి, నరసింహ నాయక్ బూడిద మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్ గౌడ్, శివమ్మ, ఉదయ్ నేత, మహేష్ మేరు, నరసింహ చారి, శ్రీనివాస చారి, లచ్చ గౌడ్, వెంకటేష్, గజ్జల సత్య గౌడ్, గంగిరెడ్డుల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి అని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత. కానీ ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోడానికి నీతి ఆయోగ్ లో నిర్ణయం చేయడం జరిగింది. ఈ దురుద్దేశం పెట్టుకొని పత్తి కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ఏర్పాటు చేయడం, కపాస్ కిసాన్ యాప్ తీసుకురావడం, ఎకరాకు 7 క్వింటాళ్లు కొనుగోలు చేయమని చెప్పడం కేంద్ర ప్రభుత్వం బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

అమాయక రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని షరతుపెట్టడం అంటే రైతులను దగా చేయడమే..

దేశంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత వ్యవసాయ రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలను తేవడం గాని, వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను ప్రయివేట్ పరం చేయడానికి చేసిన పాలసీ పత్రం గాని, ఒక్కటొక్కటిగా వ్యవసాయాన్ని ప్రైవేట్ పరం చేయడానికి బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పడానికి చేస్తున్న కుట్రలో భాగంగానే ఇవ్వన్నీ ఆంక్షలు పెడ్తున్నట్లు కనిపిస్తుంది.

# స్టార్టప్‌లపై సర్కార్ ఫోకస్

- ప్రోత్సహించేందుకు ప్రణాళికల రూపకల్పన
- రూ. 1000 కోట్లతో ప్రత్యేక ఫండ్ ఏర్పాటుకు నిర్ణయం
- ప్రక్రియ తుది దశకు చేరిన వైనం ● వివరాలు వెల్లడించిన ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్టార్టప్‌లకు తెలంగాణ ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పనుంది. రాష్ట్రంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న ప్రభుత్వం.. ప్రత్యేకంగా నిధులు సమకూర్చడానికి ముందుకు రానుంది. అందులో భాగంగా కోసం రూ. 1000 కోట్ల ఫండ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఫండ్ ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరినట్లు ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరలో దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా, తెలంగాణలో స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను బూస్ట్ చేసేందుకు ఈ ఫండ్ ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. స్టార్టప్‌లను ప్రోత్సహించేలా నిధి ఏర్పాటు చేయాలనే విషయాన్ని కొన్నాళ్లుగా తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది. మొదటగా రూ. 1000 కోట్ల నిధుల నిధిని సృష్టించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ చెప్పారు. అయితే నిధులను యాక్సెస్ చేయడంలో స్టార్టప్‌లు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కాగా, రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు.. ఈ ఫండ్ నిదర్శనం అని చెప్పారు. స్టార్టప్‌లకు నిధులు లభిస్తే.. కంపెనీలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. అయితే ఫండ్ ఏర్పాటు ప్రక్రియపై ఇంకా తాము కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. దీని కోసం తాము ఒక ఏజెన్సీతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో తానే స్వయంగా వివరాలను వెల్లడిస్తానని సంజయ్ కుమార్ చెప్పారు.

**ఏఐ స్టార్టప్‌లపై ఫోకస్..**

తెలంగాణ స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు నిధులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తామని ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు. అయితే తాము ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పనిచేసే స్టార్టప్‌లపై దృష్టి సారిస్తామని చెప్పారు. తెలంగాణను ప్రపంచంలోనే ప్రముఖ హబ్‌గా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం మెటా వంటి ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలను ఏర్పరచుకుని.. వివిధ విభాగాల్లోని ఉద్యోగులను ఎంపిక చేసి ఏఐ శిక్షణను అందిస్తోందని తెలిపారు. ఆ ఉద్యోగులు స్టార్టప్‌లతో భాగస్వామ్యం అయ్యి.. ఏఐ ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తారని శ్రీధర్ బాబు చెప్పారు. స్టార్టప్‌లు పెట్టాలనుకుంటున్న ఔత్సాహికులు మొదటగా టీ-హబ్ లాంటి ఇంక్యుబేషన్ సెంటర్లలో నమోదు కావాల్సి ఉంటుంది. ప్రాథమిక దశలో స్టార్టప్ విజయవంతమైతే.. ఈ నిధులు అందిపుచ్చుకోవచ్చు. అయితే ఈ రూ. వెయ్యి కోట్లను.. ఫండ్ ఆఫ్ ఫండ్స్ రూపంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అంటే.. ఈ నిధులను వెంచర్ క్యాపిటల్ లేదా ఏంజెల్ ఫండ్స్‌లో ప్రభుత్వం పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. తర్వాత ఆ సంస్థలు స్టార్టప్‌ల్లో పెట్టుబడులు పెడతాయి.

# కమలం పార్టీలో పెరుగుతున్న కుమ్ములాటలు

- ఈటల - బండి లనడుమ మాటల యుద్ధం.. ● బీజేపీలో నేతల మధ్య స్పష్టంగా కనిపిస్తున్న సమన్వయ లోపం ● అందువల్లే జూబ్లీహిల్స్‌లో కనీస డిపాజిట్ దక్కక పోవటానికి కారణం ● ఇదే తీరు కొనసాగితే రానున్న ఎన్నికలలో బొక్కబోర్లా పడటం ఖాయం ● తెలంగాణ అంతటా కార్యకర్తలలో కనిపిస్తున్న నైరాశ్యం



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీజేపీ దారుణ పరాజయం పాలైంది.. ఇద్దరు కేంద్రమంత్రులు ప్రచారం చేసినా కాషాయ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదు.. దానికి బీజేపీలో నేతల మధ్య సమన్వయ లోపమే కారణంగా కనిపిస్తోందంటున్నారు .. కమలం పార్టీలో జరుగుతున్న పరిణామాలు%ౌ% ఒకరిపై ఒకరు పరోక్షంగా విమర్శలు %ౌ% ప్రస్తుతం ఆ పార్టీ శ్రేణుల్లో గుబులు రేపుతున్నాయంట..

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాషాయ పార్టీకి బిగ్ షాక్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాషాయ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఈ ఉప ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని బీజేపీ మూటగట్టుకుంది. ఈ బైపోల్‌లో గెలుపుపై ధీమాతో ఉన్న కమల దళానికి డిపాజిట్ కూడా దక్కకపోవడం తీవ్రస్థాయిలో నిరాశకు గురిచేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆదిలోనే ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర నాయకత్వం సైతం చేతులెత్తేసిందన్న టాక్ నడుస్తోందట. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరువు, బాధ్యతలన్నీ కిషన్ రెడ్డిపైనే మోపింది. ఎందుకంటే సికింద్రాబాద్ లోక్ సభ పరిధిలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్ కు జరుగుతున్న బైపోల్ కావడంతో ఆయన పార్లమెంట్ సెగ్మెంట్లో వేలు పెట్టడమెందుకని అంతా సైలెంట్ గా ఉండిపోయారని చర్చ జరిగింది.

**అన్నీ తానై చూసుకున్న కిషన్ రెడ్డి**

కాగా తన సెగ్మెంట్ పరిధిలోకి వస్తుండటంతో అభ్యర్థి ఎంపిక మొదలు ప్రచారం వరకు అన్నీ తానై కిషన్ రెడ్డి చూసుకున్నారనే ప్రచారం జరిగింది. కిషన్ రెడ్డి కాళ్లకు బలపం కట్టుకుని సెగ్మెంట్ అంతా విస్తృతంగా తిరిగారు. తాము కింగ్ మేకర్ కాదని, కింగ్ గా నిలుస్తామనే ధీమాను వ్యక్త పరిచారు. కానీ డిపాజిట్ కూడా దక్కకుండా.. ఊహించని ఫలితాలు రావడంతో ఈ ఓటమి బాధ్యత ఎవరు తీసుకుంటారు అన్నది పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోందట. కిషన్ రెడ్డిపై నెపం మోపుతారా.. లేక రాష్ట్ర నాయకత్వం సంజాయిషీ ఇచ్చుకుంటుందా.. లేక సమిష్టిగా తీసుకుంటారా అనేది హాట్ టాపిక్ గా మారిందట.

**మత రాజకీయాలు చేయడం మానుకోవాలంటున్న ఈటల**

ఓటమి బాధ్యత వహించేది ఎవరన్నది అటుంచితే..? ఈ ఘోర వైఫల్యంపై ఒక్కొక్కరు ఒక్కో స్టైల్లో తమ తమ అసహనాన్ని వ్యక్తపరుస్తూ వార్తల్లో కెక్కుతున్నారు నేతలు. రాష్ట్ర బీజేపీలో నేతలు డివిజన్ పాలిటిక్స్ చేస్తున్నారనే చర్చ జోరందుకుందట. ఇలాంటి డివిజన్ పాలిటిక్స్‌తో పార్టీ అధికారంలోకి రావడం సాధ్యమా అన్న చర్చ పార్టీ శ్రేణుల్లో నడుస్తోంది. అంతేకాదు మత రాజకీయాలు మంచిది కాదు, అవి ఎక్కువ కాలం నిలబడలేవు అదికూడా తెలంగాణ లాంటి ప్రాంతంలో అస్సలంటే అస్సలు నడవవు%ౌ%డివిజన్ పాలిటిక్స్, మత రాజకీయాలు చేయడం ఇక్కడ నేతలు మానుకోవాలని బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ రానీ ఘోర ఓటమి తర్వాత రాష్ట్ర బీజేపీలో నేతలు, క్యాడర్ మధ్య నిరాశ, నిస్పృహలు వ్యక్తమవుతున్నాయి.

**బండి సంజయ్‌ని ఉద్దేశించే ఈటల వ్యాఖ్యానించారా?**

ఎంపీ ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్ నేరుగా బండి సంజయ్ టార్గెట్ చేసేలా ఉన్నాయనే చర్చ ఆ పార్టీ వర్గాల్లో నడుస్తోందట. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మొలతాడు ఉన్నోళ్లకు, మొలతాడు లేనోళ్లకు జరుగుతున్న ఎన్నిక ఇది అంటూ బండి సంజయ్ చేసిన కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలపై వ్యక్తిగత అభిప్రాయం అంటూనే బండికి ఈటల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చుకొచ్చారనేది టాక్. అందులో భాగమే మత రాజకీయాలు నమ్ముకున్నోళ్లు ఎక్కువ కాలం నిలబడరని ఈటల చేసిన కామేంట్స్ బండిని ఉద్దేశించే మాట్లాడారనే టాక్ నడుస్తోందట.

**ఈటల కామంట్స్‌పై ఘాటుగా స్పందించిన బండి సంజయ్**

ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య కరీంనగర్ టూ శామీర్ పేట్ అన్నట్టుగా వార్ నడిచింది. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మైనారిటీలపై బండి సంజయ్ చేసుకొచ్చిన వాఖ్యలకు ఈటల కౌంటర్ ఇచ్చారనే టాక్ రావడంతో ఇద్దరి మధ్య పంచాయితీ మళ్లీ మొదటికి వచ్చిందనే చర్చ నడుస్తోందట. అయితే ఈటల చేసిన కామేంట్లపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కొంత మంది తననుప్రతిరోజు మీడియాలో, సోషల్ మీడియాలో హేళన చేస్తుంటారని.. ఈ బండి సంజయ్ కు ఏ పనిలేదు, పొద్దున లేస్తే హిందూ ధర్మం గురించి మాట్లాడతాడని వ్యాఖ్యానించారు. హిందు, ముస్లిం మధ్య చిచ్చు పెట్టాలని చూస్తాడని విమర్శలు చేస్తున్నారని, ఎవరేం అన్నా తాను హిందూ సనాతన ధర్మ రక్షణ కోసమే పనిచేస్తానని పరోక్షంగా ఈటల రాజేందర్‌కు కౌంటర్ ఇచ్చారు.

**ముఖ్య నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం**

ఇలా పార్టీలోని ముఖ్యనేతలైన ఇద్దరి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలయిందా అన్న ప్రశ్నలు ఆ పార్టీ క్యాడర్ లో వినిపిస్తున్నాయట. ఇంతకు డివిజన్ పాలిటిక్స్, మతాల రాజకీయాలు పార్టీకి మంచివి కావు అన్న అంశాలు ఈటల రాజేందర్ ఇప్పుడెందుకు లేవనెత్తారు, కాషాయ పార్టీలో డివిజన్ పాలిటిక్స్ చేస్తున్న నేతలెవరు?.. డివిజన్ పాలిటిక్స్ చేసేంత పరిస్థితి ఆ పార్టీలో ఎందుకొచ్చింది? ..నేతలు డివిజన్ పాలిటిక్స్ కు మాత్రమే ఎందుకు పరిమితం అవుతున్నారు.. డివిజన్ పాలిటిక్స్, మత రాజకీయాలు అన్న మాట ఈటల రాజెందర్ నోట ఎందుకొచ్చింది? ..ఆ టైప్ ఆఫ్ రాజకీయాలు నిలబడవు అనే వ్యాఖ్యలు ఎందుకు చేయాల్సి వచ్చిందనే ప్రశ్నలు పార్టీ క్యాడర్‌ను సమతమతం చేస్తున్నాయట.



# వసుధైక కుటుంబం

# శ్రీ సత్యసాయి సంకల్పం

మానవసేవే మాధవసేవగా సేవలు

శతజయంతి వేడుకలు జరుపుకోవడం మనకు ఓ వరం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ..

శ్రీ సత్యసాయి స్మారక తపాలా బిళ్ల ఆవిష్కరించిన ప్రధాని, చంద్రబాబు

అనంత దాహార్తిని తీర్చిన మహనీయుడు సత్యసాయి : సిఎం చంద్రబాబు

సాయి స్థాపించిన సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా అమోఘ సేవలు: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్





**పుట్టపర్తిలో శ్రీసత్య సాయి శతజయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు హజరయ్యారు. ముఖ్యంగా సత్యసాయి బాబా వారి బోధనలతో ప్రభావితమై.. మన దేశంలో మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు భక్తులు ఉన్నారు. పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్, బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పలువురు ప్రముఖులు హజరయ్యారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

కోట్లాది భక్తులకు ఆయన ఆధ్యాత్మిక గురువు. ఆయన కులాలకు, మతాలకు అతీతంగా నిలిచారు. ఆయన భక్తులలో హిందువులతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు కూడా చాలామంది ఉన్నారు. సత్యసాయి బాబా తల్లిదండ్రులు ఈశ్వరమ్మ, పెద్దవెంకమ రాజు రత్నాకరమ్. బాబాకు నలుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. బాబా చిన్న వయసులోనే చాలా అద్భుతాలు చేశాడని చెబుతారు. చిన్న వయసులోనే బాబా అపర మేధావి, సేవాభావం గల వ్యక్తిగా ముద్ర పడ్డారు. అపర మేధావి అయిన బాబాకు నాట్యంలో, సంగీతంలో, రచనలలో మంచి పట్టు ఉంది. బాబా స్వయంగా పాటలు, పద్యాలు రాసి భక్తులను వినిపించాడు. 1940వ సంవత్సరం మార్చి 8వ తేదిన తన సోదరుడు శేషమ రాజుతో కలిసి ఉరవకొండలో ఉన్న సమయంలో బాబాను ఓ తేలు కుట్టిందంట. ఆ సమయంలో బాబా తన స్పృహను కోల్పోయారంట. తేలు కుట్టిన కొద్ది రోజులకు బాబా బిహేవియర్లో మార్పు వచ్చింది. తనకు తాను నవ్వుకోవడం, ఏడ్వటం, అప్పటికప్పుడే నిశ్శబ్దంగా మారి పోవడం చేసేవారు. ఆ సమయంలో ఇతను తనకు ఇంతకుముందు ఏ మాత్రం పరిజ్ఞానం లేని సంస్కృతంలో పాటలు పాడేవారు. బాబా పరిస్థితి చూసి వైద్యులు హిస్టేరియా అని నమ్మేవారు. దీంతో చేసేది లేక బాబా తల్లిదండ్రులు బాబాను పుట్టపర్తికి తీసుకు వచ్చారు. వారు బాబాను అనేకమంది వైద్యుల వద్దకు, ఆధ్యాత్మిక గురువుల వద్దకు తీసుకు వెళ్లారు. మే 23 1940లో బాబా చేసిన ఓ చర్య వల్ల బాబా తండ్రి బాబాను ఓ అద్వితీయ మహోన్నతుడుగా భావించాడు. బాబా తండ్రి ఓ కర్ర తీసుకొని నీవెవరు అని అడిగాడు. అప్పుడు బాబా తాను షిరిడీ సాయిబాబా ప్రతిరూపాన్ని అని చెప్పాడు. ఆ తర్వాత బాబా తనకు ఎవరితోనూ సంబంధం లేదని చెప్పారు. తాను షిర్డీ సాయికి ప్రతిరూపం అని చెప్పడం, తనకు ఎవరితోనూ సంబంధాలు లేవని చెప్పడంతో ఆయనకు భక్తులు తయారవడం ప్రారంభం అయింది. పద్నాలుగేళ్లకే బాబా ఆధ్యాత్మిక మార్గం పట్టారు. ఆ తర్వాత సత్యసాయి మద్రాసుకు, దక్షిణ భారతంలో పర్యటనలు ప్రారంభించారు. దీంతో తొందరగానే ఆయనకు భారీ సంఖ్యలో భక్తులు తయారయ్యారు. 1944వ సంవత్సరంలో భక్తులు బాబా స్వగ్రామం పుట్టపర్తిలో ఓ మందిరాన్ని నిర్మించారు. ఆ తర్వాత 1948లో ప్రారంభం అయిన ప్రశాంతి నిలయం 1950కి పూర్తయింది. 1957వ సంవత్సర కాలంలో బాబా ఉత్తర భారత దేశ దేవాలయాల సందర్శనకు వెళ్లారు. 1954లోనే బాబా చిన్న పాటి గ్రీన్ హాస్పిటల్ను పుట్టపర్తిలో నిర్మించారు. 1963లో బాబాకు నాలుగుసార్లు గుండెనొప్పి వచ్చింది. ఆ సమయంలో బాబా తాను మరణించాకు కర్ణాటకలో ప్రేమసాయి అవతారం ఎత్తుతానని చెప్పారు. ఆ తర్వాత 1968 జూన్ 29న బాబా మొదటిసారి విదేశాలకు వెళ్లారు. ఉగండా, నైరోబీ తదితర దేశాలకు వెళ్లారు. ఆయా దేశాలకు వెళ్లిన బాబా తాను ఏ మతపరంగా రాలేదని ప్రేమను పంచడానికే వచ్చానని చెప్పారు. తనవైపు ఎవరినీ తిప్పుకోవడానికి, ప్రలోభ పెట్టడానికి రాలేదని, కేవలం ప్రేమ పంచి, ఎవరిపై వారికి నమ్మకం కలిగించడానికే వచ్చానని ఆయా దేశాలలో చెప్పేవారు. మన రాష్ట్రం రాజధానిలో ప్రసిద్ధి పొందిన శివం మందిరాన్ని 1973లో ఎస్టాబ్లిష్ చేశారు. అలాగే 1981 జనవరి 19న చెన్నైలో సుందరం మందిరాన్ని ప్రారంభించారు. 1995లో రాయలసీమ ప్రాంతంలో బాబా నీటి ప్రాజెక్టు పనులు చేపట్టారు. 2001లో పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించారు. బాబా 2005వ సంవత్సరం నుండి వీల్ చైర్కే పరిమితం అయ్యారు. తాను దేహం కలవాడిని కాదని, దేహిని అని చెప్పారు. తాను నిర్యాణం చెందినప్పటికీ మళ్లీ పుడతానని పలు సందర్భాలలో చెప్పారు. అయితే భక్తుల ప్రార్థనలే తనకు ప్రాణం అని కూడా చెప్పారు. ప్రతి దేహం గిట్టక తప్పదని చెప్పారు. బాబా తన భజనల సీడీలను చాలా విడుదల చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది భక్తులను, వేల సేవాకేంద్రాలు, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబ (Bhagavan Sri Sathya Sai Baba)తాను స్థాపించిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లోనే గత నెల 28న మంచాన పడ్డారు. 28 రోజుల అనంతరం బాబా ఆదివారం ఏప్రిల్ 24న ఉదయం 7.40 నిమిషాలకు నిర్యాణం చెంది బాబా భక్తులలో విషాదం నింపారు.



### 22న రాష్ట్రపతి రాక..

కాగా, నవంబర్ 22న జరిగే కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వస్తారని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ వెల్లడించారు. అదేరోజు సాయంత్రం జరిగే స్నాతకోత్సవానికి.. 23న జరిగే జయంతి వేడుకలకు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ హాజరవుతారని తెలిపారు.

## విదేశాలలో సైతం బాబా సేవలు : పవన్ కళ్యాణ్



విదేశాల్లో సైతం సత్యసాయి భక్తులను చూశానన్న పవన్: ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన, ఆధ్యాత్మిక శక్తి సత్యసాయి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ అన్నారు. అత్యంత వెనకబడిన అనంత పురం జిల్లాలో ఆయన పుట్టడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోం దని పేర్కొన్నారు. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను చూ శానని పవన్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పవన్ వెల్లడించారు. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఆలోచించారని పవన్ గుర్తు చేశారు. జల్జీవన్ మిషన్ తరహాలో ఆయన అప్పట్లోనే అన్ని ఏర్పాట్లను చేశారు. అలాంటి సేవా తత్పరత ఆయనది. సచిన్ తెందూల్కర్తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. వారిలో ఐఏఎస్లు కూడా ఉండటం గమనార్హం. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొన సాగిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు."అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో సత్యసాయి బాబా జన్మించడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను నేను చూశాను. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఎప్పుడూ ఆలోచించేవారు. ఆధ్యా త్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడు సత్యసాయిబాబా. సచిన్ తెందూల్కర్తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్ర భావితం చేశారు. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తాం".డిప్యూటీ సీఎం - పవన్ కళ్యాణ్ అన్నారు.

## కొత్తగా సత్యసాయి రథోత్సవం



బాబా జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏటా వేణుగోపాలస్వామి రథోత్సవం నిర్వహించేవారు. ఈ ఏడాది కొత్తగా సత్యసాయి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేశ, విదేశాల నుంచి వచ్చిన భక్తులు సత్యసాయి దర్శనంతో పులకించారు. రథోత్సవంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యకుమార్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, కలెక్టర్ శ్యామ్ప్రసాద్, ఎస్పీ సతీశుకుమార్, సినీనటుడు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి పవిత్రభూమిలో ఏదో మహత్తు ఉంది



సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తమ అదృష్టమని ప్రధాని మోదీ అన్నారు. సత్యసాయి భౌతికంగా లేకున్నా. ఆయన ప్రేమ మనతోనే ఉందన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా ఆయన జీవించారని, భారతీయ నాగరికతకు సేవ మూల కేంద్రంన్నారు. భక్తి, జ్ఞానం, కర్మ ఈ మూడూ సేవతోనే ముడిపడి ఉంటాయన్నారు. సేవే పరమ ధర్మమని మన నాగరికత చెప్పిందని వివరించారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయని, అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు ఇదే బాబా నినాదమని, ఆయన బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తుందన్నారు. కోట్లమంది బాబా భక్తులు మానవసేవ చేస్తున్నారని, బాబా ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. చాలామంది జీవితాలను బాబా సమూలంగా మార్చేశారని, లక్షలమందిని బాబా సేవామార్గంలో నడిపించారని ప్రధాని మోదీ అన్నారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారన్నారు. 20 వేలమంది బాలికలకు ఇవాళ సురక్ష సమృద్ధి యోజన అందించారన్నారు. బాలికల ప్రగతిలో సురక్ష సమృద్ధి యోజన కీలకమైందని వివరించారు. గరీబ్ కల్యాణ్ యోజన లబ్ధిదారుల సంఖ్య వంద కోట్లకు చేరిందని, ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్లాలని ప్రధాని మోదీ సూచించారు. స్థానిక ఉత్పత్తుల మార్కెటింగ్కు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు మానవ సేవయే.. మాధవ సేవ అన్న సత్యసాయి బాబా ప్రేమ సూత్రాలు ప్రపంచం మొత్తం వినిపిస్తున్నాయని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి బాబా నిలిచారన్నారు. సత్యసాయి బోధనలు ప్రపంచానికి సన్మార్గం చూపాయని ప్రధాని మోదీ అన్నారు. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం.. వేలాది జీవితాలను మార్చేసిందన్నారు. ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన స్ఫూర్తి.. లక్షల మందిని సేవా మార్గంలో మళ్లించిందన్నారు. సమాజ సేవకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన సత్యసాయి.. తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉందన్న ప్రధాని.. సత్యసాయి స్థాపించిన సంస్థలన్నీ ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతకు ముందు ప్రశాంతి నిలయానికి చేరుకుని.. సాయి కుల్వంత్ హాల్లో సత్యసాయి మహా సమాధిని ప్రధాని దర్శించుకున్నారు .. ప్రశాంత నిలయంతో పాటు చుట్టుపక్కల ఆలయాల భవనాలన్నీ రంగు రంగుల దీపాలతో అత్యంత సుందరంగా సిద్ధం చేశారు.

**రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లల ఆవిష్కరణ :** ఈ సందర్భంగా సత్యసాయి స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, క్రికెటర్ సచిన్, సినీ నటి ఐశ్వర్య రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి బాబాబంగారు విగ్రహం

వేద మంత్రోచ్చారణలు, వేలమంది భక్తుల సాయి నామస్మరణల నడుమ వెండి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. 9.2 కిలోల బంగారంతో సిద్ధం చేసిన సత్యసాయి ఉత్సవ విగ్ర హాన్ని 31.8 అడుగుల ఎత్తయిన వెండి రథంలో ప్రతిష్ఠించి పట్టణ వీ ధుల్లో ఊరేగించారు. రథం తయారీ లో 180 కిలోల వెండిని, పూతగాకి లో బంగారాన్ని వినియోగించారు. మంగళవారం ఉదయం వేదపఠనం తో కార్యక్రమాలు మొదలవగా, విశ్వ శాంతిని కాంక్షిస్తూ మహా సమాధి వద్ద 1,100 జంటలు సామూహిక సత్య నారాయణ వ్రతం ఆచరించాయి. సాయికుల్వంత్ మందిరం నుంచి సత్యసాయి, వేణుగోపాలస్వామి, సీతారామ, హనుమాన్ ఉత్సవ విగ్రహాలను సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, వేద పండితులు తీసుకురాగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేటి జల్జీవన్ మిషన్కు నాటి సత్యసాయి పథకమే అంకురం :** విదేశాల్లో సత్యసాయి భక్తులను చాలా మందిని చూశానని ఆయన గొప్పతనం గురించి విదేశీయులు సైతం చెబుతారని పవన్ కల్యాణ్ అన్నారు. సత్యసాయి అత్యంత వెనకబడిన జిల్లాలో వెలిశారని తెలిపారు. సామాన్యుడికి తాగునీరు ఇవ్వాలని సత్యసాయి ఆలోచించారన్నారు. ఈ క్రమంలోనే తాగునీటి పథకానికి రూ.400 కోట్లు వెచ్చించారని స్పష్టం చేశారు. నేటి జల్జీవన్ మిషన్కు నాటి సత్యసాయి పథకమే అంకురమని పవన్ కల్యాణ్ కొనియాడారు. సత్యసాయి వేలమంది భక్తులను ప్రభావితం చేశారని, ఆయన ఇక్కడ పుట్టడం మన అదృష్టం అని పవన్ కల్యాణ్ అన్నారు. కోట్లాది భక్తుల ఆరాధ్య దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 1926 నవంబర్లో 23న జన్మించారు. ఆయన అసలు పేరు సత్యనారాయణ రాజు. బాబా జన్మించింది గోవర్ధనపల్లిలో అదే ఇప్పుడు పుట్టపర్తిగా మారింది. భక్తులకు షిరిడి సాయిబాబా అవతార పురుషుడిగా తనను తాను చెప్పుకున్నారు. షిరిడీ సాయిబాబా మరణించిన తర్వాత ఎనిమిదేళ్లకు బాబా జన్మించారు. సాయిబాబా జీవితంలో ఎన్ని కాంట్రవర్సీలు వచ్చినప్పటికీ ఆయన చేస్తున్న సేవలను మాత్రం ఎవరూ వేలెత్తి చూపించలేక పోయారు. బాబా గోల్డు రింగ్స్, విబూది సృష్టించి భక్తులకు కానుకలుగా ఇచ్చేవారు.

**మేజర్ న్యూస్ పుట్టపర్తి**

## విశ్వశాంతి, సర్వమానవ సేవా మార్గం



విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం ఆయనని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచమంతా ప్రేమను పంచిన మహానుభావుడు సత్యసాయి బాబా అని తెలిపారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలి:అంతేకాకుండా దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని చంద్రబాబు తెలియజేశారు. ట్రస్ట్కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగం గా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు అన్నారు. "మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం సత్యసాయి. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకో వాలి. సత్యసాయి చూపిన మార్గంలో అందరూ ముందుకెళ్లాలి"అన్నారు చంద్రబాబు



## పాల్గొన్న ప్రముఖులు

సత్యసాయి శత జయంత్యుత్సవం నేపథ్యంలో పుట్టపర్తికి పలువురు ప్రముఖులు వచ్చేసారు. ప్రదాని మోడీ తో పాటు సీఎం చంద్రబాబు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, విద్యాశాఖ మంత్రి లోకేశ్, క్రికెటర్ సచిన్ తెందూల్కర్, సినీనటి ఐశ్వర్యరాయ్ ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్, మంత్రులు అనగాని సత్య ప్రసాద్, పయ్యావుల కేశవ్ హాజరయ్యారు ప్రధాని పర్యటన దృష్ట్యా అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. డీజీపీ హరీశ్కుమార్ గుప్తా దగ్గరుండి బందోబస్తును పర్యవేక్షించారు.

# 130 కోట్ల గుండెలు బద్దలైన రోజు



● నవంబర్ 19 గాయం ఇంకా మానలేదు!
● రోహిత్, కోహ్లీ బ్యాటింగ్ చూసి కప్పు మనదే అను కున్న అభిమానులు
● ఆశలను అడియాసలు చేసిన రోజు

2023 నవంబర్ 19. ఆ రోజు ఉదయం ఆకాశం ఎంత నిర్మలంగా ఉందో, భారతీయుల ఆశలు కూడా అంతే స్వచ్ఛంగా ఉన్నాయి. అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియం వైపు దారులు మొత్తం నీలి రంగులో మారిపోయాయి. ప్రతీ ఒక్కరి కళ్లలో ఒకటే కల ఈసారి వరల్డ్ కప్ మనదే అని. కానీ, విధి రాసిన స్క్రిప్ట్ వేరేలా ఉందని అప్పుడు ఎవరికీ తెలియదు. ఆ రోజు స్టేడియంలో ప్రత్యక్షంగా చూసిన ఆ చేదు జ్ఞాపకాలు, ఆ ఎమోషన్స్, ఆ నిశ్శబ్దం ఇప్పటికీ ఒక పీడకలలా వెంటాడుతూనే ఉన్నాయి. అసలు ఆ రోజు ఏం జరిగిందో ఒకసారి ఆ జ్ఞాపకాల్లోకి వెళ్దాం.

**నీలి సముద్రంలా స్టేడియం :** ఆ రోజు అహ్మదాబాద్ గుండె చప్పుడు "ఇండియా.. ఇండియా". రైళ్లు, బస్సులు కిక్కిరిసిపోయాయి. ముంబయి నుంచి వచ్చిన రైలులో అయితే ఇసుక వేస్తే రాలని జనం. అందరి నోట ఒకటే మాట "కోహ్లీ సెంచరీ కొడతాడు, రోహిత్ ఆసీస్ బౌలర్లను ఉతికేస్తాడు, షమీ వికెట్లు తీస్తాడు". స్టేడియం మెట్రోలో ఊపిరి ఆడనంత రద్దీ ఉన్నా, మొహంలో మాత్రం వరల్డ్ కప్ గెలుస్తామన్న ధీమా కనిపించింది. కానీ ఆ రోజు ఉదయమే ఒక అశుభ సంకేతం కనిపించింది. ఒక ఫ్యాన్ 2003 వరల్డ్ కప్ జెర్సీ వేసుకొని వచ్చాడు. అది చూడగానే ఎందుకో గుండెలో చిన్న భయం. ఆ పాత గాయం మళ్లీ రేగుతుందేమో అనిపించింది. టాస్ గెలిచిన కమిన్స్ ఫీల్డింగ్ ఎంచుకున్నప్పుడు స్టేడియం మొత్తం నవ్వింది వాళ్లు ఓటమిని కోరి తెచ్చుకున్నారని. కానీ అసలు కథ అప్పుడే మొదలైంది.

**రోహిత్ విధ్వంసం- విరాట్ పోరాటం కానీ!**
మ్యాచ్ మొదలైంది. స్టార్క్ బౌలింగ్లో రోహిత్ శర్మ కొట్టిన షాట్లు చూస్తుంటే కప్పు మనదే అనిపించింది. గిల్ త్వరగా ఔటైనా, కోహ్లీ క్రీజులోకి రాగానే స్టేడియం దద్దరిల్లింది. కోహ్లీ, రోహిత్ ఆడుతుంటే ఆసీస్ బౌలర్లు ఏమీ చేయలేరని అనిపించింది. స్కోరు బోర్డు పరుగులు పెడుతోంది. కానీ ట్రావిస్ హెడ్ పట్టిన ఆ ఒక్క క్యాచ్ మ్యాచ్ గమనాన్ని మార్చేసింది. గ్లెన్ మాక్స్ వెల్ బౌలింగ్లో రోహిత్ భారీ షాట్కి ప్రయత్నించి క్యాచ్ ఇచ్చాడు. అక్కడితో మొదలైంది అసలు టెన్షన్. ఆ తర్వాత కమిన్స్, శ్రేయస్ అయ్యర్ను ఔట్ చేయడం, కోహ్లీ దురదృష్టవశాత్తు బౌల్డ్ అవ్వడం స్టేడియంలో నిశ్శబ్దం ఆవరించింది. 240 పరుగులకే టీమ్ఇండియా ఆలౌట్ అయ్యేసరికి అప్పటి వరకు ఉన్న ఉత్సాహం ఆవిరైపోయింది.

**సైలెన్స్తో పాట్ కమిన్స్ చెప్పి మరీ కొట్టాడు!**
మిడ్ ఇన్నింగ్స్లో "లెహ్రా దో" పాట స్టేడియంలో మార్మోగింది. బుమ్రా, షమీ ఉన్నారు కదా అని ఇంకా ఏదో ఆశ బలంగా కనిపించింది. అనుకున్నట్లే బుమ్రా, షమీ ఆరంభంలోనే వికెట్లు తీసి ఆసీస్ను భయపెట్టారు. స్మిత్ ఔటైనప్పుడు స్టేడియం మొత్తం లేచి గంతులు వేసింది. కానీ, అప్పుడే క్రీజులోకి వచ్చాడు ట్రావిస్ హెడ్. మెల్లగా ఆడుతూనే కొంప ముంచాడు. ప్రెస్ మీట్లో పాట్ కమిన్స్ చెప్పినట్లే లక్ష మందిని సైలెంట్ చేయించాడు. ప్రతి బౌండరీ మన గుండెల్లో బాకులా దిగింది. హెడ్ సెంచరీ కొట్టేసరికి టీమ్ఇండియా ఓటమి ఖాయమైపోయింది.

**నవ్వుతూ ప్రాణం తీసేశాడు ట్రావిస్ హెడ్!**
మ్యాచ్ ఇంకా ముగియక ముందే ఫ్యాన్స్ స్టేడియం విడిచి వెళ్లిపోవడం మొదలుపెట్టారు. కళ్ల ముందే కప్పు పోతుంటే చూడలేక, ఆ బాధను తట్టుకోలేక చాలామంది ఏడ్చేశారు. ట్రావిస్ హెడ్ నవ్వుతూనే మన కలలన్నింటినీ కూల్చేశాడు. ప్రధాని మోదీ చేతుల మీదుగా కమిన్స్ కప్పు తీసుకుంటుంటే మన ప్లేయర్లు కన్నీళ్లు దాచుకుంటూ డ్రెస్సింగ్ రూమ్కి వెళ్లడం చూసి గుండె తరుక్కుపోయింది. ఒక అద్భుతమైన కల ఒక పీడకలలా ముగిసింది. ఆ నవంబర్ 19 రాత్రి కోట్లాది మంది భారతీయులకు నిద్రలేని రాత్రిగా మిగిలిపోయిందని చెప్పవచ్చు.

# వరల్డ్ కప్ ఫైనల్ హీరోలు

## రే-ప్లేయర్ ఆఫ్ది మ్యాచ్ లిస్ట్ ఇదీ

3 వన్డే వరల్డ్ కప్ టైటిల్స్ గెలిచిన ఇండియా – ఆ మూడు ఫైనల్స్లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ఎవరికి వచ్చింది? వరల్డ్ కప్ గెలవడం ఒక ఎత్తయితే, ఫైనల్ లాంటి హై టెన్షన్ మ్యాచ్లో ఒత్తిడిని తట్టుకుని, అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలవడం మరో ఎత్తు. ఆ ఒక్క పెర్ఫార్మెన్స్ వాళ్ల పేరును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖిస్తుంది. టీమ్ఇండియా ఇప్పటివరకు మూడుసార్లు (రెండు పురుషుల, ఒక మహిళల) వన్డే వరల్డ్ కప్ గెలిచింది. ఆ మూడు ఫైనల్స్లోనూ జట్టును గెలిపించిన ఆ అసలు సిసలైన హీరోలు ఎవరో, ఫైనల్లో వాళ్లు చేసిన మ్యాజిక్ ఏంటో ఇప్పుడు చూద్దాం.

1. మొహిందర్ అమర్నాథ్ (1983 ఫైనల్) : 1983లో కపిల్ దేవ్ కెప్టెన్సీలో ఇండియా మొదటిసారి వరల్డ్ కప్ గెలిచి చరిత్ర సృష్టించింది. ఆ ఫైనల్లో అసలు సిసలైన ఆల్ రౌండ్ హీరో మొహిందర్ అమర్నాథ్. మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా కేవలం 183 పరుగులకే ఆలౌట్ అయింది. ఆ స్కోరులోనూ అమర్నాథ్ 80 బంతులు ఎదుర్కొని 3 ఫోర్లతో 26 పరుగులు చేశాడు. ఆ పిచ్కు అలాగే మ్యాచ్ పరిస్థితిని బట్టి చూస్తే అది కూడా కీలకమైన ఇన్నింగ్స్. ఆ తర్వాత, 184 పరుగుల టార్గెట్తో బరిలోకి దిగిన వెస్టిండీస్ను తన బౌలింగ్తో వణికించాడు. కేవలం 7 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనకు అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

2. మహేంద్ర సింగ్ ధోనీ (2011 ఫైనల్)
28 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో ఇండియా 2011లో రెండోసారి వరల్డ్ కప్ గెలిచింది. ఫైనల్లో శ్రీలంక 275 పరుగుల భారీ టార్గెట్ను సెట్ చేసింది. ఛేజింగ్లో సచిన్, సెహ్వాగ్ త్వరగా ఔట్ అవ్వడంతో ఇండియా కష్టాల్లో పడింది. ఆ టైమ్లో, గౌతమ్ గంభీర్తో కలిసి కెప్టెన్ ధోనీ ఆడిన ఇన్నింగ్స్ చరిత్రలో నిలిచిపోయింది. ఒత్తిడిని చిరునవ్వుతో జయిస్తూ, కేవలం 79 బంతుల్లోనే 91 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివరికి ఆ ఐకానిక్ సిక్సర్తో మ్యాచ్ను ముగించాడు. ఈ చారిత్రాత్మక కెప్టెన్ ఇన్నింగ్స్కు ధోనీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.



3. షెఫాలీ వర్మ (2025 ఫైనల్)
112 ఏళ్ల మహిళల క్రికెట్ కలను నెరవేరుస్తూ, హర్మన్ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో ఇండియా 2025లో తొలిసారి మహిళల వన్డే వరల్డ్ కప్ గెలిచింది.ముంబయిలో సౌతాఫ్రికాతో జరిగిన ఈ ఫైనల్లో అసలు హీరో షెఫాలీ వర్మ. నిజానికి, షెఫాలీ ఈ వరల్డ్ కప్కు మొదట ఎంపిక కాలేదు. లీగ్ స్టేజ్ ఫైనల్లో ఓపెనర్ ప్రతికా రావల్ గాయపడటంతో, రీప్లేస్మెంట్గా సెమీస్, ఫైనల్ కోసం జట్టులోకి వచ్చింది. సెమీస్లో ఫెయిల్ అయినా, ఫైనల్లో మాత్రం విశ్వరూపం చూపించింది. మొదట బ్యాటింగ్లో 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసి ఇండియా 298 పరుగుల భారీ స్కోరు చేయడానికి కారణమైంది. ఆ తర్వాత, బౌలింగ్లో కూడా 2 కీలక వికెట్లు (2/36) తీసి ఆల్ రౌండ్ షోతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకుంది.

# 2026 ఫుట్బాల్ వరల్డ్ కప్ జట్లు



ఫిఫా వరల్డ్కప్ కోసం ఫుట్బాల్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది జూన్లో ప్రారంభం కానున్న పురుషుల ఫుట్బాల్ ప్రపంచకప్లో 48 జట్లు ఆడనున్నాయి. ఇందుకోసం క్వాలిఫైయింగ్ పోటీలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 34 జట్లు సాకర్ కప్లో ఆడేందుకు అర్హత సాధించాయి. ఇంకా 14 స్థానాలు ఖరారు కావాల్సి ఉంది. ఫిఫా చరిత్రలో మొదటిసారిగా మూడు దేశాలు (అమెరికా, కెనడా, మెక్సికో) ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నాయి. 16 వేదికల్లో మ్యాచ్లు జరగనున్నాయి. సాకర్ కప్ 2026.. జూన్ 11న ప్రారంభమై, జూలై 19న ముగుస్తుంది. ఆతిథ్య దేశాలు అమెరికా, కెనడా, మెక్సికో.. క్వాలిఫైయింగ్ మ్యాచ్లు ఆడకుండానే వరల్డ్కప్కు అర్హత సాధించాయి. కేప్ వెర్డే, కురాకావో, జోర్డాన్, ఉజ్బెకిస్తాన్ తొలిసారిగా సాకర్ బరిలో నిలిచాయి. 2022లో మూడవ టైటిల్ను గెలుచుకున్న అర్జెంటీనా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పోటీకి దిగుతుంది. ఇంగ్లండ్, స్పెయిన్, ఫ్రాన్స్, బ్రెజిల్ వంటి అగ్రశేణి జట్లు ఇప్పటికే అర్హత సాధించి పోటీకి సై అంటున్నాయి. 8 క్వాలిఫైయింగ్ మ్యాచ్లు ఆడిన ఇంగ్లండ్ ఎనిమిదింటిలోనూ గెలిచి జోరు మీద ఉంది.27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత నార్వే జట్టు వరల్డ్కప్కు అర్హత సాధించింది. గ్రూప్ 'ఐ'లో జరిగిన చివరి మ్యాచ్లో పటిష్టమైన ఇటలీ జట్టును 4-1 గోల్స్ తేడాతో ఓడించింది. 24 పాయింట్లతో గ్రూప్ టాపర్గా నిలిచి 1998 తర్వాత మళ్లీ ప్రపంచకప్ రేసులో నిలిచింది. గ్రూప్ 'ఎఫ్' నుంచి పోర్చుగల్ వరుసగా ఏడోసారి వరల్డ్కప్ బెర్త్ దక్కించుకుంది. 2010లో టోర్నమెంట్కు ఆతిథ్యం ఇచ్చిన దక్షిణాఫ్రికా 15 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రపంచ కప్లో అడుగుపెట్టింది. ఆఫ్రికా నుంచి 9, ఆసియా నుంచి 8, యూరప్ నుంచి 7, దక్షిణ అమెరికా నుంచి 6 జట్లు ఇప్పటివరకు అర్హత సాధించాయి.ఫుట్బాట్ ప్రపంచ కప్ 2026కు అర్హత సాధించిన జట్లు ఇవే ఫిఫా ప్రపంచ కప్ కోసం డ్రా డిసెంబర్ 5న వాషింగ్టన్ లోని కెన్నెడీ సెంటర్లో జరుగుతుంది. 2026 ప్రపంచ కప్ జూన్ 11న ప్రారంభమవుతుంది. మెక్సికో నగరంలోని ఎస్టాడియో అజ్టెకా స్టేడియంలో మొదటి మ్యాచ్ జరుగుతుంది. జూలై 19న న్యూజెర్సీలోని మెట్ లైఫ్ స్టేడియంలో ఫైనల్ జరుగుతుంది.చదవండి: ప్రపంచ కప్కు అర్హత సాధించే 48 జట్లతో నాలుగు చొప్పున 12 గ్రూపులుగా విభజిస్తారు. పాయింట్ల ఆధారంగా ప్రతి గ్రూప్ నుంచి రెండు జట్లు నాకౌట్ దశకు చేరుకుంటాయి. టోర్నమెంట్లో టాప్ 4లో నిలిచిన జట్లు సెమీఫైనల్ ఆడతాయి. ఇందులో నెగ్గిన జట్లు టైటిల్ కోసం పోటీ పడతాయి. మూడో స్థానం కోసం సెమీస్లో ఓడిన రెండు జట్ల మధ్య పోటీ ఉంటుంది.




# ప్రీతి పన్ వర్ సంచలనం



గ్రేటర్ నోయిడా: ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ టోర్నమెంట్లో భారత బాక్సర్ ప్రీతి పన్వర్ సంచలన విజయం నమోదు చేసుకుంది. మహిళల 54 కేజీల విభాగంలో మూడుసార్లు ప్రపంచ చాంపియన్, టోక్యో ఒలింపిక్స్ పతక విజేత హువాంగ్ సియావో వెన్ (చైనీస్ తైపీ)ను ప్రీతి చిత్తు చేసింది. మంగళవారం ప్రీతితో పాటు మరో ఎనిమిది మంది భారత బాక్సర్లు ఫైనల్కు అర్హత సాధించారు. 22 ఏళ్ల ప్రీతి బౌట్ ప్రారంభం నుంచి ప్రత్యర్థిపై పంచ్ల వర్షం కురిపించింది. చైనీస్ తైపీ బాక్సర్ను కోలుకోనివ్వకుండా వరుస పంచ్లతో పాయింట్లు సాధించింది. 'హువాంగ్ వెన్ ప్రపంచ చాంపియన్ అనే విషయం తెలుసు. వరల్డ్ చాంపియన్గా ఎదగాలంటే చాంపియన్లను మట్టికరిపించాల్సిందే. అదే ఆలోచనతో బౌట్లో అడుగుపెట్టా. వంద శాతం కష్టపడ్డా. సొంత అభిమానుల మధ్య విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది. ఇక ముందు కూడా ఇదే జోరు కొనసాగిస్తా' అని ప్రీతి వెల్లడించింది. ఇతర బౌట్లలో అరుంధతి చౌదరీ, మీనాక్షి హుడా, అభినాశ్ జమ్వాల్, అంకుష్ పంఘాల్, నుపుర్ షెరాన్, నరేందర్ బెర్వాల్, పర్వీన్ కూడా విజయాలతో ఫైనల్కు చేరారు. లియోనీ లెర్ప్రై అరుంధతి విజయం సాధించగా... ప్రపంచ చాంపియన్ మీనాక్షి (48 కేజీలు) 5–0తో బాక్ చొ రాంగ్ (కొరియా)పై గెలుపొందింది. ఎల్విన్ అలీవ్ (ఉక్రెయిన్)పై అభినాశ్ (65 కేజీలు), డానియల్ (కజకిస్తాన్)పై నరేందర్ (90కేజీలు) విజయాలు సాధించారు. 80 కేజీల విభాగంలో అంకుష్ 5%–0తో మార్లోన్ సెవెహౌన్ (ఆస్ట్రేలియా)పై గెలవగా... 80కేజీల విభాగంలో నుపుర్... ఉక్రెయిన్ బాక్సర్ మారియా లవ్చిన్స్కాను చిత్తు చేసింది. పర్వీన్ 3–2 తేడాతో అనెటా ఎల్బిటా (పోలాండ్)పై నెగ్గింది. సవీటి బూరా (75 కేజీలు) ఆస్ట్రేలియా బాక్సర్ ఎమ్మా సూ గ్రీన్ట్రీ చేతిలో ఓడగా... నవీన్ కాంస్య పతకంతో టోర్నమెంట్ను ముగించాడు. రెండు సార్లు ప్రపంచ చాంపియన్, తెలంగాణ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ (51 కేజీలు) నేడు బరిలోకి దిగనుంది.

# అర్జున్ ఇరిగేశి టైబ్రేక్కు




ఫిడే' ప్రపంచ కప్ చెస్ టోర్నమెంట్లో భారత ఆటగాడు అర్జున్ ఇరిగేశి క్వార్టర్ ఫైనల్ పోరు 'టైబ్రేక్'కు చేరింది. అర్జున్, చైనా గ్రాండ్మాస్టర్ వె యి మధ్య మంగళవారం జరిగిన రెండో గేమ్ 32 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. వీరి మధ్య సోమవారం జరిగిన తొలి గేమ్ కూడా సమంగా ముగిసింది. దాంతో ఫలితం తేల్చేందుకు బుధవారం 'టైబ్రేక్' నిర్వహిస్తారు. రెండో గేమ్లో తెల్ల పావులతో బరిలోకి దిగిన అర్జున్ పలు సందర్భాల్లో ఆధిక్యం ప్రదర్శించినా... దానిని చివరి వరకు నిలబెట్టుకోలేకపోయాడు. ఈ టోర్నీలో మిగిలిన ఎనిమిది మంది ఆటగాళ్లలో అత్యుత్తమ ర్యాంకింగ్ ఉన్న అర్జున్ మిడిల్ గేమ్ను చూస్తే గెలుపు ఖాయమనిపించింది. కానీ కీలక దశలో ఒక ఎత్తును తప్పుగా వేయడంతో దీనిని వె యి సమర్థంగా వాడుకొని తప్పించుకోగలిగాడు. ఆ తర్వాత 'డ్రా' తప్ప మరో ఫలితానికి అవకాశం లేకపోయింది. అయితే ర్యాపిడ్ ఫార్మాట్లో అర్జున్కు ఎక్కువ విజయావకాశాలు ఉన్నాయి. మరో క్వార్టర్ ఫైనల్లో అలెగ్జాండర్ డొన్చెంకో (జర్మనీ)ను నాదిర్బెక్ యాకుబోవ్ (ఉజ్బెకిస్తాన్) సెమీఫైనల్లోకి అడుగు పెట్టాడు. ఆండ్రీ ఎసిపెంకో (రష్యా), స్యామ్ షాంక్లాండ్ (అమెరికా) మధ్య...జోస్ మార్టినెజ్ (మెక్సికో), జవోఖిర్ సింద్రోవ్ (ఉజ్బెకిస్తాన్) మధ్య జరిగిన రెండో గేమ్లు కూడా 'డ్రా' ముగిశాయి. దాంతో ఈ రెండు మ్యాచ్లలో కూడా సెమీస్ చేరేదెవరో నేడు జరిగే 'టైబ్రేక్'లోనే తేలనుంది.

# ఇండియన్ పికిల్ బాల్ లీగ్ తొలి సీజన్

### సిటీ జట్టు తో హైదరాబాద్ రాకెట్ -స్పోర్ట్ లెగసీ




హైదరాబాద్, టైమ్స్ గ్రూప్ ప్రారంభించిన మరియు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ గుర్తించిన ఇండియన్ పికిల్బాల్ అసోసియేషన్ ఆమోదించిన భారతదేశపు ఏకైక అధికారిక పికిల్బాల్ లీగ్ అయిన ఇండియన్ పికిల్బాల్ లీగ్ తొలి ఎడిషన్ కోసం ఐదు నగర ఆధారిత జట్లలో హైదరాబాద్ అధికారికంగా తన స్థానాన్ని సంపాదించుకుంది. కొత్త యుగ క్రీడలను స్వీకరించడంలో నగరం యొక్క ప్రారంభ నాయకత్వం దాని ఫ్రాంచైజీ, హైదరాబాద్ రాయల్స్ ముందున్న లీగ్లో బలంగా ఉంది.రాకెట్-స్పోర్ట్ ఎక్సలెన్స్ను నిరంతరం పెంపొందించిన నగరం నుండి వచ్చిన హైదరాబాద్ చేరిక కి గణనీయమైన ఊపునిస్తుంది. నగరం యొక్క సాంకేతికత ఆధారిత వృద్ధి మరియు యువత క్రీడా జనాభాతో జతకట్టి, పికిల్బాల్ ఇక్కడ సహజ నివాసాన్ని కనుగొంది, కార్పొరేట్ క్యాంపస్లు, కమ్యూనిటీలు మరియు క్లబ్లలో దృశ్యమానతను పొందుతోంది. డిసెంబర్ 1-7, 2025 వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలోని కెడి జాదవ్ ఇండోర్ హాల్లో పికిల్బాల్ కీర్తి కోసం హైదరాబాద్ జట్టు గురుగ్రామ్, ముంబై, చెన్నై మరియు బెంగళూరు జట్లతో పోటీపడనుంది.ఫ్రాంచైజీలను స్వాగతిస్తూ, టైమ్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ జైన్ మాట్లాడుతూ: "ఈ జట్లు ఇండియన్ పికిల్బాల్ లీగ్ను నిర్వచించే స్థాయి, ఆశయం మరియు జాతీయ పరిధిని సూచిస్తాయి. కలిసి, వారు భారతదేశ క్రీడా దృశ్యంలో పికిల్బాల్ను ఆధునిక ఆటగాడిగా మార్చడంలో సహాయపడే తాజా పోటీ స్ఫూర్తిని తీసుకువస్తార డిజిటల్ పరివర్తన మరియు వ్యూహాత్మక ఐటి పరిష్కారాలలో నిమగ్నమైన చురుకైన, సాంకేతికత-కేంద్రీకృత సంస్థ అయిన ఒపెరామ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా హైదరాబాద్ ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రధాన టెక్ హబ్లలో పనిచేస్తున్న ఈ కంపెనీ నగరం యొక్క ఆవిష్కరణ-ఆధారిత గుర్తింపును ప్రతిబింబిస్తుంది.

suryachitramagazine@gmail.com



## ఇన్వెస్టిగేటివ్ పర్సనల్ డ్రామా మఫ్టీ పోలీస్

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జ – ఐశ్వర్య రాజేష్‌ల పోలీస్ ఇన్వెస్టిగేటివ్ పర్సనల్ డ్రామా "తీయవర్ కులై నడుంగ" తెలుగులో "మఫ్టీ పోలీస్"గా ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో జియస్టార్ అర్ట్స్ బ్యానర్ పై జి. అరుల్ కుమార్ నిర్మించిన ఈ తమిళ చిత్రాన్ని... తెలుగులో "మఫ్టీ పోలీస్" పేరుతో ప్రముఖ నిర్మాత ఎ. ఎన్. బాలాజీ... శ్రీలక్ష్మీజ్యోతి క్రియేషన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు.





ఒక రచయిత హత్య నేపధ్యంలో పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రంలో పర్సనల్ డ్రామాకు పెద్ద పీట వేయడం విశేషం. అలాగే ఇటీవలకాలంలో పిల్లల పాలిట భూతంలా మారిన ఆటిజం వ్యాధి గురించి కూడా ఇందులో చర్చించి ఉండడం గమ నార్హం. ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్న శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ అధినేత ఎ. ఎన్. బాలాజీ మాట్లాడుతూ... "యాక్షన్ కింగ్ అర్జున్ – ఐశ్వర్య రాజేష్ అలియాస్ భాగ్యంలకు తెలుగునాట ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకుని అత్యధిక థియేటర్లలో "మఫ్టీ పోలీస్" చిత్రాన్ని విడు దల చేస్తున్నాం. ఈ సినిమాలో యాక్షన్‌తోపాటు పర్సనల్ డ్రామా కూడా చాలా ఆసక్తికరంగా ఉం టుంది. తమిళంతోపాటు తెలుగులోనూ అసాధారణ విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించే అద్భుత అవకాశాన్ని నాకు అందించిన జి.అరుల్ కుమార్‌కి, ఈ చిత్రాన్ని అత్యద్భు తంగా తీర్చిదిద్దిన దర్శకుడు దినేష్ లక్ష్మణన్‌లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అన్నారు.

## 'ప్రేమంటే' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను - నాగ చైతన్య

శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, స్పిరిట్ మీడియా బ్యానర్ల మీద సొనాలి నారంగ్ సమర్పణలో నారాయణ్ దాస్ కె. నారంగ్ దివ్యాశీస్సులతో జాన్వీ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు సంయు క్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమంటే'. థ్రిల్లు ప్రాప్తిరస్తు అనేది ఉప శీర్షిక. ఈ మూవీలో ప్రియదర్శి, ఆనంది జంటగా నటించారు. ఈ సినిమాకు నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, ఆదిత్య మేరుగు సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ మూవీ నవంబర్ 21న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో లవ్ ట్రోట్టర్ ఈవెంట్‌ను




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ సామ్రాట్ నాగ చైతన్య, సెన్సేషనల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో...నాగ చైతన్య మాట్లాడుతూ .. 'నారాయణ్ దాస్ కె నారంగ్ గారు, సునీల్ నారంగ్ గార్ల వారసత్వాన్ని జాన్వీ ముందుకు తీసుకు వెళ్తున్నారు. వీరి బ్యానర్‌లో 'లవ్ స్టోరీ' లాంటి మంచి సినిమాను చేయడం, వారి ద్వారానే శేఖర్ కమ్ముల పరిచయం అవ్వడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇప్పుడు మళ్లీ 'ప్రేమంటే' అనే లవ్ స్టోరీ చిత్రాన్ని ప్రమోట్ చేసేందుకు రావడం ఆనందంగా ఉంది. నవనీత్ మంచి పాయింట్‌తో కొత్త ప్రేమ కథను అందివ్వబోతోన్నారు. ప్రియ దర్శి మంచి నటుడు. అన్ని రకాల పాత్రల్ని అద్భుతంగా పోషిస్తున్నారు. ఆనంది 'కస్టడీ' చిత్రంలో ఓ చిన్న పాత్రలో నటించారు. ఆమె మంచి నటి. సుమ గారిని ఇలాంటి ఓ మంచి పాత్రలో చూడటం ఆనం దంగా ఉంది. 'ప్రేమంటే' సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. నవంబర్ 21న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.

## వరంగల్, ఖమ్మం జిల్లా మధ్య ఉండే ఓ ఊరి ఘటనే "రాజు వెడ్స్ రాంబాయి" - ప్రొడ్యూసర్ సాయికృష్ణ

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి



నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్‌పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ప్రొడ్యూసర్ సాయి కృష్ణ సినిమా హైలైట్స్ తెలిపారు.

ఓటీటీ అంటే పెద్దలు మాత్రమే చూడగలిగే కంటెంట్ ఉంటుందనే అభిప్రాయం ఉంది. మేము ఆ ట్రెండ్ ను బ్రేక్ చేస్తూ ఈటీవీ విన్‌లో సకుటుంబంగా చూసే సినిమాలను, సిరీస్ లను అందిస్తున్నాం. ఆ క్రమంలోనే 90'S ఎ మిడిల్ క్లాస్ బయోపిక్, ఎయిర్, అనగనగ, లిటిల్ హార్ట్స్ వంటి మూవీస్ చేశాం. అప్పట్లో ఉషాకిరణ్ మూవీస్ సకుటుంబంగా చూసే సినిమాలు నిర్మించేవి. ఆ బ్యానర్‌కు మోడరన్ ఎక్స్టెన్షన్‌లా ఈటీవీ విన్ ను తీర్చిదిద్దుతున్నాం. మన దేశంలో మిడిల్ క్లాస్ ప్రజలు ఎక్కువ. వారికి కనెక్ట్ అయ్యేలా మన చుట్టూ జరుగుతున్న స్టోరీస్ నే నిర్మిస్తున్నాం. "రాజు వెడ్స్ రాంబాయి" స్క్రిప్ట్ విన్నప్పుడు కూడా ఇది మన నేటివ్ కథ అనిపించింది.

వరంగల్, ఖమ్మం జిల్లా మధ్య ఉండే ఓ ఊరిలో జరిగిన ఘటన నేపథ్యంగా "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా ఉంటుంది. ఈ ఘటన గురించి నేను కూడా విన్నాను. దర్శకుడు సాయిలు స్క్రిప్ట్ చెప్పాక డెమో షూట్ చేయమన్నాం. ఆయన చేసిన కొన్ని సీన్స్ చూసి మూవీ బాగా చేయగలడు అనే నమ్మకం కలిగింది. ఏడాదిన్నర కిందట ఈ చిత్రాన్ని ప్రారంభించాం. వాతావరణ పరిస్థితుల వల్ల కొంత షూటింగ్ ఆలస్యమైంది. అలాగే ఆ ఊరి ప్రజలు షూటింగ్ కు నిరాకరించారు. మళ్లీ వాళ్లను ఒప్పించి షూటింగ్ చేశాం. ఈ ప్రాజెక్ట్ మా దగ్గరకు వచ్చాక కథలో పెద్దగా మార్పులేమీ చేయలేదు. వాస్తవంగా జరిగిన ఘటన ఆధారంగా చేసిన క్లైమాక్స్ ను మేము ఒప్పుకుంటామో లేదో అని పెట్టకుండా మరో క్లైమాక్స్ షూట్ చేసి చూపించారు. మేము ఒరిజినల్ క్లైమాక్స్ ఉంటేనే బాగుంటుందని తీసుకున్నాం. దర్శకుడు సాయిలు సినిమాను రూపొందించిన విధానం చూస్తే ఆ మూవీలో ఇలాంటి దుర్ఘటనను తెరకెక్కించారా అని అనిపించదు. కొన్ని డైలాగ్స్ మరీ ఆ ఊరు, ఆ చుట్టుపక్కల వాళ్లకే అర్థమయ్యేలా ఉన్నాయని వాటిని వద్దని ఆడియెన్స్ అందరికీ అర్థమయ్యే మాటల్ని పెట్టించాం. దర్శకుడు సాయిలులో ఉన్న నిజాయితీ, ఇన్నోసెన్స్, ప్యూరిటీ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. సినిమా చూస్తున్నంతసేపు మనం ఒక ఊరిలో కూర్చుని చూస్తున్నట్లు ఉంటుంది. దర్శకుడిగా అతనికి పూర్తి క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చాం. ఈ సినిమాకు అనుకున్నదాని కంటే కొంత ఎక్కువ బడ్జెట్ అయ్యింది. ఎక్కువ భాగం ఊరిలోనే షూటింగ్ చేశాం. దాదాపు అంతా కొత్తవాళ్లే మా సినిమాను వర్క్ చేశారు.

## డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్ల దోపిడీకి వ్యతిరేకంగా మహా ధర్నా

తెలంగాణ ఫిలింఛాంబర్ ఆధ్వర్యంలో డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్స్ క్యూబ్, యుఎఫ్ఓ, పీఎక్స్ డీ అధిక యూజర్ ఛార్జీలు, సినిమా థియేటర్స్‌లో తినుబండారాల రేట్స్, సినిమా పైరసీకి వ్యతిరేకంగా తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయం దగ్గర మహాధర్నా నిర్వహించారు. టీఎఫ్ సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ సారథ్యంలో జరిగిన ఈ మహాధర్నాలో నిర్మాతలు లయన్ సాయి వెంకట్, గురురాజ్, డీఎస్ రెడ్డి, రవి, నటుడు, హీరో సన్నీ, దర్శకుడు సిరాజ్ తో పాటు పలువురు దర్శక నిర్మాతలు, ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎఫ్ సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – తెలుగు సినిమా పరిశ్రమలోని ముగ్గురు ప్రొడ్యూసర్స్ తమ స్వార్థంతో చేస్తున్న నిర్వాకాల వల్ల చిన్న సినిమా మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. సినిమాను థియేటర్స్ లో ప్రదర్శించే డిజిటల్ కంటెంట్ ప్రొవైడర్స్ క్యూబ్, యూఎఫ్ వో, పీఎక్స్ డీ తెలుగు నిర్మాతల నుంచి వారానికి పది వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. దీంతో ఒక్కో సినిమా రిలీజ్ కు కనీసం పది లక్షల రూపాయలు నిర్మాతలు భారాన్ని మోయాల్సివస్తోంది.




## మాస్ ఆడియన్స్‌ను ఉర్రూతలూగించేలా 'జాజికాయ' సాంగ్

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్స్, ఫస్ట్ సింగిల్ తాండవం అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు సృష్టించాయి. ఈ మూవీ డిసెంబర్ 5న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో మేకర్స్ మరో సాంగ్‌ను రిలీజ్ చేశారు. అఖండ– 2 నుంచి సెకండ్ సింగిల్‌గా 'జాజికాయ' అంటూ సాగే పవర్‌ఫుల్ మాస్ డ్యాన్స్ నెంబర్ రిలీజ్ అయింది.



ఈ పాటను ప్రముఖ లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్ అత్యద్భుతమైన క్యాచీ లిరిక్స్‌తో రాయగా..స్టార్ సింగర్స్ శ్రేయాఘోషల్, బ్రిజేష్ శాండిల్యా ఎంతో ఎనర్జిటిక్‌గా పాడారు. మ్యూజిక్ సెన్సేషన్ తమన్ థియేటర్స్ దద్దరిల్లేలా పాటని కంపోజ్ చేశారు. గ్రాండ్ సెట్‌లో షూట్ చేసిన ఈ సాంగ్‌లో బాలకృష్ణ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ఫ్యాన్స్‌ని అద్భుతంగా అలరించనున్నాయి. భాను మాస్టర్ కంపోజ్ చేసిన బాలయ్య ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. వైజాగ్‌లోని జగదాంబ థియేటర్‌లో గ్రాండ్‌గా జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణతో పాటు డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్త తదితరులు హాజరై ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ మాట్లా డుతూ.."సింహాచలం అప్పన్న ఆశీస్సులు తీసుకుని ఇక్కడికి వచ్చాం. మొన్న మన దెబ్బేంటో ముంబైలో హిందీవాళ్లకు చూపించాం. ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. అఖండ ఫస్ట్ పార్ట్ మన దగ్గర ఎంత పెద్ద హిట్ అయిందో చూశారు. ఇప్పుడు సీక్వెల్ 'అఖండ: తాండవం' పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్ బస్టర్ కాబోతోంది. కోవిడ్ టైమ్‌లోనే అఖండ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆ సినిమా ఇచ్చిన ధైర్యంతో మిగతా సినిమాలు కూడా రిలీజ్ అయ్యాయి. ఇప్పుడు రిలీజ్ అయిన పాట ఐటమ్ సాంగ్ కాదు. కుటుంబం పండగ చేసుకునే నేపథ్యంలో వచ్చే సాంగ్. పాటలో సంయుక్తను చూశారు కదా.. ఆమె ఎంతో అందంగా ఉంది. సినిమాలో ఆమె నటన కూడా చూస్తారు. ఆమె హావభావాలు ఎంతో అద్భుతంగా పలికించి తన పాత్రకు న్యాయం చేసింది.అఖండలో జై బాలయ్య పాటను కంపోజ్ చేసిన భాను మాస్టర్ ఈ జాజికాయ పాటను అద్భుతంగా కంపోజ్ చేశాడు. మా నందమూరి తమన్ ఈ సినిమా కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడు. ఈ పాటకు అదిరిపోయే మ్యూజిక్ ఇచ్చాడు. కాసర్లశ్యామ్ గారు పాటను బాగా రాశారు. శ్రేయాఘోషల్, బ్రిజేష్ శాండిల్యా అంతే అద్భుతంగా పాడారు. అఖండతో అందరి అంచనాలు పెరిగాయి. అందుకే ఈ అఖండ తాండవం సినిమా వాటిని అందుకునేలా ఉంటుంది. రామ్ ఆచంట, గోపీ ఆచంట ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను నిర్మించారు. వాళ్లు అదృష్టవంతులు. సినిమాకు పనిచేసిన అందరూ అదృష్టవంతులు. ఈ సినిమా డిసెంబర్ 5న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఇది కేవలం తెలుగు సినిమా కాదు. మన భారతీయ సనాతన హైందవ ధర్మం శక్తి, పరాక్రమాన్ని చాటిచెప్పే చిత్రం. మన జాతి మూలాలు ఏంటో తెలియజేసే సినిమా. అందుకే అన్ని భాషల్లో సినిమాను ప్రమోట్ చేస్తున్నాం. రేపు కర్ణాటకకు వెళ్లి అక్కడ ప్రమోట్ చేస్తాం. తర్వాత తమిళనాడుకు వెళ్తాం. మొన్న ముంబైలో మన దెబ్బకు హిందీవాళ్లకు దిమ్మతిరిగిపోయింది. ఇక్కడకు వచ్చిన నా అభిమానులందరికీ ధన్యవాదాలు" అని చెప్పారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.."లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ఇక్కడకు వచ్చాం. ముంబైలో కూడా సిద్ధివినాయక స్వామి ఆశీస్సులు తీసుకుని అఖండ తాండవం సాంగ్ రిలీజ్ చేశాం. ఈ సాంగ్ ఎలా ఉందో చూశారు కదా.. సాంగ్‌లో ఇంకో పార్శ్వాన్ని కూడా చూస్తారు. ఈ సాంగ్ ఈ సినిమాలో ఉన్న ఒకే ఒక్క మాస్ సాంగ్. సినిమాలో అనంతపూర్‌లో జరిగే బర్త్ డే పార్టీలో వచ్చే పాట ఇది. సంయుక్త మీనన్ చేసిన ఫస్ట్ మాస్ సాంగ్ ఇది. ఆ అమ్మాయిలో ఏదైనా చేయగలననే కసి ఉంది. ఈ సాంగ్‌ను బాగా ఎంజాయ్ చేస్తారు. డిసెంబర్ 5న విడుదలయ్యే సినిమాను కూడా ఇంకా బాగా ఎంజాయ్ చేస్తారు. భాను మాస్టర్ మాకు అన్నీ మంచి సాంగ్స్ చేశారు. ఈ సాంగ్ ఇంత అద్భుతంగా చేయడానికి ప్రధాన కారణం నా ప్రొడ్యూసర్స్. ఖర్చు గురించి ఆలోచించకుండా ఏమైనా చేయండి అని భరోసా ఇచ్చారు. తమన్‌కు సిట్యువేషన్ చెప్తే అదిరిపోయే ట్యూన్ ఇచ్చారు. ఆర్‌ఆర్ డీటీఎస్ మిక్సింగ్ జరుగుతున్నాయి. దాంతో పాటు త్రీడీ వర్క్ కూడా చేస్తున్నాం. డిసెంబర్ 5న అందరూ తప్పకుండా సినిమాను థియేటర్లలో ఎక్స్‌పీరియన్స్ చేయాలనికోరుతున్నా. నాకు ఊపిరున్నంత వరకు బాలయ్యబాబుకు ఓపిక ఉన్నంత వరకు మా కాంబినేషన్ రిపీట్ అవుతూనే ఉంటుంది." అన్నారు.

## డిసెంబర్‌లో "అన్నగారు వస్తారు"



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "వా వాతియార్" తెలుగు ప్రేక్షకుల ముందుకు "అన్నగారు వస్తారు" టైటిల్‌తో రాబోతోంది. ఈ సినిమాను డిసెంబర్‌లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. "అన్నగారు వస్తారు" చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా హీరో కార్తి నటిస్తున్న "అన్నగారు వస్తారు" సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. కార్తి కెరీర్‌లో "అన్నగారు వస్తారు" మరో బ్లాక్ బస్టర్ మూవీ అవుతుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో డిఫరెంట్ జోనర్ '12A రైల్వే కాలనీ' - భీమ్స్ సిసిరోలియో

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12A రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**'12A రైల్వే కాలనీ' మీ ఫిల్మోగ్రఫీలో డిఫరెంట్‌గా కనిపిస్తుంది. ఫస్ట్ ఫస్ట్ టైం ఇలాంటి థ్రిల్లర్ సినిమాకి మ్యూజిక్ చేస్తున్నారు కదా..ఎలాంటి కొత్తదనం ఉండబోతుంది?**

మ్యూజిక్ చేసిన నాకే కొత్తగా ఉంది. నేనే మ్యూజిక్ చేశానా అనిపించింది. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో ఇది డిఫరెంట్ జోనర్ సినిమా. కొత్తగా పరిచయం అయిన వ్యక్తులతో కొత్తగా ప్రయాణం చేసిన అనుభూతి కలిగింది. నన్ను ఈ జోనర్‌లో ఉండే మూవీస్‌కి ఈ సినిమా తీసుకెళుతుందని గట్టిగా నమ్ముతున్నాను. నిన్ననే డిటిఎస్ లో సినిమా చూసుకున్నాను. బలే ఎక్సైటింగ్‌గా ఉంది. నెక్స్ట్ ఏం జరగబోతుందనే ఎక్సైట్మెంట్ క్రియేట్ చేసింది.

**ఈ ప్రాజెక్టు మీ దగ్గరికి ఎలా వచ్చింది?**

నిర్మాత శ్రీనివాస ముందుగా అప్రోచ్ అయ్యారు. సినిమా మన కాంబినేషన్ చేస్తే బాగుంటుందని చెప్పారు. పొలిమేర నాకు ఇష్టమైన సినిమాలు. ఆ సినిమాలో దర్శకుడు ఈ సినిమాకి రచయితగా షోరన్నర్ గా పనిచేయడం ఇంకా ఆనందాన్ని ఇచ్చింది. ఇలాంటి జానర్ లో నేను సినిమా చేయగలను నమ్మకాన్ని ఈ ప్రాజెక్టు కల్పించింది. సినిమా చూసిన తర్వాత కూడా ఆడియన్స్ అదే ఫీల్ అవుతారని నమ్ముతున్నాను.

**నరేష్‌కి మీరు గుర్తుండిపోయే పాటలు ఇచ్చారు కదా ఈ సినిమాలో అలాంటి పాటలకు స్కోప్ ఉందా?**

ఇందులో రెండు మెలోడీ సాంగ్స్ ఉన్నాయి. ఆ రెండు పాటలు కూడా కథ నుంచే పుడతాయి. నేను చేసిన బలగం, మాస్ జాతర, ధమాకా, మ్యాడ్, టిల్లు స్క్వేర్, సంక్రాంతికి వస్తున్నాం.. ఇవన్నీ ఒకటి గ్రామీణ నేపథ్యం, మరొకటి, మాస్ , యూత్ ఫుల్ మరొకటి ఫ్యామిలీ ఇలా డిఫరెంట్ జోనర్ సినిమాలు చేసే అవకాశం నాకు దొరికింది. ఇన్ని వేరియేషన్స్ ఉన్న సినిమాలు ఒకేసారి రావడం నా అదృష్టం. ఇందులో రైల్వే కాలనీ ఇంకా స్పెషల్. సినిమా విషయంలో చాలా సంతృప్తిగా ఉన్నాను. అందరూ మ్యూజిక్ బాగుంటుందని చెప్తున్నారు. నిర్మాత శ్రీనివాస గారు నమ్మడం వల్లే ఇది సాధ్యమైంది. హీరో గారు దర్శక నిర్మాత రచయితలు నమ్మడం వల్లే నేను చేయగలిగాను. సినిమా చూసిన తర్వాత హీరో నిర్మాతలు చాలా హ్యాపీగా ఉన్నారు. వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

## నాకు చాలా ఎమోషనల్ ఫిలిం 'ఆంధ్ర కింగ్ తాలూకా' - రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. హై–ఆక్టేన్ ఎనర్జీ, రొమాన్స్, అభిమానులతో కూడిన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్–స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది, నాలుగు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మాట్లాడుతూ.. హలో కర్నూల్. ఇప్పటివరకు బ్యాక్ టు బ్యాక్ మాస్ సినిమాలు చేశాను. కానీ ఇది నాకు చాలా ఎమోషనల్ ఫిలిం. ఈ సినిమాకి ఫీల్ అయినంత ఎమోషన్ ఇంకా ఏ సినిమాకి ఫీల్ అవ్వలేదు. ఇప్పటి వరకు నేను మిమ్మల్ని లైవ్ లో చూడలేదు. నన్ను మీరు చూడలేదు. కానీ ఎప్పుడో కలిసాం అనే ఫీలింగ్ ఉంటుంది. అదే ఈ సినిమా. ఆంధ్ర కింగ్ అనేది నా కెరీర్ లోనే మోస్ట్ పర్సనల్ ఫిల్మ్. ఎప్పటినుంచో నా మనసులో ఉన్న ఆలోచనలన్నీ ఈ సినిమాలో ఉన్నాయి. అద్భుతమైన టీంతో కలిసి చేసిన సినిమా ఇది. మైత్రి రవి గారికి థాంక్యూ. ఆయన సినిమాని నెత్తి మీదనే పెట్టుకుంటారు. మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ మర్విన్ తెలుగులో వన్ ఆఫ్ ది ది బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్స్ అవుతారు. నువ్వు ఉంటే చాల్లే చిన్ని గుండెలో సూపర్ హిట్ అయ్యాయి. సినిమాలో మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో నేను అభిమాని పాత్ర పోషించాను. సూపర్ స్టార్ పాత్రని ఉపేంద్ర గారి




పోషించారు. ఈ సినిమా చూసిన తర్వాత ఆ కనెక్షన్ ఏంటి అనేది మీకు అర్థమవుతుంది. ఒక స్టార్ అనేవాడు ఎలా ఆలోచిస్తే ఇలాంటి కథ చేయగలడు అనేది ఈ సినిమా చూసిన తర్వాత మీకు అర్థమవుతుంది. ఇది అభిమానుల సినిమా. భాగ్యశ్రీ అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. గ్లామరస్‌గా కనిపిస్తూ అద్భుతంగా పెర్ఫార్మ్ చేసే హీరోయిన్ తెలుగు సినిమాలో చాలా ఏళ్ల తర్వాత వచ్చిందని భావిస్తున్నాను. తనకి బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందని నమ్ముతున్నాను. డైరెక్టర్ మహేష్ థియేటర్ కాదు మనలో సౌండ్ వచ్చే సినిమా చేశాడు. అద్భుతమైన సినిమా తీశాడు. తనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మై డియర్ ఫ్యాన్.. తమ్ముడు.. నువ్వు వున్నావని నాకు తెలియకపోవచ్చు. కానీ నేనొక్కడినే ఉన్నానంటే కారణం నువ్వే. లవ్ యు కర్నూల్. 27న థియేటర్స్ లో కలుద్దాం. మిమ్మల్ని స్క్రీన్ మీద చూసుకోవడానికి రెడీగా ఉండండి. థాంక్యూ.

## పొటెన్షియల్ హీరోయిన్‌గా కళ్యాణి ప్రియదర్శన్

మాయ, మానగరం, మాన్స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్ వంటి వరుసగా ఆరు విజయవంతమైన చిత్రాల తర్వాత పొటెన్షియల్ స్టూడియోస్ తమ ప్రొడక్షన్ నెంబర్ 7ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఈ చిత్రంలో జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన లోక స్టార్ కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో నాన్




మహాన్ అల్లా ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్, కీలక పాత్రలు పోషించనున్నారు. నూతన దర్శకుడు ధీరవియం దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ లో ప్రవీణ్ భాస్కర్ శ్రీ కుమార్ దర్శకుడితో పాటు స్క్రీన్‌ప్లే సంభాషణలు రాశారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందించారు. అరల్ ఆర్. తంగం ఎడిటర్‌గా, మాయాపాండి ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఇనాజ్ ఫర్హాన్ మరియు షేర్ అలీ కాస్ట్యూమ్స్ అందిస్తున్నారు. పొటెన్షియల్ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. విలక్షణమైన కథనాలను, బాక్సాఫీస్ విజయాలను అందించడంలో పేరుపొందిన పొటెన్షియల్ స్టూడియోస్, కళ్యాణి ప్రియదర్శన్‌తో కలిసి పనిచేయడంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.



## G.O.A.T ఒడియమ్మ

జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాణంలో... క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా మూవీ G.O.A.T. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశకి చేరుకుంది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ ఒడియమ్మ సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ఈ సాంగ్‌ని మ్యూజిక్ డైరెక్టర్ జీవి ప్రకాష్ లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ ఈ పాటని అదిరిపోయే లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి ఎనర్జిటిక్ వాయిస్ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. సురేష్ బనిసెట్టి లిరిక్స్ హీరో ఎమోషన్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. ఈ సాంగ్‌లో సుధీర్, దివ్యభారతి కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజువల్స్ ప్లజెంట్‌గా వున్నాయి. ఈ లవ్ ట్రాక్ అందరికీ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయ్యింది. ఈ ఆల్బమ్‌పై అంచనాలని మరింతగా పెంచింది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044